
ఆంధ్ర సచిత్ర వార

పత్రిక




'పతి - ఆధారము'

18-9-64



నటి రాజశ్రీ


ఛాయాచిత్ర
వారి
మంచి మనిషి
డైరెక్టర్: కె. ప్రత్యగాత్మ
ప్రొడ్యూసర్: కె. సుబ్బరాజు • సంగీతం: యస్. రాజేశ్వరరావు - టి. చలపతిరావు • వాణీ రిలీజ్
REVATHI



ఇదిగో టియారా

టియారా సౌందర్యాభిలాషి స్త్రీల కొరకు జె. కె. హెలెన్ కర్టిస్ వారిచే తయారు చేయబడిన ఒక క్రొత్త 'ల్యానొలైజ్డ్' టాల్కుం పౌడరు. టియారా మిక్కిలి మృదువైన మరియు స్త్రీలకు తగిన పౌడరు. దీని సౌమ్యపరిమళము ప్రతి స్త్రీని ఆవరించి ఆమె లావణ్యమును ఆకర్షణీయముగా చేయును. మరియు ఈ పరిమళము రోజల్లా వుంటుంది. ఎల్లప్పుడు టియారా వాడండి. టియారా స్నానానంతరము వాడుటకు మరియు సాయంకాలపు అలంకరణ సమయమునందు వాడుటకు మిక్కిలి యోగ్యమైనదని మీరే ఒప్పుకొందురు.



ఉత్తరాలు

ముఖచిత్రం

అందాలతార, వెండితెర వెలుగు అయిన నాట్య నటి విజయలక్ష్మి ముఖచిత్రం ఆంధ్ర సచిత్ర వారపత్రికకు అందాన్ని చేకూరుస్తున్నది.

ముద్దా చిట్టిబాబుగారి కార్యసిద్ధి కథలు, వినోదం చేకూరుస్తున్నాయి.

కె. వి. స్వామి (ఫిలిమ్ జర్నలిస్టుల అసోసియేషన్, అనంతపురం)

జన్మదిన సంచిక

ఆంధ్ర సచిత్రవారపత్రిక జన్మదినోత్సవ సందర్భాన నా హృదయపూర్వక శుభాకాంక్ష లందజేస్తూ, వారపత్రిక ఇటువంటి జన్మదినోత్సవములు ఎన్నో, మరెన్నో జరుపుకొనుచూ, ముక్కోటి ఆంధ్రులకు విజ్ఞానదీపికలు వెదజల్లుచూ వర్ధిల్లాలని నా ఆకాంక్ష.

ఎస్. రంగనాధరావు (ఏలూరు)

దశావతారములు

4—9—64 తేదీ గల వారపత్రికలో వేసిన దశావతారాల చిత్రపటములలో "బలరామ" అవతారాన్ని ప్రత్యేకంగా చూపించారు. కాని బలరాముడు ఆదిశేషుని ప్రత్యవతారమేగాని మహావిష్ణువు అవతారంకాదు. దశావతారాల వరుసలో రాముడు, కృష్ణుడు, బుద్ధుడు, కల్కి ఉన్నారు. కాని బుద్ధుని ఈ చిత్రంలో చూపించలేదు. ఇది పొరపాటా? లేక ఆ దేవాలయ చిత్రాలలో అట్లాగే ఉన్నదా? చిత్రకారుడు పొరపాటుపడ్డారా? పత్రికాముఖంగా తెలియజేస్తే సంతోషిస్తాము.

అనిపెద్ది వెంకటరమణారావు. (విజయవాడ)

*** శ్రీ ఎన్. రామకృష్ణ పంపిన బొమ్మలు వేశాము.**

* * *

శ్లోకంలో "మత్స్యః కూర్మో వరాహశ్చ। నారసింహశ్చ వామనః। రామో రామశ్చ రామశ్చ। బుద్ధః కలికి రేవచ॥" అని వుండగా ఫోటోల్లో బుద్ధావతారానికి బదులు కృష్ణావతారం వుంది ఈ పొరపాటు ఎట్లా జరిగిందని మా సందేహం.

ఎన్. వి. దేవి (హైదరాబాద్)

*** మీది మేము తీర్చలేని సందేహం!**

సీరియల్ కథలు

హరికిషన్‌గారు వ్రాసిన "హృదయ కుసుమాలు" చదువుచున్నకొలది హృదయములు కుసుమముల వలె ముడుచుకొని పోవుచున్నది. కథాగమనము కన్న రాధ, సీత సంభాషణలు సుదీర్ఘములై చదువరులకుత్సాహము జనించుటకు బదులు నిరుత్సాహమును పురిగొల్పుచున్నది. కథావస్తువు మంచి పటుత్వము కలిగి నప్పటికిని ఈ సంభాషణలు (రాధ, సీత— జానకి, సీత) కథా ప్రవాహమునకు కట్టని ఆనకట్టువలె విలువు జేయుచున్నవి.

అశ్విని (గాంధీగ్రాం)★

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 18—9—'64
క్రోధినామ సం॥ భాద్రపద మాస శు॥ ద్వాదశి
సంపుటము 57 సంచిక : 3

స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

ఒక సంవత్సరం
చందా వివరాలు

ఇండియా రూ. 15.60. ఇతర దేశాలు ఓడమీద (Sea Mail) రూ. 28 60. విమానం ద్వారా (Air Mail) బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు రూ. 120.00. అమెరికా రూ. 176.80. ఆస్ట్రేలియా రూ. 148.20.

విడి ప్రతి 30 పై.
సంవత్సర చందా 15.60 పై
6 మాసాల చందా 7.80 పై.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7. తంబుచెట్టి వీధి, మద్రాసు-1



"నదిలో స్త్రీశవమా!... నల్లధనం దొరికిపోయిన నటీమణి కాదుకదా!..."

మనలో మాట

శ్రీశ్రీ కృష్ణ యూరోప్, అమెరికాల పర్యటన ముగించుకుని రావటంతో న్యూఢిల్లీ లేఖ తిరిగి ప్రారంభం అయింది. వీలయితే, ఆయన విదేశానుభవాలను కొన్నిటిని ప్రచురిస్తాము...

* * *

ఈవారంతో కొన్నివారాలుగా నడుస్తున్న సీరియల్ ఒకటి ('కూలినగోడలు') అయిపోయింది. త్వరలోనే మరొకటి మొదలవుతుంది. వివరాలు వేరే ప్రచురిస్తాము...

* * *

ఇంతకుముందువేసిన 'దశావతారాలు' ఫోటోలనుగురించి కొందరు పాఠకులు వ్రాస్తున్నారు. శిల్పాలు తిరుచి జిల్లాలోని అరియలూర్ కోదండరామస్వామి గుడిలోనివని అప్పుడే వ్రాశాము. అందరికీ తెలిసిన 'శ్లోకం' ఒకటి వేశాము! ఇంతకన్నా 'సందేహనివృత్తి' చెయ్యలేము...

* * *

'డెర్వ్లా మర్ఫీ' చిరునామా తెలుపమని కొందరు పాఠకులు అడుగుతున్నారు. ఇది వీలుకాదని మనవి చేసుకుంటున్నాము. అంతేకాక, మా పేర పంపిన ఉత్తరాలు ఆమెకి 'రిడయిరెక్ట్' చెయ్యటానికికూడా వీలుకాదు! ఏమయినప్పటికీ, ఈ వ్యాసశీర్షిక పాఠకులకి బాగా నచ్చినట్లు తెలుస్తోంది...

విషయానుక్రమణిక

ముఖచిత్రం : 'షరాబీ'లో దేవ్ఆనంద్.


నిన్న
అధికార హోదా
నేడు
అధికార హోదా
ధరలు తగ్గాలి
ఆహారం కావాలి
చూడండి బాబూ! చూడండి సినిమా తారల దగ్గర నుంచి ఎంతో డబ్బు తెచ్చాం!
సుబ్రహ్మణ్యం
టి.టి.కె
దృష్టి మరలించే ప్రయత్నాలు!
ఆశయాలు పెద్దవే!
నందా
అవినీతి
అయినా భయపడక తప్పటంలేదు -
అవినీతి

"కొందరి సుఖం, మరి కొందరి దరిద్రం ఈ విషయంలోనూ అంతే. కొందరు గడించిన లాభాలు మరి కొందరి జీవితాలను దుర్భరంగా రూపొందించాయి. ఒక వర్గం సర్వ సౌఖ్యాలతో తుల తూగుతుంటే, మరోవర్గం ఆకలి దప్పులతో మాడిపోతున్నది. బాధితుల ముఖాన జీవితం పట్ల ఏర్పడిన నిర్లక్ష్య భావం కనుపిస్తున్నది. లంచ

న్యూఢిల్లీ లేఖ

గొండితనం పెరిగిపోతున్నది. బెంగాల్‌లో దాదాపు 15 లక్షల మంది ప్రజలు తాము చేయని నేరానికి, శిక్షననుభవించి, ఆకలితో దహించుక పోతున్నారు. ఫలితంగా, నైతిక, సాంఘిక పతనంతో పాటు పరిపాలనా పతనం కూడా సంభవించింది." అని

వ్రాయటం జరిగింది ఆనాడు.

ఇంతటి తీవ్రమైన విమర్శను బ్రిటిష్ పాలకులమీదనే ఆ రోజుల్లో చేయటం జరిగింది. ఈ విమర్శను చేసిన సంఘానికి అధ్యక్షుడు కూడా మరో ఆంగ్లేయుడే—సర్ జాన్ వుడ్ హెడ్.

కాని, ఈ నాటి పరిస్థితులు వేరు. శాస్త్రి ప్రభుత్వం అంటే— ప్రజల ప్రభుత్వం, ప్రజల కోసం, ప్రజలే ఏర్పరచుకున్న ప్రభుత్వం. కాని, శాస్త్రిగారి పాలన ఇరుకులో పడినందుకు కొందరు కాంగ్రెసు వాదులు ఆనందిస్తున్నారు. కొందరు మౌనం వహిస్తున్నారు. కమ్యూనిస్టులు, జన సంఘం పక్షం, తదితరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసికొని, కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఎగద్రోసి, అధికారాన్ని చేజిక్కించుకోవాలని ఉబలాట పడుతున్నారు.

మీ విలేఖరి ఇటీవలనే ఏడు వారాలపాటు యూరోప్, అమెరికాలలో పర్యటించాడు. "ఇండియాలో కళకళలాడుతున్న యౌవన ప్రజాస్వామ్యాన్ని" విదేశాల్లో వేనోళ్ల పొగడుతున్నారు. తగవులాటలు, కుమ్ములాటలు లేకుండానే పార్టీ నాయకుణ్ణి ఎన్నుకొన్నందుకు కాంగ్రెసు పార్టీని ఎందరెందరో విదేశాల్లో అభినందించారు. కాని, ఇటీవల జరిగిన కాంగ్రెసు సమావేశం వల్ల విదేశాల్లో ఇండియా పట్ల నెహ్రూ, కామరాజ్‌లు పెంచిన పలుకుబడి సడలి పోతుంది. ఒక వైపున ఇండియాలో ఐక్యతను సాధించుకోటం ప్రయత్నాలు జరుగుతుండగా, మరోవైపు శాస్త్రి ప్రభుత్వాన్ని కూలదోయటానికి కృషి జరగటం విషాదకరం.

కాంగ్రెసూ, ప్రభుత్వమూ పటిష్ఠంగా ఉండాలంటే మొరార్జీ దేశాయ్‌ని కూడా మంత్రివర్గంలో తీసికోవాలనే వాదన ఇంకా వినిపిస్తూనే ఉన్నది. ఈ సమస్య చాటున ఎన్నో మెలకువలున్నాయి. శాస్త్రిజీకి కాంగ్రెసు పార్లమెంటు పక్షంలో మంచి బలం ఉంది. పైగా, ఈ స్థితిలో జగ్జీవనరాంను వెలుపలనే ఉంచి, మొరార్జీని మాత్రం తిసికోవటం కష్టం. గుజరాత్, ఉత్తర ప్రదేశ్, బీహారులోని కాంగ్రెసువారు మొరార్జీని మంత్రివర్గంలోకి తీసికోవాలని చేస్తున్న ఆందోళనకు లొంగిపోయినట్లు కూడా అవుతుంది. బాబూ సత్యనారాయణ్ సిన్హా దుష్ప్రచారం మూలంగా శ్రీశాస్త్రి ఆ మధ్య కొంత అపనిందకు గురి అయినారు.

ఏమయితేనేం, కాంగ్రెసుపార్టీలో ఈ నాడున్న పరిస్థితులు కొనసాగటానికి అవకాశం ఇకముందు కూడా ఇవ్వకూడదు. పంజాబ్ రాష్ట్రం మరో వైపు పరిరక్షణకు ఎదురు చూస్తున్నది. పంజాబ్ కొత్త మంత్రి లాలారామ్‌కిషన్ పరిపాలనకు బదులుగా, తన దృష్టిని కైరాన్— వ్యతిరేక ఉద్యమం మీద లగ్నం చేశాడు!

ఇదీ యీ నాటి మన దేశపు పరిస్థితి!

శ్రీకృష్ణ ★

కామరాజు పథకంపై కాంగ్రెసువాదుల దాడి
అధిక ధరల విషమ పరిస్థితికి బాధ్యత ఎవరిది?

న్యూఢిల్లీ చరిత్రలో గత వారాని కొక విశిష్టతవున్నది. దేశాన్నంతా ఆకర్షించిన సంఘటనలెన్నో జరిగాయి.

ఈ సంఘటనలకు ఎన్నో అర్థాలు చెప్పుకో వచ్చు. కాంగ్రెసు పార్టీ యొక్క అధ్యాయం ముగింపుకు ప్రారంభమైనా జరిగి ఉండాలి— లేదా— ఇండియాలోను, కాంగ్రెసులోనూ ఐక్యత నెలకొల్పటానికి గాను నెహ్రూజీ చేసిన ప్రారంభానికి ముగింపైనా జరిగి ఉండాలి. అఖిల భారత కాంగ్రెసు సమావేశంలో గతవారం జరిగిన సంఘటనలు ఇండియా శ్రేయోభిలాషులను తప్పకుండా విషాదంలో ముంచి వేస్తాయి.

అహమ్మదాబాదుకు చెందిన శ్రీ త్రికంలాల్ అనే కాంగ్రెసువాది ఈ సమావేశంలో తీర్మానాన్నొక దానిని ప్రవేశపెట్టి, కామరాజు పథకాన్ని రద్దు చేయాలని, మాజీ మంత్రులైన మొరార్జీ దేశాయ్, జగ్జీవనరామ్‌లను తిరిగి మంత్రి మండలిలోకి తీసికోవాలని ఆయన కోరారు. వీళ్లిద్దరిని మాత్రమే మాజీ మంత్రులుగా చెప్పుకొందాం— కారణమేమంటే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గోపాలరెడ్డిగారి విషయం ఈ సమావేశాల్లో వాదించినవారెవరూ లేరు. పైగా, ఈ వాద ప్రతివాదాలు జరిగినపుడు సమావేశంలో మొరార్జీదేశాయ్, జగ్జీవనరాం— ఉభయులూ ఉన్నారు. కామరాజు పథకం రద్దుకావాలన్న వాదం సమావేశంలో చర్చకు వచ్చినా, ఈ మాజీ మంత్రుల్లో ఏ ఒకరూ జోక్యం కలిగించుకోలేదు. తన మీద, కీర్తిశేషులు నెహ్రూగారి మీద వచ్చిన ఈ విమర్శలను వింటూ శ్రీ కామరాజ్ మవునంగా కూర్చొన్నారు.

ఒక్క ప్రశ్న ...శ్రీ కామరాజ్‌కు 'ఆయనది' అని చెప్పగల పథకం అంటూ వుందా?

"పార్టీ కృషి" కోసమే ముఖ్యమంత్రి పదవి నుంచి కామరాజు తప్పుకొన్నట్లు ప్రతి కాంగ్రెసు వాదికీ తెలుసు— మొరార్జీ జగ్జీవనరాంలకూ తెలిసి ఉండక పోదు. అప్పుడే ఈ అభిప్రాయం శ్రీ నెహ్రూకు బాగా నచ్చింది. తత్ఫలితంగా దీన్నే ఆయన దేశవ్యాప్తంగా అమలు జరపాలనుకొన్నారు. ఇందువల్ల కాంగ్రెసు బాగా పటిష్ఠమవుతుందని ఆయన ఆశించారు. ఉన్నట్టుండి శ్రీ నెహ్రూకు భువనేశ్వర్‌లో కాంగ్రెసు సమావేశం జరుగుతున్నప్పుడు అస్వస్థత చేయటంతో కామరాజు పథకం కుంటువడ్డది. తనకు సహాయం చేసేందుకు శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రిని పిలవక తప్పలేదు.

శ్రీ నెహ్రూ, మొరార్జీ దేశాయ్‌నిగాని, జగ్జీవనరామ్‌నుగాని పిలవకుండా లాల్ బహదూర్ శాస్త్రినే ఎందుకుపిలవవలసివచ్చింది? ఇది కేవలం శ్రీ నెహ్రూకు గల విశ్వాసమే. ఆయనకు మరే ఇతర వ్యక్తిమీద లేనంతగా శ్రీ లాల్ బహదూర్ మీద విశ్వాసం వున్నది. అసలు, తమని శ్రీనెహ్రూ ఎందుకు పిలవలేదో మాజీ మంత్రులిద్దరూ ఎవరిమనస్సుకు వాళ్లే ఆలోచించుకోవలసిన విషయం.

27 మే, 1964న—అంటే శ్రీ నెహ్రూ కన్ను మూసిన రోజున— ఈ 'కామరాజ్ పథకం' సమస్య మరీ తీవ్రరూపం దాల్చింది. అప్పుడే ప్రధాని పదవిని చేబట్టేందుకు శ్రీ శాస్త్రి మీదకు ఒత్తిడి వచ్చింది. ఆ తరువాత, మొరార్జీని, జగ్జీవనరాంను మంత్రి వర్గంలోకి తీసికొనేందుకు కూడా ఒత్తిడి జరిగింది. బలిరాం భగవత్‌రాం అనే ఢిల్లీ ప్రముఖుడు ఇంటింటికీ వెళ్లి జగ్జీవనరాం కోసం ప్రచారం చేశాడు. తీరా సమయం వచ్చేసరికి, శ్రీ శాస్త్రి మొరార్జీని తన మంత్రి వర్గంలోకి ఆహ్వానించారు. కాని, మొరార్జీ రెండవ స్థానం కావాలని కోరటం, లాల్‌బహదూర్ నిరాకరించటంతో ఇద్దరూ ఏకాభిప్రాయానికి రాలేదు.

కాంగ్రెసు సమావేశంలో చర్చకురాని మరో అంశం వున్నది. ఈ ఇద్దరు మాజీమంత్రులు సంస్థను పటిష్ఠం చేయటంకోసం ఏ మాత్రం కృషి చేశారు?

కాంగ్రెసులో ఉండే ముఠాతత్వాన్ని ఇటీవలనే శ్రీ కామరాజ్ నిందించారు. కాంగ్రెసు వాదులకు 'ముఠా తత్వం' ఒక హక్కుగా అభివర్ణించారు శ్రీ జగ్జీవనరాం. ఇటీవలనే బీహారు, గుజరాత్‌లకు చెందిన కాంగ్రెసు వాదులు చేసిన ప్రదర్శనల ద్వారా, ఈ ప్రముఖులు సంస్థ కోసం చేస్తున్న కార్యకలాపాలు విశద మవుతున్నాయి. హృదయ పూర్వకంగా చేయదలచుకుంటే, ఈ కాంగ్రెసు పెద్దలు సంస్థ కోసం కొంత నిర్మాణాత్మకమైన కృషి చేసి ఉండేవారే! ఆ పని చేయకపోగా, ఈపెద్దలు కృష్ణమీనన్, మాలవీయ గ్రూపుతో చేతులు కలిపి, శాస్త్రీజీ ప్రభుత్వం ఎదుర్కొంటున్న కష్టాలు చూసి, ఫక్కుమని నవ్వుతున్నారు.

ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వింటున్నాం! కళ్లారా చూస్తున్నాం! ఇందులో ఎన్నో సాధక బాధకాలున్నాయ్. . . . శ్రీ నెహ్రూ కన్ను మూసి మూడు నెలలయింది. ఆ తరువాతనే పరిస్థితి విషమించిందా?. . . . ఈ వైపరీత్యపు పరిస్థితులకు **శాస్త్రి ప్రభుత్వపు బాధ్యత ఎంత వరకు? శ్రీ నెహ్రూజీ సజీవంగా ఉన్నా అదే పరిస్థితి సంభవించి ఉండేది.**

శాస్త్రీజీ ప్రభుత్వం ఆహార సమస్యను పరిష్కరించటంలో విఫలమయిపోయిందని నిందించే వారిలో ఎంతమంది హృదయ పూర్వకంగా శాస్త్రి ప్రభుత్వానికి సహకార మిచ్చారు?

వర్తక శ్రేణిలో ఉండే కాంగ్రెసువారికి బరువు బాధ్యతలు ఇంకా ఎక్కువున్నాయి. కమ్యూనిస్టులు ఈ అవకాశాన్ని తమ కోసం వినియోగించుకోవాలని ప్రయత్నం చేయుటం అందుక్కారణం. ఇటీవలనే ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్స్ వారి ఫెడరేషన్ రెండు రోజుల పాటు సమావేశమై వ్యవసాయాభివృద్ధిని గురించి చర్చించింది. ఈ మధ్య భారీ ఎత్తున రెండుసార్లు విందులను ఏర్పాటు చేయదలచిన ఫెడరేషన్ సభ్యులను ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తీవ్రంగా మందలించారు. ఈ భారీ విందులను ఏర్పాటు చేసే పెద్దలు ఆహార సమస్యను ఎలా భావించు కొంటున్నారో ఈ విందుల ద్వారా వ్యక్తమవుతున్నది. పైగా, ఎవరూ ఒకేమారు 50 మంది కంటె ఎక్కువ మందికి ఆతిధ్యాన్ని ఇవ్వకూడదంటూ ఢిల్లీ కమీషనర్ ఒక ఉత్తర్వును జారీచేశారు. ఫలితంగా ఫెడరేషన్ తమ రెండు విందులనూ రద్దుచేసికోక తప్పలేద.

సరే, రెండురోజులపాటు ఫెడరేషన్ సమావేశమయిందిగదా! ఈ సమావేశం ఏం సాధించినట్లు? ఏమీలేదు. కాగా, యీ వచ్చే విమర్శలకూ, తమకూ ఏ మాత్రం సంబంధం లేదన్నారు. దొంగ నిల్వలకూ, బ్లాక్ మార్కెట్టుకూ బాధ్యులం తాము కామన్నారు. ఇదీకథ!

1945లో అనుకొంటా— బెంగాల్ కరువు సంఘం ఒకచోట ఇలా ప్రస్తావించింది : "కరువును నివారించ లేనందుకు మేము బెంగాల్ ప్రభుత్వాన్ని విమర్శించాము. ప్రజలను సక్రమమైన మార్గంలో నడిపిస్తూ, ఎలాంటి ఉపద్రవాలూ రాకుండా నడిపించవలసిన బాధ్యత ప్రభుత్వానిది. బెంగాల్‌లో మాత్రం ప్రజలలో ఒక వర్గం కూడా ఈ కాటకానికి బాధ్యులే. ఒక వర్గంలో రేకెత్తిన 'ఆశ' కూడా ఇందుకు కొంత కారణం. ఈ అధిక ధరల ఉపద్రవం చాటున కొందరు విశేషంగా లాభాలను గడించారు"!

భోలానాథుని కాశీ
కాపాలికుల కాశీ అఘోరీల కాశీ!

గంగానదీ తీరాన, అందమైన ఘట్టాలనడుమ, సుందరంగాను, మనోహరంగాను కనుపిస్తూ లక్షలాది ప్రజలను ఆకర్షిస్తున్న వారణాసి నగరం భారతీయ ఆధ్యాత్మిక జీవితంలో అనాది నుంచి ఒక ప్రత్యేకతను సంతరించుకొనివున్నది.

పుణ్యక్షేత్రంగా ఒకవైపు అసంఖ్యాకమైన యాత్రికులను, సుందరమైన పట్టణంగా మరోవైపు స్వదేశీ, విదేశీ టూరిస్టులను విశేషంగా ఆకర్షిస్తున్న వారణాసి ప్రాచ్య, పాశ్చాత్య వాతావరణాల మేలు కలయిక.

ప్రతిరోజూ వేలాది ఆబాలగోపాలం, ఈ పవిత్ర పుణ్యక్షేత్రాన్ని సందర్శించి, భక్తి భావంతో భగవంతుని ధ్యానించి, నిండు మనస్సుతో మరలి వెళుతున్నారు. యాత్రికులకు వారణాసిని సందర్శించిన పిదప ఏర్పడే భావాలు, అభిప్రాయాలు వారి వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, ఆ పట్టణాన్ని సందర్శించిన కొందరు తరచుగా చెప్తూంటారు.

వారణాసిలో ప్రాచ్య, పాశ్చాత్య వాతావరణం నిండివుంటుంది. ఈ పట్టణం గ్రామీణ, నగర వాతావరణాల సమ మిశ్రమం. జాతీయ, అంతర్జాతీయ భావసమైక్యతకు వారణాసి ప్రత్యక్ష నిదర్శనం. ప్రపంచంలోని వివిధ ప్రాంతాలవారు ఈ పట్టణంలోని వివిధ ప్రాంతాలలో వేర్వేరు నాగరికత, సంస్కారాలకు ప్రతినిధులుగా, నివసిస్తున్నారు. అందువల్లనే వైవిధ్యంతోకూడిన ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు ఈ ప్రాంతాన కనుపిస్తాయి.

నరబలి

బుద్ధ భగవానునికి జ్ఞానోదయం కలిగిన సారనాథ్‌లో వివిధ ఆసియా దేశాలవారుంటున్నారు. శంకరాచార్యులు, రామానుజాచార్యులు, మధ్వాచార్యులు ఈ నగరంలోనే 'దీక్ష' పొందారు. 'భోలానాథ్'గా పేరుగాంచిన త్రిశూలధారి పరమశివునికి ఆలవాలమైన విలసిల్లుతున్న ఈ పట్టణంలోనే కపాలపు అన్వేషకులు, మానవ మృతదేహ భక్షకులైన అఘోరీలు ఉంటున్నారు. వీరికి తోడు పులులు కూడా ఇక్కడ విరివిగా ఉంటాయనే ప్రతీతి.

ఈ అఘోరీలు, కపాలపు అన్వేషకుల జీవన విధానాలు చిత్రాతి విచిత్రంగా ఉంటాయి, మంత్ర, తంత్ర రీతులను సంపాదించుకొనేందుకు ఈ జాతులవారు 'వామాచార' విధానం ద్వారా ప్రాచీన పద్ధతులలో ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నారు.

కాపాలికులు అల్ప సంఖ్యాకులు. మన్మందిర్ ఘాట్‌లోవున్న వారి దేవాలయాల్లో వీరు ప్రతి



కాశీలో ఒక బజారు

ప్రాతఃకాలాన సమావేశమవుతుంటారు. పాలలాంటి తెల్లని సిల్కు చొక్కా, ధోవతిని ధరించేవారు తలకు సిల్కు చేతిగుడ్డను కట్టుకొంటూ ఉంటారు. ఇదే జాతిలోని మరొక వర్గం నెలలో మూడుసార్లు కలిసి, పలు విషయాలు చర్చిస్తారు. వీరంతా శక్తి దేవతలైన దుర్గ, కాళీలకు పూజలు చేస్తుంటారు. ముఖ్యంగా దీపావళి, నవరాత్రులలో వీరు చేసే ఉత్సవాలు గంభీరంగా ఉంటాయి. అంతటితో వీరి భక్తిభావం ఆగదు. దృఢంగా ఉన్న అబ్బాయిలను చూచి శక్తి దేవతలకు బలి ఇవ్వడం తరచుగా జరుగుతూ ఉంటుంది. 'పంచమకారాల'ను విశ్వసించే వీరు, దృఢంగా ఉన్న అబ్బాయిలను ఎత్తుకునిపోయి అనంతరం కొన్ని నెలలకు దేవతలకు బలి ఇస్తారు. బ్రాహ్మణ కులానికే చెంది, ఎలాంటి లోపమూ లేని అబ్బాయిలనే 'బలి'కోసం ఎన్నుకుంటారు. 'బలి' ఇచ్చేముందు ఈ అబ్బాయిలకు రాజపోషణ జరుగుతుందని, చాలా సందర్భాలలో తమని బలి ఇస్తున్నట్లు వారికి తెలియక పోవచ్చుననీ ఒక తాంత్రికుని కథనం. ప్రతిరోజూ, ఈయువకులు కొన్ని మాంత్రిక విధులను నిర్వహిస్తూ, వేద మంత్రాలను చదవాలి. వీరుకూడా నవరాత్రుల సమయంలో ఎంతో ఆర్భాటంతో పూజలు చేయాలి. 'బలి' ఇచ్చే రోజున, ఈ అబ్బాయిలు సాష్టాంగ ప్రమాణం చేయగా, తాంత్రికుల్లో ఒకరు తల నరికివేస్తారు. ఆతర్వాత మిగిలినవారంతా చనిపోయిన కుర్రాడి రక్తం త్రాగుతూ శివతాండవం చేస్తూ ఉంటారు. తరువాత కొంత సేపటికి, ఆ అబ్బాయి మాంసాన్ని, 'దేవీ ప్రసాదం'గా భావించుకుని తింటూ ఉంటారు.

ఇదే వాస్తవాన్ని బలపరచే ఇటీవలి సంఘటన ఒకటి చెప్తాను. కాన్పతిబాబా అనే వ్యక్తిని పోలీసులు ఈ మధ్యనే అరెస్టుచేశారు. తాంత్రిక మహిమలను పొందటంకోసం ఈయన దాదాపు అర డజనుమంది యువకులను దేవతకు 'బలి' పెట్టాడని పోలీసుల కథనం. ఆ బాబా ప్రస్తుతం ఆగ్రాలో మానసిక పరీక్షలో ఉన్నాడు.

వారణాసి పట్టణం మారుమూలన మరో ఆలయంవుంది. దీన్ని 'షాబా—షిబా' ఆలయం అంటారు. లెక్కలేనంత మంది తాంత్రికులు అమావాస్య రాత్రిన ఇక్కడే సమావేశమవుతారు. కల్లు వగైరా మద్యం పుచ్చుకుని, వీరంతా, పూజలు ప్రారంభిస్తారు. లేత ఎరుపురంగు వస్త్రాలు ధరించి, ముఖంమీద భయంకరమైన గుర్తులను వేసుకుని, వీరంతా తమ కార్యక్రమాన్ని ఆరంభిస్తారు. అర్ధరాత్రి వరకూ పూజలుచేసిగాని, ఇంటికి వెళ్లరు. ఆ వాతావరణం చాలా భయంకరంగా ఉంటుంది. ఈ తతంగం జరపటం ద్వారా వామాచార విధానం ప్రకారం ఇంతవరకూ ఎవరికీ పూర్తిగా తాంత్రిక మహిమలు సిద్ధించలేదని ఒకరిద్దరు తాంత్రికులే అన్నారు. అసలు వీళ్లకు ఎలాంటి మహిమలు వచ్చాయో తెలియదు గనుక— వచ్చిన చెడు మహిమలు మాత్రం వారికే అపకారం చేస్తున్నాయని చెప్పవలసివస్తున్నది. వీళ్లలో కొందరు, కొన్ని రాత్రుల్లో శ్మశానాలకు వెళ్లికూడా మంత్రాలు చదువుతుంటారు.

నరమాంస భక్షణ

అఘోరీ వర్గానికి అనుచరులు పలువురున్నారుట. ఇతరులు ఏదైనా ఇస్తే, తిరస్కరించకూడదని వీరి వాదం. అదే వాదాన్ని వీరు తు.చ. తప్పకుండా అమలు జరుపుతుంటారు. వీళ్లకు 'బాబాకినారం' అనే మత గురువుకూడా ఉన్నాడు. ఆయన సిద్ధి పొందారట. ఇక్కడే ఉండే ఒకానొక అఘోరీల ఆశ్రమానికి వెడితే, ఈ తెగయొక్క ఆచార వ్యవహారాలు పూర్తిగా తెలుస్తాయి. శ్మశానాలకు వెళ్లి మానవ మృత దేహాలలోని మాంసాన్ని, ఇతరత్రా జంతు మాంసాన్ని తెచ్చుకుని వీళ్లు భక్షిస్తారట. శ్మశానాలమీద సర్వహక్కులు వీళ్లవే. ఒక్కొక్కమారు సగం కాలిన దేహాలనే ఆశ్రమానికి ఈడ్చుకొచ్చి పంచుకుని తింటారట. "ఇంతటి వ్యసనాల మధ్య ఉంటూ 'సిద్ధి' పొందటం చాలా గొప్ప విషయం. ఆ సిద్ధి మా గురువు పొందగలిగారు" అన్నాడొక అఘోరీ.

మరో ఆసక్తికరమైన అంశం : అఘోరీ పెద్ద ఒకరు— పేరు భగవాన్‌రావ్— పట్టణానికి ఐదు మైళ్ల దూరాన, రాజఘాట్‌వద్ద కుష్ఠువారి సంరక్షణాలయం ఒకదానిని ఆరంభించి, దానిమీద కృషిచేస్తున్నారు. భగవంతుని సాన్నిధ్యాన చేరటానికి ఉత్తమం 'మానవసేవయే' అంటాడాయన. 'సిద్ధి, సాధన'లు పొందటానికికూడా 'మానవసేవయే' ఉత్తమమైన మార్గం అన్నాడాయన.


'శ్రీరామ్‌నాథ్' అనే మరో అఘోరీ వాయకులున్నారు. ప్రస్తుతం ఆయన "కినారాం ఆశ్రమం'

56 వ పేజీ చూడండి

త్వరలో ప్రారంభం!
'నేను సైతాన్ చేతుల్లో బానిసను'

Light and soft through
Dralon®
A FIBRE OF
BAYER, GERMANY
® REGISTERED TRADE MARK OF FARBENFABRIKEN BAYER AG LEVERKUSEN

డ్రలాన్®



ఈ
దివ్యమైన—నూలు
ఉపయోగించబడిన
గార్డెన్స్' రోస్
—బట్టలు
ప్రత్యేక విశిష్టమైనవి.

డ్రలాన్®

గార్డెన్స్' రోస్ బట్టలకు
మీకు కావలసినవన్నియు సమకూర్చును:

- అతి తేలికమరియు శీతలం
- సంపూర్ణ ముడత నిరోధకం
- మరకలను తొలిగించును
- అత్యంత సుందరమైన శృంగారం

అనేక ఉల్లాసకరమైన నమూనాలు
మరియు రంగులు...

తయారు చేయువారు:
ది గార్డెన్ సిల్కు వీవింగ్ ఫ్యాక్టరీ, సూరత్.
వ్యాపార వివరములకు: భారతి అండ్ కం: ఘడియాళ్ గల్లి సూరత్ ...
అన్ని ప్రముఖ స్టోర్ లందు లభించుచున్నవి.
అన్ని ప్రముఖ స్టోర్ లందు లభించుచున్నవి.


CBG 6 TEL

డెర్వ్లా మర్ఫీకథ-4

ఆరు వేల మైళ్లు సైకిల్ మీద
అబల సాహసయాత్ర!

నేను అనుకున్నట్లు నాకు ఈ సాహసయాత్రలోని మిగతా విషయాలకన్నా శరణార్థబాలురే ఎక్కువగా జ్ఞాపకం వస్తారు. ఆరు నెలల నా సుదీర్ఘ యాత్రలో నేను పడిన కష్టాలన్నిటికంటే, నేను పొందిన అనుభూతి అంతటికంటె నాలుగు మాసాలపాటు ఈ అనాథ బాలురకు చేసిన సేవే నాకు తృప్తి నిచ్చింది. ఢిల్లీలో వెయ్యిమంది గల శరణార్థుల శిబిరం నేను చేరుకున్నప్పుడు వాళ్లకు సేవ చేస్తున్న జూలియట్ మాస్కేల్ నన్ను ఆకర్షించింది. ఈ పసిపిల్లలని చైనా వాళ్లు దుర్మార్గంగా తమ మాతృభూమి అయిన టిబెట్టుకు ఎడం చేశారు.

పన్నెండువేల అడుగులు మొదలు పద్దెనిమిది వేల అడుగుల ఎత్తు కలిగిన శీతభూమికి చెందిన ఈ పిల్లల శరీర తత్త్వం భారతదేశపు వాతావరణానికి తట్టుకోలేకపోయింది. వాళ్లకు న్యుమోనియా, డిసెంట్రీ, బ్రాంకైటిస్, టి. బి. మొదలయిన వ్యాధులన్నీ సులువుగా సంక్రమించాయి.



నేను తెల్లవారుఝామున అయిదు గంటలకు లేచేదానిని. ఈ పిల్లల టెంపరేచర్ తీయడం, వాళ్ల దుస్తులు మార్చడం, మందివ్వడం మొదలయిన కార్యక్రమం ఉండేది. మధ్యాహ్నంపూట వాళ్లకు స్నానం చేయించే కార్యక్రమం ఉండేది. రాత్రి తొమ్మిది గంటల వరకూ ఏ కొద్ది నిమిషాల విరామమో తప్ప విశ్రాంతి లేకుండా వాళ్ల సేవలోనే మునిగిపోయి ఉండేదాన్ని.

ఏడువేల అడుగుల ఎత్తున ఉన్న ఈ శరణార్థుల కాంపులో— చిరుతపులుల, ఎలుగుబంట్ల కారడవుల దేశంలో—దారుణమైన పరిస్థితుల మధ్య—ఈ బాలుర బాధలు వర్ణనాతీతమైనవి. ఈ బాధలతో పోల్చి చూస్తే నా ఆరువేలమైళ్ల సాహసయాత్ర బొమ్మలాటలా కనుపిస్తుంది. మందులు సరిఅయినవి లేవు, పారిశుధ్యం అసలు లేదు. పిల్లలంతేసి ఎలుకలు అటూ, ఇటూ పరుగిడుతుండేవి మా క్యాంపులో. అయినప్పటికీ టిబెట్టు బాలురకంటె ప్రేమించదగ్గ మంచి వస్తువులు ప్రపంచంలో వేరే లేవు. అనిపించింది.

మొదటి వారంలోనే ఒక బాలుడు మరణించినప్పుడు స్విస్ డాక్టర్ ఏడ్చిన దృశ్యం నన్ను కదిలించి వేసింది. తరువాతి వారాలలో ఇంకా కొంతమంది బాలురు మరణించారు. వాళ్లని కాపాడలేకపోయామనే బాధ మాత్రం మమ్మల్ని వదల్లేదు. కాని, రాను రాను మా సేవ వలన ఐతేనేమి, ధర్మశాల జీవితానికి పిల్లలు అలవాటు పడటంవల్ల నైతేనేమి ఎక్కువ చావులు సంభవించలేదు. ఈ పసిపిల్లల్ని బాగా పీడించిన వ్యాధి ఇగుళ్లల్లో నెత్తురు చిమ్మడం. అబ్బ! అది దారుణమైన యాతన! ఇది సి. విటమిన్ లోపంవలన వస్తుందంటారు. వీళ్లల్లో సుమారు నూటికి 600 మందికి సి. విటమిన్ లోపముంది.

చాలామందికి పదేళ్లు రాకముందు పళ్లు వూడిపోయాయి. కొందరు ఈ వ్యాధివల్ల మరణించారు. ఐతే ఒక అదృష్టం ఏమిటి అంటే ఫలాలు మాత్రం ధర్మశాలకి విరివిగా విరాళంగా వచ్చేవి. ఒక్కోసారి వాటిని కొనవల్సి వచ్చేది. అప్పుడు ఈ పిల్లలికి అంత డబ్బు లేకపోవడం మాత్రం విచారకరమైన సంగతి.

అందుకే నాకు ఈ శరణార్థులకు మంచి పళ్లు సప్లయిచేయు నిమిత్తం విరాళం యివ్వాలనుంటుంది.



పండ్లరసం ముఖ్యంగా వీళ్లను రక్షిస్తుంది.

ఐర్లాండ్‌కి తిరిగిపోయేలోగా మరికాస్త భారత్‌ను చూడాలి అనిపించింది నాకు!

మళ్లీ ధర్మశాల నుంచి ఢిల్లీకి వెళ్లాను. ఈసారీ సైకిల్‌మీదే!

త్రోవలో చాలా భయంకరమైన, సంఘటన జరిగింది. సరిగ్గా క్రిస్‌మస్ రోజున నేను ఒక ఆటవిక జాతుల చేతుల్లో పడ్డాను. హిమాలయ ప్రాంతాలకు చెందిన మలానా అనే గ్రామం ఉంది. వాళ్లు చాలా క్రూరంగా ఉంటారు. 'నరబలి' వాళ్ల ఆచారం—ఈ ఆదివాసుల మధ్య ఇరుక్కున్నాను.


నా దగ్గర ఏ తోలు వస్తువు ఉండకూడదుట. అలా ఉంటే అది వాళ్ల మతాన్ని అవమానం చేసినట్లుట. నాకేం తెల్సు? మొదట వాళ్లంతా నన్ను చూసి హడలి చచ్చారు. ఆ తర్వాత ఆపొంతు నాది.

ఒక ఇంటిలో నాకు మొత్తంమీద ఆతిథ్యం దొరికింది. నేను భయంగానే ఉన్నాను. వాళ్లా అంతే. అనుకోకుండా నేను స్వెటర్ పైకెత్తి నా చాకు తీశాను—పండు కోసుకుందామని! దానికి ఒర తోలుతో తయారైనది ఉంది. అంతే నా ప్రాణాలు వాళ్ల అరచేతుల్లో ఉన్నాయి.

నన్ను ఈ మత ఆచార ఉల్లంఘనకిగాను దేవతకి బలి యిచ్చేస్తారు. 'ఇక సరి' అనుకున్నాను. కాని వాళ్లు దయతల్చి—నా బదులు ఒక మేకపిల్లను బలి యివ్వడానికి ఒప్పుకుని నావద్ద 10 రూపాయలు ముక్కుపిండి వసూలుచేశారు!

అలా జరిగింది నా యాత్ర ఆరువేలమైళ్ళ సాహస యాత్ర అది. మొత్తంమీద మీ భారత్ చూశాను. థాంక్స్...గుడ్‌బై!

—అయిపోయింది



అమృతాంజనం

వాడి శీఘ్రంగా నివారణ పొందండి



స్థానికంగా ఉండే బాధను నివారించుకోడానికి ఊరికే మందులు ఎందుకు పుచ్చుకుంటారు? నొప్పిఉన్న చోటుమీద అమృతాంజన్ రాసి అమోఘంగా శీఘ్రంగా నివారణను పొందండి. ఏ అపాయం లేకుండా కండరాల నొప్పులకు, తలనొప్పికి, బెణుకులకు ఇంకా కీళ్ల నొప్పులకు అమోఘంగా గుణమిచ్చే అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు. అమృతాంజన్ గుండెజలుబుకే కాక సాధారణ జలుబులకు కూడా మంచి మందు. కొంచెంకొంచెమే ఉపయోగించవలసి ఉంటుంది కాబట్టి ఒక సీసా మీ కుటుంబానికంతాకలిపి నెలల తరబడి వస్తుంది.

అవసరానికి ఎప్పుడూ అమృతాంజన్ ఉంచుకోండి. అమృతాంజన్ 70 ఏళ్ల ప్రసిద్ధిని పొందిన నమ్మకమైన గృహౌషధం.

అమృతాంజన్ నొప్పులు జలుబుల నివారణకు 10 రకాల ఔషధాలు చేరిన మందు.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు · బొంబాయి · కలకత్తా · ఢిల్లీ

మడి - ఆచారము

బి. అనూరాధ

పూర్వ కాలంలో సాధారణంగా అందరూ మడి కట్టుకుని వంట వగైరాలన్నీ చేసే వారు. ఆ రోజుల్లో చదువులు, ఉద్యోగాలు లేకపోవడం వలన పురుషులంతా ఇంటివద్దనే ఉండి వారి నియమాలను, నిష్ఠలను జాగర్తగా కాపాడుకునే వారు. ఆ రోజుల్లో చదువుకొన్న వారు బహుకొద్దిమంది. అప్పటి చదువులు శాస్త్రాలు, వేదాలు మొదలయిన ఆది గ్రంథాలు. ఇటువంటి విద్య నభ్యసించినను వారికి ఈ విద్యవల్ల నియమోల్లంఘన జరిగేది గాదు. స్త్రీలలో నేటుకు ఈమార్పు రాలేదు. అంటే అందరూ అలా ఉన్నారని కాదు. కొన్నికొన్ని కుటుంబాలలోని స్త్రీలకు 'మడి—ఆచారం' పిచ్చి చాదస్తం ఎక్కువై తమ సుఖ సంతోషాలకు దూర మవుతున్నారు!

ఆఫీసు వేళ : ఆచారం

తమ కుటుంబంలో మగవారు వారించినా విన కుండ అక్కడక్కడ కొంత మంది స్త్రీలు ఆచారం చేసేస్తూంటారు. అర్థంలేని ఆచారం చేసి మగవారికి వేళకు తిండి పెట్టకుండా ఎంత మంది గృహిణులు ఆఫీసులకు పంపలేదూ ?

ప్రొద్దుటే లేచి కాల కృత్యాలు తీర్చుకుని తడి బట్టలతో వంట ప్రారంభిస్తారు. ఆ తడి గుడ్డలతో అటూ ఇటూ నాల్గుసార్లు ఆ ఇంట్లో తిరిగే టప్పటికే ఆ ఇల్లు బురదగా ఉండి ఎవరైనా చుట్టాలు వచ్చినప్పుడు ఎబ్బెట్టుగా కొట్టడం జరుగుతుంది. వంట వండుతూ ఉంటే ఏ చంటిపిల్లో లేచి ఏడవడం ప్రారంభిస్తే వాళ్ళ దూరాన్నుంచే సముదాయించడం ప్రారంభిస్తారు. ఆ పిల్లకి తల తిక్క ఎక్కువై మరీ గట్టిగా ఏడ్వ ప్రారంభిస్తుంది. దానితో తల్లి విధిలేక వచ్చి పిల్లను చంకనేసుకొని పాలో, కాఫీయో పట్టి ఊరుకో బెడుతుంది. ఆ పైన ఆ పిల్ల ఏడుపు మాని ఆడుకోవడం మొదలు పెడుతుంది—'అమ్మయ్య ! పిల్ల ఏడుపు మానింది. ఇక స్నానం చేసి వంట పూర్తి చెయువచ్చు' ననుకొని మళ్ళా నూతివద్ద బట్టలు తడుపుకు వస్తుంది. ఆవిడ వచ్చేటప్పటికి పొయ్యి నీళ్ళుకారి పోతుంది (అది గాక వంట పాకాన్ని పడదు) ఇకనైనా వంట పొయిగా సాగుతుందా అనుకుంటే ఒక పట్టాన తేలదు. ఆవిడ పొయ్యి దగ్గర కూర్చుని— "ఎవరే అక్కడ? ఒకసారి ఇలా వచ్చి ఈ గిన్నికి అన్నం పక్కు ఉందేమో చూడు ! అని కేక పెట్టి మనసులో ఒకసారి పని మనిషిని తిట్టుకుంటుంది. ఆవిడ పిలుపుతో అక్కడున్న వారు వచ్చి గిన్నె శుభ్రంగా కడిగిఇస్తారు. ఇలా ఆ వంట చేసినంత సేపూ గిన్నెకి మసి వదల లేదు తోముకు రమ్మని, అక్కడ శుద్ధి చేయ లేదని, నీళ్ళ కుండీలో అన్నం మెతుకు పడింది. అందుచేత నీళ్ళ కుండీని క్రిందా పైనా శుభ్రంగా కడిగి మళ్ళీ నీళ్ళు తోడమని ఇంట్లో ఉన్న వారందరినీ ఏడిపించటం మొదలెడుతుంది. ఇంట్లో ఉన్న అరడజను మందికి వండి పెట్టడానికి మధ్యాహ్నం పండ్రెండవుతుంది. ఇంతలో పిల్లలు ఆకలి కాగ లేక కుయ్యో, మొర్రోమని గోలపెడతారు. ఆఫీసు నుండి 'వంట అయిందా' అని కబురు వస్తుంది.

నిజానికి తడిబట్టలతో సంసారంలో అటువంటి బాధ పడేకన్నా పొడిగా ఆరిన బట్ట కట్టుకుని జరమర తిరిగి పని చేసుకుంటే అటు భర్తకీ వేళకి సదుపాయాలు జరుగుతాయి. ఇటు పిల్లలకి బాధ ఉండదు. తడిబట్టలు కట్టుకుంటే గాని అది ఆచారము కాదనుకోవడం పొరపాటు. మన ధర్మాన్ని మనం నిర్వర్తిస్తూ మన కర్తవ్యాన్ని సమయానుకూలముగా పాటించడం కంటే వేరే ఆచారమేదీ లేదు.

ఇతరులెవరేనా వస్తే....

నేనొకసారి మా చిన్నాన్న గారింటికి వెళ్ళాను. అప్పుడు మా పిన్ని— 'మీ చిన్నాన్న నన్ను ఎప్పుడూ మడికట్టుకో నివ్వటం లేదు. ఆచారం సాగనియ్యటం లేదు' అని నా దగ్గర బాధ పడింది. నాకు ఆవిడ పరిస్థితి చూస్తే నవ్వు వచ్చింది. ఆవిడకు పిల్లలు చూస్తే అరడజను మంది ఉన్నారు. ఈవిడ ఆచారం చేసి ఒక చిన్న గుడ్డ కట్టుకుని వంట చేస్తూంటే పిల్లలు నానా గోలచేస్తారు. పిల్లలిని ఏడిపించడం మా చిన్నాన్నకు ఇష్టం ఉండదు. అది గాక ఆచారం చేసే స్త్రీలలో చాలా మంది చిన్న గుడ్డ కట్టుకుని వంట చేసేస్తూంటారు. "మనం ఆచారం సక్రమంగా చేస్తున్నామా లేదా?" అనుకుంటారే గాని ఆ కట్టుకున్న గుడ్డ శరీరం మీద ఉన్నదీ లేనిదీ గూడ గమనించరు. అటువంటి సమయాలలో ఇతరులెవరైనా వస్తే చాలా అసభ్యంగా ఉంటుంది.

నిప్పులు కడుక్కోవడం...

మాకు తెలిసిన ఒకావిడ ఉండేది. ఆవిడ ఒక్కరోజైనా మధ్యాహ్నం రెండు గంటలకి కాని భోజనం అయేది కాదు. స్నానం చెయ్యడం మొదలెట్టిందీ అంటే అది పూర్తవడానికి చాలా టైము పట్టేది. ఎందుకంటే ఆవిడ 'కళ్ళు పెద్దవి చేసి కనురెప్పలను కూడ నీళ్ళతో తుడుపుకొనేది. ముక్కుల్లోనూ, చెవిలోనూ, కళ్ళల్లోనూ శుభ్రంగా నీరు చిమ్ముకుని యెక్కడా పొడి అన్న మాట లేకుండా తలుపుకునేది. అన్నంతినిన దగ్గర నుండి పీటలు, గోడలు, ఇల్లు ఒకటేమిటి సమస్తమూ డొక్కపీచుతో తోమి తోమి రెండు గంటల సేపు కడిగేది. అన్నం తినేటప్పుడు ఎంగిలి గోడమీద పడుతుందని గోడలు పీచుతో కడిగేది ఇలా ఆవిడ ఆచారంతోనే రోజు గడిచి పోయేది. ఆవిడని చూడటానికి చాలా రోతగా ఉంటుంది. ఎందుకంటే ఎప్పుడూ నీళ్ళతో ఉండటం వలన చేతులు, కాళ్ళు ముఖం తెల్లగా పాసిపోయినట్టు ఉండేవి.

మా ఇంటి ప్రక్కవారు చాలా ఆచారవంతులు. వారింటికి ఇతర కుటుంబాలు వచ్చినా గాని వారిచే నీరు ఏ పనైనా చేయించుకోవడానికి గాని ఒప్పుకోరు. ఒకసారి వారింటికి ఒక అమ్మాయి చుట్టపు చూపుగా వచ్చింది. ఆ అమ్మాయికి ఆచారం గురించి ఏమీ తెలియదు. పాపం ! తెలియక ఆ పిల్ల భోంచేసిన కంచాన్ని కడిగి నీళ్ళకుండీ మీద పెట్టింది. దానితో ఆ ఇంట్లో వారంతా ఆ పిల్ల మీదికి దండయాత్ర జరిపారు. ఆ కుండీలో నీరంతా నొంపి కుండీని క్రిందా పైనా శుభ్రంగా కడిగి నిండా నీరు నింపుతూ ఆ పిల్లని సాధింపు మొదలు పెట్టారు. నుయ్యి అక్కడికి దూరం. ఇంట్లో వారంతా చేసే పనులు వదిలేసి నీరు నింపడంలో నిమగ్నులయి పోయారు.

ఈ విధంగా ఇంట్లో వారిని బయట వారిని బాధ పెడుతూ తము బాధ పడుతూంటారు. ఆ ఇంట్లో గృహిణి ఆచారం చేస్తున్నదీ లేందీ పిల్లల్ని చూసి చెప్ప వచ్చు. ఆచారం చేసుకుంటున్న స్త్రీకి తన పిల్లల సంరక్షణలో గాని, ఇంటి బాధ్యతలు గాని, భర్తకి చేయువలసిన సదుపాయాలను గాని గుర్తించదు. ఆవిడ పిల్లలెప్పుడూ జలుబుతోను, రొంపతోనూ, ముక్కులు ఒరిసి బాధ పడుతూంటారు. ఆ పిల్లలికి మందులు ప్రొద్దావని ఆ గృహిణి కెప్పుడూ తోచదు.

ఇల్లు విషయంలో చూస్తే వర్షాకాలంలో రోడ్డులా ఉంటుందా వంటిల్లు. ఒకరికి భోజనం పెట్టి అక్కడ అలికి మళ్ళా అక్కడే ఇంకొకరికి భోజనం పెట్టి అలికి ఇల్లు పలుమార్లు చేయుడం డంతో బురదగా ఉండి చూడటానికి అసహ్యం వేస్తుంది.

కాఫీపొడి: మడి !

ప్రస్తుత కాలంలో ఉన్న పూర్వాచార పరాయణులు బజారులో కొన్న కాఫీ పొడిని మడిగా జాగ్రత్త పరచుకొని మడిగా కాఫీ చేసుకుని మడిగా త్రాగేటటు వంటి వారిని కూడ నేను ఎరుగుదును.

ఈ విధంగా రకరకాల 'మడులు — ఆచారం' చేసేవారు మనకి ఎక్కువగా మనకు తారసపడతారు.

ఆరోగ్య దృష్ట్యా చూస్తే ఇటువంటి ఆచారాలు చాలా హాని, నష్టం కల్గిస్తూంటాయి.

శుభ్రత కొరకు నిర్దేశింప బడింది ఆచారం. రసాయనిక శాస్త్ర దృష్ట్యా కొన్నికొన్ని పదార్థముల కలయిక వలన పదార్థములలో వచ్చు మార్పును నివారించుటకు, అనారోగ్యముల పుట్టుక వ్యాప్తిని అరికట్టుటకు శుభ్రత అవసరము. ఈ శుభ్రతే ఆచారముగా పరిగణింప బడుచున్నది. కాని చాలా మంది స్త్రీలు ఈ మూల సూత్రమును విస్మరించి 'మడి — ఆచారము' అని ఏవేవో సృష్టించుకొని అనేక అనర్థాలకు గురి అగుచున్నారు. ఈ 'మడి ఆచారం' సాగిస్తూ దైవాన్ని ఒకసారయినా ధ్యానించరు. దేవుడికి దూర మవుతున్నారా? అనిపిస్తుంది. ★



హార్లిక్స్ చేసే మేలుకి ఒక ఉదాహరణ!
నాకు అసలే ఏలినాటి శని, పైగా అష్టమ రాసిలో గురువు
HORLICKS
హార్లిక్స్ అదనపు శక్తిని కలిగించును!



మానవుడు..!

మరాఠీ మూలం: మిరాస్‌దార్

తెనుగు : ‘సుగమ్‌బాబు.’

ఊరివతలి గుళ్ళోని ఆంజనేయస్వామి విగ్రహానికి చెమట పోస్తోందన్న వార్త అప్పటికప్పుడే మహామ్మారిలా ఊరంతా ప్రాకిపోయింది ! మొట్టమొదట అందరికంటే ముందుగా ఈ విషయం నాగరాజుకు తెలిసింది. ఇంకేముంది, నువ్వు గింజైనా నానని ఆ నోరు ఇట్టే వీధివీధినా డప్పు వేయించినట్లు వార్త ప్రచారం చేసేసింది; పైగా ఈ ఘటన అమంగళకరమనీ, ఊరికేదో కీడు వాటిల్లనుందని భయపెట్టేసింది !

“నిజమే, ఊళ్ళో యేదో పాపం జరిగింది. లేకుంటే ఆంజనేయస్వామివారి విగ్రహానికి చెమట పట్టడమేమిటి ?”— ఊరంతా ముక్కుమీద వేలేసుకొని [illegible]

అయితే ముందు ముందుగా యెవరూ ఈ విషయాన్ని నమ్మలేదు. యేమంటే నాగరాజు భవిష్యత్తు నూహించే మనిషి ! అందువల్ల కొందరు అతడ్ని గుచ్చి గుచ్చి అడగటం కూడా సంభవించింది.

“నాగరాజూ ! యేమిటయ్యా నీవు చెప్పేది ?”

“చెమట పోస్తోంది”—

“యెవరికి పోస్తోంది చెమట ?”—

చెప్పి చెప్పీ నాగరాజు నాలుక పిడచగట్టుకు పోయింది. ఇంత చెప్పినా అర్థం చేసుకోని జనులు పిచ్చి వాళ్ళుగా కన్పిస్తున్నారతనికి ! అతనింత మహత్తరమైన వార్త, ఇంత నమ్మకంగా చెప్తున్నా [illegible] “యెవరికి చెమట పోస్తోంది ?” అని ప్రశ్నిస్తూనే ఉన్నారాయెను ! విసుగెత్తి పోయాడు నాగరాజు. చివరకు—

“నేనడుగుతున్నాను, యెవరికయ్యా చెమట పోస్తోంది” ప్రశ్నించాడో వృద్ధు.

“మా బాబుకి. . . .” జవాబిచ్చాడు నాగరాజు.

“ఓరి నీ దుంపతెగా. ! అయితే ఇందులో ఆశ్చర్యపడవలసిందేమిటి ? పెద్ద కొంప అంటుకు పోతున్నట్లు చెప్పుకొంటున్నావ్ ? చెమట నీకు పోయడం లేదా, నాకు పోయడం లేదా ? ?”— ముసలయ్య చిటపట లాడాడు.

నిజంగా, చెమట కుండపోతగా పోసింది నాగ [illegible]—

“ఏలేమినీకేమయ్యా! ఆ స్తోత్రం అర్థం కాకపోతేం లేదూ ఇంత చేసట్టుంది ? నాగరాజు తండ్రికి కాదు, పూర్వకాలం అందులోని ఆంజనేయస్వామి కయ్యా ‘చెమట పోస్తోంటా’’. . . వికట వర్షాలో వివేకశాలి.

ఇప్పుడు అర్థమవడంతో బాటు నమ్మకం కూడా కుదిరింది మొదటి వ్యక్తికి.

మళ్ళా, చాలా సహజంగా—

“హనుమంతుల వారికే. . . ? యేకబిగిని వస్తోన్నుందా ? ?”—

. . . .

“నిన్ననే కదటయ్యా నేను స్వామిని దర్శించుకొన్నది. కళకళ్ళాడే ముఖ వర్చస్సుతో, నిండుగా, మాట్లాడినట్టుంటేను ! చేతిలో గద ఆ ఠీవి...” భగవద్భక్తుడు వర్ణించుకెళ్ళిపోతున్నాడు !

నాగరాజు తృప్తిగా నిట్టూర్చి, మరోసారి తేలిగ్గా గాలి పీల్చుకొన్నాడు.

“ఇంతకూ జరిగిందేమిటయ్యా వివరంగా చెప్పు. . .” విశేషాసక్తి వ్యక్తపరిచాడు అప్పుడేవచ్చిన పెద్దయ్య.

భగవత్స్తుతికి అడ్డొచ్చిన ఆ గంతుకుడ్ని జూచి కొంత చిరాకు పడ్డాడు భక్తుడు. కాని తమాయించుకొంటూ—

“నాయినా ! వూరి వెలుపలి దేవాలయంలో వెలసియున్న ఆంజనేయ స్వాములవారికి చెమట పడ్తోంది. . . .”

తల గోక్కుంటూ, మరోవ్యక్తి ప్రవేశించి—

“అవును గానీ, నీ కళ్లతో నీవు చూశావా అని?” యెవరో ప్రశ్నవేశాడు.

“నీ అమ్మ కడుపు. . . బంగారంగానూ. . . లేకుంటే చెప్తానటయ్యా”

“మరయితే. విశేషం నీ నోటి మీదుగా తృప్తిగా విన్పించు. . . .”

నాగరాజు కల్పించుకొన్నాడు—

“నేను చెప్తాను వినవయ్యా. . మామూలుగా ఇవాళ ప్రొద్దున్నే మెట్ట పొల మొకసారి చూసొద్దామని బయల్దేరి వెళ్లాను. దారిలోనే ఉంది కదా ఆలయం. . . పొలం నుండి తిరిగివస్తూ, చాలా రోజులైందికదా స్వామివారిని దర్శించి అని ఇవ్వాళైనా చెంపలేసుకొద్దామని గుళ్లోకి కడుగెట్టాను. ఆచార్యులవారేవో మంత్రాలు జపించుకొంటున్నారు. స్వామికి దండం పెట్టుకొని, ముందుకో అడుగువేశా. . ఇంక చూద్దునుగదా స్వామివారి ఒంటినిండా చెమట పటీ బొట్లు బొట్లుగా క్రిందకు కార్తోంది !

“శరీరమంతటి నుండీనా ?”—

“అవును. అదే ఇందాకటి నుండి నెత్తి నోరు కొట్టుకొంటున్నా—”

“వూఁ. . . తర్వాత. . . .”

“చివరకు ఆశ్చర్యమేసి ఆచార్యుల వారినడిగా... ఆయనా, అదే చూడ్డంగామాల్ను. . . వణకడం మొదలెట్టాడు ! నేనంతకు ముందే భయపడి పోయాను. అంతే, ఇక అక్కడి నుండి పారిపోయి వూళ్లోకొచ్చి పడ్డా. . . ! !

*   *   *

ప్రతి రచ్చబండ దగ్గరా ఇదే చర్చ. విన్నందే కొంగా ఇది నిజమా. . కాదా అనే సంశయ మెవరికీ లేదు. అందరిలో నమ్మకం కుదిరింది. గ్రామంలో యేదో అకార్యం జరిగిందనే అందరి ఉద్దేశ్యం... విశేషమేమంటే స్వామివారి విగ్రహానికి యెందుకు చెమట పడ్తోందన్నది యెవరికీ తట్టడం లేదు. యేదేమైనా, ఆంజనేయస్వామి ఉన్నాడు. ఆయనకు చెమట పోస్తోంది. ఇదే నిశ్చితమైన విషయం.

ఆలోచనతో మూలంకారణం కోసం సతమత పడిపోతున్నారు భక్త పరమాణువులు.

“మనిషికేమైనా విలక్షణావస్థ కల్గడం సహజం, అదోమాట. అంతేగాని, భగవంతునికి ఇటువంటి పరిస్థితి, జరగకూడని సంగతాయె !”— గ్రామమంతా కలగబోయే కీడును గూర్చి ఆలోచిస్తోంది. తప్పకుండా, త్వరలోనే యేదో పెద్ద విపత్తు జరుగనున్నది. అందుకు ఈ ఘటన ముందుగా సూచిస్తోంది. క్రమంగా చర్చల బలంతగ్గి ఆ, ఆంజనేయులవారినే చూడ్డానికి వూరు వూరంతా విరుచుకు పడింది. నలువైపుల నుండి మందిరం వైపు వచ్చే జనసమూహం యెక్కువైంది.

ఆ గ్రామాన్ని అనుకొనే ఓ చిన్న, పిల్లకాలువ ప్రవహిస్తూ ఉంటుంది. ప్రక్కనే కొన్ని పొలాలు కూడా ఉన్నాయ్. ఇక మిగిలినది బంజరు భూమి. ఈ భూమిపైనే ఆంజనేయస్వామి దేవాలయం ఉంది. దేవాలయం చుట్టూ అరుగు కట్టబడింది. ప్రాంగణంలో వేప, చింతచెట్లు, ఇంకా తదితర పిచ్చిచెట్లు స్వేచ్ఛగా పెరుగుతున్నాయ్.

ఆలయం చాలా చిన్నది, చాలా పురాతనమైనది. సున్నమంతా వెలిసిపోయి తెలతెల బోతోంది. స్వామివారి విగ్రహం కూడా తగినట్టు చిన్నదే ! గద పట్టుకొని వీరముద్రలో నిలిచిన హనుమంతుల వారు. ఓ ప్రమిద మాత్రం నిత్యం ఆ గర్భ గుడి లోని చీకట్లను పారద్రోలాలని అహర్నిశలు పాటు పడుతుంటుంది.

—మందిరం ముందు అరుగుపై చెంపలకు చేతులానించి విచారంగా కూర్చొని ఉన్నారు ఆచార్యులవారు వారి ధర్మపత్నిను. వారి ముఖాలు పాలిపోయినట్లు కన్పిస్తున్నాయి. ఒక్కమాటలో వారిని చూస్తుంటే యేమనిపిస్తుందంటే ‘జరగబోయే విపత్తంతా వారిపైనే’ అన్నట్లుంది !

ప్రజలు గంట మ్రోగించి దైవదర్శనం చేసికొంటున్నారు. నాగరాజు, మున్సబు ధర్మయ్యగారు పెదకాపు నారయ్య మొదలైన పెద్దలంతా స్వామి దర్శనం జేసిపోవడమే గాకుండా సూక్ష్మ దృష్టితో నునిశిత బుద్ధితో అసలీ చెమట పట్టడం మొదట యెక్కడ ప్రారంభమై యుంటుందో కూడా అంచనా వేస్తున్నారు. సింధూర లేపనంలో దాగి ఉన్న ఆంజనేయుల వారి విగ్రహం మొదట్లో, పూర్ణ రూపంతో గంభీరంగా ఉండేది. కాని నేడు విగ్రహం నీళ్లు కార్తోంది ! అక్కడక్కడా సింధూర లేపనం చిట్లినట్టుగాకూడా ఉంది— సరే యేమైనా స్వామివారికి చెమట పట్టిన్న విషయం మాత్రం పూర్తిగా నిజమే ! నాగరాజు ఇవాళ్టికి నిజం చెప్పడమే గాకుండా, విశేషాన్ని కళ్లారా చూపి నిరూపించుకొన్నాడు !

మున్సబు ధర్మయ్యగారు త్వరత్వరగా త్రొక్కిడిని దాటుకొంటూ వెళ్లి మరోసారి స్వామివారిని దర్శించుకొని, అంత త్వరగా బయటపడి ఒకచోట గుమిగూడి ఉన్న జనం మధ్యకెళ్లి—

“సోదరులారా ! మనం చూసింది మాటికి మూరుపాళ్ళు నిజం— ఇదే సత్యం, కళ్లారా చూసిన దృశ్యానికి ప్రసిద్ధిచ్చారు.

నాగరాజు సిగరెట్ ముట్టించుకొంటూ—

“యేమి ? ఇప్పుడైనా నమ్మకం కుదిరింది కదా....” కనుబొమ లెగరేశాడు.

“ఆఁ.... కుదిరినట్లే, చెమట పోస్తోంది అంజనేయ స్వామివారికి. ఇందులో పిసరం యెత్తుమాత్రం సందేహం గాని, అసత్యంగాని లేదు”— అన్నాడో నాయకుడు.

“ఇలా నాకు తెలిసినంతలో యెప్పుడూ జరగలేదు”. . . పెదవి విరిచాడో మూలపురుషుడు.

“అవునుగాని, చెమట అధికంగా పోస్తోండటం వల్ల స్వామి ముఖం వాడిపోయింది”— మీరు గమనించలేరూ ?”— నెత్తి నోరు కొట్టుకున్నాడో భాగవతార్.

“ఒక ముఖమే నంటున్నారేమండీ ! మెడ, ఛాతి, శరీరమంతా కూడా సన్నగిల పోతుంటేను” అందుకొన్నాడో అతివాది !

నాగరాజు రెచ్చి పోయాడు.

“నేను ఉదయం చూశాను గదా ! అప్పుడింత హీనంగా మాత్రం లేదు. కానీ, ఇప్పుడు మీరు గవదలు చూశారూ ?— అసలు కళే లేదు !—” నొచ్చుకొన్నాడు. పెద్దకాపు నారయ్య పాతకాలపు వాడు, పైగా పెచ్చు కొంచెం సోమరి. గడ్డం నలుపుకొంటూ నిల్చున్నాడు అప్పటి నుండి ప్రస్తుత మతనికి పట్టిన విచార మేమంటే సరిగా తనుస్వామి విగ్రహాన్ని చూడలేదు. అయినా నలుగురితో బాటు ఒక అభిప్రాయం విన్పించేశాడు పైకి ధైర్యంగ—

“స్వామివారి ముఖంలో జీవం యేమాత్రమూ లేదు... ఆయన ముఖం చూడ్డానికే విచారంగా ఉంది మరి... !”

ఈ విధంగా నానా రకాలుగా మాటలు, అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విగ్రహం వర్చస్సును గూర్చి ఒక్కొక్కడు ఒక్కో విధంగా వర్ణిస్తూ ప్రక్కవారితో చెప్పుక పోతున్నాడు.

చెప్పుకోవలసిన మాటేమిటంటే ఒకడు చెప్పితే దాన్ని మరొకడు వెంటనే ఒప్పుకొంటున్నాడు. కాకుంటే తన విమర్శ ఎవడూ నమ్మక పోవచ్చు !

“అరే ! అసలు పూర్వపు కళే లేదాయె ! రెండురోజుల క్రితం ఎంత నిండుగా ఉండిన విగ్రహం ? నేడు యెన్నాళ్లనుండో రోగంతో బాధ పడ్తున్న రోగిలాగ పేలగా ఉంది. మొత్తానికి ఇందులో యేదో గొప్ప విలక్షణమైన మార్పు కలిగింది”— అందరి నోటా ఇదే మాట !—

క్రమ క్రమంగా జనసందోహం యెక్కువ కాసాగింది. ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు. స్వామివారి దర్శించుకొని, నిర్దోషులుగా చెంపలు వాయించుకొని దిబ్బెనలో ఉదారంగా కాన్కలు వేస్తున్నారు అంతవరకు ఒక్క పయా పైసైనా దానం చెయ్యని దానయ్య సహితం ఇవ్వాళ కొంత దిబ్బెనలో కానుక సమర్పించుకొని అమితమైన భక్తి భావంతో ప్రణమిల్లిపోతున్నాడు.

కొందరు పుంగవులు వేదాలు వల్లించడం మొదలెట్టారు. వాలక మెట్లా ఉందంటే, హనుమంతుల వారికి చెమట పోయటం మానేవరకు ఈ వేద ఘోష విన్పిస్తామంటారు. కొందరు ఉపవాసం మొదలెట్టారు. మరికొందరు ఈ అరిష్ట నివారణ కోసం, తొలగేవరకు ఒక్క నీటిబొట్టైనా

మానవుడు

నాలుకల్ని పీకేసుకుని ప్రమాణాలు చేసేస్తున్నారు.

మరో వైపు స్త్రీలు— ! !

ముఖానికి చీరె చెంగులు అడ్డం పెట్టుకొని గుస గుసలు మొదలెట్టారు. చేతులూపుతూ ముచ్చట్లు, విశేషంగా చెప్పుకోడం ఇక్కడా మర్చిపోలేదు. ఇక విచారంలో కూరుక పోయిన వారి ముఖాలు యెలా ఉన్నాయో వర్ణించ వీలుగాదు మరి. ఒకవేళ నన్ను మించి సాహసిస్తే, అంజనేయులవారికి కాదు ఈ కష్టం సంభవించింది వారికేనని వ్రాయక తప్పదు. అసలేదో దుర్ఘటన తనవాళ్ళని ఈ విధంగా మార్పుతుందని, పోతే ఇంకా గంట అరగంటలోనే లోకం తలక్రిందులు కావచ్చునని అంచనాలు !

ఉదయం గడచి పోతోంది. ఇక మధ్యాహ్నం పెను వేడెక్కిస్తోంది. కొందరు ఇళ్లకేగే యత్నంలో ఉన్నారు. అంతలోనే అరుంధతి అక్కడకు వచ్చింది—

"అరుంధతి"— !

అంతే ! మళ్లా ఇంటి పూమ యెవరి నోటా విన్పించలేదు ! !

ఖరీదైన పట్టుచీరెను వినసొంపుగా, ఇంపుగా రెపరెపలాడిస్తూ అరుంధతి హంసలా నడుస్తుంటే గుసగుసలు పరవశించి పోయాయి !

ఆ క్షణం స్వామివారిని మ్రింగేసింది !

"కొంచెం అటుకేసి చూడండి ! యెవరు వచ్చారో.. ఓహ్"—అందరి నోటా ఇదే మాట. అందరి కళ్లూ అదే బాటను చరిస్తున్నాయి.

రసాస్వాదన నిశ్శబ్దంగా సాగుతోంది.

నాగరాజు దృష్టి అటువైపు మళ్లడమే తరువాయి, అరుంధతిని చేరుకొన్నాడు.

"యేమండీ ! అరుంధతీ దేవిగారూ, ఇలా దయ చేశారే. . . ." చిరునవ్వొలకబోస్తూ కుశల ప్రశ్నల్ని కృతజ్ఞంగా, గొప్పంగా విన్పించేశాడు.

అరుంధతి సొట్ట బుగ్గల్లో క్షణం సంతోషం ఉయ్యాలలూగింది. కళ్లు వాలెడైనాయి. స్త్రీల వైపు పోకుండా పురుషుల మధ్య కొచ్చేసిందావె !

ఈ విషయం స్త్రీలలో కలకలం పుట్టించింది!!

"అబ్బో.... ఇక్కడ చాలా సెద్ద గుంపైందే.." పట్టిన చెమటను పైపై చెరగులో ఒత్తుకొంటూ వలుగురిని మూస్తూ అన్నది అరుంధతి.

నారయ్య వెంటనే అందుకొని—

"జనమెందుకు చేరరూ ? అంజనేయస్వామి వారికి చెమట పోస్తుంటేనూ!— పైగా ఇదేమైన సాధారణ విషయమా ? ?— విశేషం" మొదటి వాడుగా, గర్వంగా విన్నవించుకొన్నాడు.

నారయ్య ఇలా అర్ధాంతరంలోనే కల్పించుకొని అరుంధతితో మాట్లాడటం నాగరాజుకు చిర్రెత్తించింది. పట్టణంలో గుట్టుగా ఉంటున్న అరుంధతి నేడు చాలా రోజులకు గాను మళ్లీ దర్శనమిచ్చిందాయె !— పైపెచ్చు, యేకాంతంగా ఆమెను తోడ్కొని వెళ్లి మధుర సంభాషణలు జరుపుకోవాలని మనసు ఉబలాట పడ్తోంది. యేమంటే తనకు ఆమెతో పరిచయం ముందుమంచీ ఉంది మరి !—

అదిగాక— ఓం ప్రథమంలోనే నారయ్యలాంటి

కునటి, తాలూరి మనిషి మాట్లాడటం అవమానకరంగా ఉందతనికి— ప్రయత్న పూర్వకంగా కల్పించుకొని,

"బాగానే చెప్తున్నావు లేవయ్యా.. ఆమెకా మాత్రం తెలీదనా ? ?"— వెటకరించాడు.

"ఆః.... చూడండి మరీనూ....." గోముగా చూచి నవ్వింది అరుంధతి.

మంత్ర ముగ్ధులై పోయారంతా ! పచ్చ పచ్చని బంగరు వన్నెఛాయ, సంపులు వారి యవ్వనపు పొంగుతో నిగనిగలాడే నిగ్గులు దేరిన దేహం, మొగ్గలాంటి ముక్కు. దానిమ్మగింజల్లాంటి పలువరుస, చక్రాల్లాంటి కళ్ళు... సౌందర్యం రాశి !

ఆ సౌందర్య రాశితో నారయ్యలాంటి లోపాయికారిమనిషి మాట్లాడటం ఇప్పుడు అందరికీ మా పెద్ద ఇదిగా ఉంది.

నాగరాజా, నారయ్యతో ఈ విషయంలో కల్పించుకోవడం అందరకూ నచ్చింది. పైగా ఏదో కసిదీరినట్లు తృప్తి పడుతున్నారు.

ఇప్పుడు అందరి ఆలోచన ఒక్కటే. ఆవేశన ఒక్కటే. అది అరుంధతిని ఒకరని మించి ఒకరు ఆకర్షించుకోవాలని. ఏకాంతంగా సేవించుకోవాలని ఉవ్విళ్ళూరుతున్నారు. త్వరపడి పోతున్నారు. అయితే ప్రతి ఇంటావిడా అక్కడే ఉండటం వలన ఎవరూ సాహసం చేయలేకున్నారు.

మళ్ళా అరుంధతి మాట్లాడింది !—

"ఇంతకీ స్వామివారికి చెమట పట్టడానికి కారణం ఏమై యుంటుందబ్బా"— కొంగు భుజాల మీదుగా కప్పుకొంది—

రామకొన్న సెంటు గుప్పుమంది ! జనం మూర్ఛనలు పోయారు—

నాగరాజా తమాయించుకొని—

"ఈ వూళ్ళో ఏదో గొప్ప పాపం జరిగి ఉండవచ్చు. ఖచ్చితంగా అది జరగరానిదై కూడా ఉంటుంది— దాని ప్రభావమే ఇది. ముందుగా చూచి పోండి—"

అరుంధతి చీరచాపు, ప్రసన్నవదనం నాగరాజును నిఃశబ్ధి చేశాయి.

నవ్వుగా నవ్వింది అరుంధతి— అమాంతం ఏమండకాస్త వెన్నెలగా మారిపోయింది. అందరి హృదయాల్లో తియ్యదనం గూడు కట్టుకొంది—

"పాపిష్టి వాళ్ళధి వూరైతే, పాపాలకేం కరువు ? పైగా ఇక్కడ జరక్క పోతే ఇంకెక్కడ పోతుందీ ?—" కళ్ళు చక్రాల్లా అందరివైపు త్రిప్పుతూ, ముకువుగా తన అభిప్రాయం అందరికీ నచ్చేట్టు చెప్పేసింది అరుంధతి !

"అయితే అవ్వచ్చు. కానీ భగవంతునికై ఈ ఘోరం జరగడమేమిటి ?"—

సమూహంలో ఒక భక్తాగ్రేసరుడు వాపోయాడు !

అరుంధతి పోదార్చలేదు. కొన్ని క్షణాలు కాలం స్తంభించింది.

ఇప్పటికి గాని అరుంధతికి తను వచ్చిన పని గుర్తుకు రాలేదు.

త్వరత్వరగా, మృదువుగా మందిరం వైపు నడిచిందామె.

గంట మ్రోయించి ఓ ఐదు రూపాయల కాగితం దిబ్బెలో వొన్కగా వేసి సాష్టాంగ ప్రణామం ఆచరించింది.

నాగరాజులో భక్త్యావేశం పెల్లుబికింది !

"జై, వీరాంజనేయ స్వాములవారికీ"—

"జై"— ప్రదేశం ఒక్కసారి జోయ్ మంది. సన్నివేశం రక్తిగట్టింది.

పురుష హృదయాలు శాంతించినయ్. స్త్రీ హృదయాలు రగుల్కొన్నయ్.

అరుంధతి వినయం వుట్టిపడేలా లేచి ఓసారి ఆచార్యుల వారివైపు సూటిగా దృక్కులు మెరిపి నవ్వుతూ వెనుదిరిగింది.

ఆంజనేయస్వామికి పట్టినట్టే ఆ క్షణం, పూజారికీ చెమటపట్టినంత పనైంది.

మందిరం నుండి బయట పడింది. అరుంధతి. సైగతో నాగరాజును పిలుచుకొంది !

"ఏం, నాగరాజా, ఇంటిదాకా వస్తారా ?" నాగరాజామెను త్వరత్వరగా అనుసరించాడు.

* * *

ఇంతవరకు అదమర్చిన రసాస్వాదులందరికీ మళ్ళీ ఇప్పటికి గుర్తొచ్చింది ఇంటి విషయం. ఏదో మునుచుక పోతున్నట్లు గుంభా ఆధూరైంది. వడివడిగా నడకలు సాగినయ్.

"చూడండి ! ఏలాంటి సిగ్గూ, బిడియం లేని స్త్రీయో!"— బొమ్మయిపోయిన నారయ్య పెదాలు కదిలాయి.

అప్పటి వరకు గుడి అరుగు మీద ఆలోచనా నిమగ్నుడై యున్న ధర్మయ్యకు నారయ్య మాటలు, తన ఆలోచనలకు ఓ రూపానిచ్చాయ్. సంతోషంతో నారయ్యను జేరి—

"ఇటువంటి ఆడవారి వల్లనే ఈ అరిష్టం వాటిల్లింది. తెలిసిందా"— ?

"ఎల్లా"—

"ఏం గొడ్డారివనో, ఆయ్యోయింటూంది"

నారయ్య మనస్సులో ధర్మయ్య మాటలు నాటుక పోయాయ్. సరియైన కారణమన్పించింది. —ఆశ్చర్యంగా ముఖమును చూస్తుండిపోయాడంతే !

ధర్మయ్య తన మాట పదారణాల సత్యమని నిరూపించుకోడానికి మరో గట్టి ప్రయత్నం చేశాడు—

"ఈ సంతానం కలుగని స్త్రీలు, బిడ్డలు కలుగడంకోసం బట్టలు తీసేసి నగ్నంగా స్వామి వారి యెదుట అర్థిస్తూ వేచి యుంటారటయా" ఇందువలన స్వామివారికి అమితమైన కోపంవచ్చియుంటుంది. ఆ కోపకారణమే ఈ చెమట బట్టడమూ"—

"రామ, రామ ఏలాంటి నీచజాతయ్యా స్త్రీ జాతి !" నోరు నొక్కుకొన్నాడు నారయ్య !

"కానీ. . . రాత్రి ఇక్కడ ఎవతె వచ్చి యుంటుందబ్బా"— ధర్మయ్య.


వూళ్ళోని గ్రద్దాళ్ల పేర్లన్నీ ఒక్కసారిగా వల్లింప బడ్డాయ్—

—"గంగాలయ్య కూతురు... తిరపతయ్య భార్య వెంకాయ్ చెల్లెలు, వెంకాయ్ చిన్నమ్మ. . . ."

ఈ విధంగా అందర్నీ శంకించడం మొదలైంది. ముఖ్యంగా పై పేర్లన్నీ ఓ కంట కనిపెట్టబడ్డాయి—

క్రమంగా ఈ చర్చలో చుట్టుపట్ల వేచియున్న మహానుభావులు కూడా భాగం పంచుకోడం మొదలైంది. వారూ తమకు తెలిసిన వారిపేర్లు చెబుతూ పట్టిక పొడుగు చేస్తున్నారు.

36 వ పేజీ చూడండి



18-9-1964 శుక్రవారము మొదలు
24-9-1964 గురువారము వరకు.

మేషం :

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారం గడచిన కొద్ది వారాల కంటే బాగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. కేవలం మీపనులే కాకుండా ఇతరుల వ్యవహారాలు కూడా చూడడం వలన కార్యభారం పెరుగుతుంది. ఇంతవరకు మిమ్మల్ని చులకనగా చూసే వారు కూడా మీ శక్తి సామర్థ్యాల్ని గుర్తిస్తారు. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో మీ అభిప్రాయాలకు విరుద్ధంగా వ్యవహరించవలసి వస్తుంది కాని మొత్తం మీద పరిస్థితి సంతృప్తికరంగానే ఉంటుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాల్లో స్వల్ప ప్రోత్సాహం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

21, 22, 23 తేదీలు మంచివికావు. మిగిలినవి మంచివి.

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి,
మృగ 1, 2 పా.

ఇతరుల దృష్టిలో ఈ వారం మీకు యోగవంతమైనదే కాని మీకు మాత్రం అంత సంతృప్తికరంగా కనిపించదు. వృత్తి వ్యాపారాల్లో ఆదాయం పెరగవచ్చును కాని దానికి తోడు వ్యయం కూడా పెరగడం వలన మీరు అదనంగా సాధించినది యేమీ ఉండదు. వృత్తిలో వృధా ప్రయాణాలు చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో ఇదివరకు యేర్పడిన చికాకులు చాలవరకు తొలగి పోతాయి. కాని బాధ్యత పెరిగే సూచనలు ఉన్నాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో ఆకస్మికంగా ఒడుదుడుకులు రావచ్చును.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. వారం మధ్యలో మానసికాందోళన కలగ వచ్చును. కుటుంబ వ్యవహారాలు ఒడుదుడుకులు లేకుండా సాగిపోతాయి.

24వ తేదీ మంచిది కాదు. మిగిలినవి మంచివి.

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు,
1, 2, 3 పా.)

ఈ వారం అన్ని వ్యవహారాల్లోనూ చాలా జాగ్రత్తగా ఉండవలసిన సమయం. మీరు యేమాత్రం యేమరుపాటు చూపినా వృత్తి వ్యాపారాల్లో నష్టం తప్పదు. కొంత మంది వ్యక్తులు మిమ్మల్ని యెదుట పొగడుతూ చాటున అపకారం చేయడానికి ప్రయత్నం చేస్తారు. ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి విడిచి పెట్టడం మంచిది. ఉద్యోగంలో వ్యతిరేక వాతావరణం యేర్పడుతుంది. ఇతరులు చేసిన తప్పులకు కూడా మీరే బాధ్యత వహించవలసి వస్తుంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది కాని వారాంతంలో మానసికాందోళన కలుగుతుంది.

మీ	మే	వృ	మి
		గు	రా
శ	వారఫలం		కు శు
చం	మహేష్		బు
కే			ర

స్త్రీలకు— ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో భేదాభిప్రాయాలు రావచ్చును. నూతన విషయాలను తెల్సుకొంటారు.

18వ తేదీ మంచిది కాదు. మిగిలినవి మంచివి.

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష.)

ఈ వారం అప్పుడప్పుడు కొద్ది చికాకులు కల్గినా మొత్తం మీద బాగానే ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో కార్య సాధన కోసం మీకు అంతగా ఇష్టం కాని వ్యక్తులతో సన్నిహితంగా వ్యవహరించవలసి వస్తుంది. వ్యాపారంలో ఆర్థికంగా ఒత్తిడి వచ్చినా, సమయానికి కొంత మంది మిత్రుల తోడ్పాటు లభించగల సూచనలు ఉన్నాయి. ఉద్యోగంలో మీ పరిస్థితి ఇదివరకటి కంటే సంతృప్తికరంగా ఉంటుంది. వృత్తి రీత్యా ప్రయోజనం గల ప్రయాణాలు చేస్తారు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. సజ్జన సహవాసం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం గతవారంలో కంటే బాగా ఉంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి. సాంఘిక కార్యక్రమాల్లో మార్పులు వస్తాయి.

19, 20, 21 తేదీలు మంచివి కావు. మిగిలినవి మంచివి.

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఆర్థికంగా ఈ వారం బాగా ఉంటుంది కాని వారాంతంలో ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వృత్తి వ్యాపారాల్లో మీరు ఘనవిజయాల్ని యేమీ సాధించలేక పోవచ్చును కాని అన్ని వ్యవహారాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. మీరు స్వంతంగా చేసే వ్యాపారాల కంటే భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తి ఉద్యోగాల్లో మీ స్వంత పనుల్లో కంటె ఇతరుల వ్యవహారాల్లో యెక్కువ శ్రమ పొందవలసి వస్తుంది. శుభ మూలంగా ధన వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది కాని కొంచెం బలహీనత కన్పించవచ్చును. కుటుంబంలో కార్యభారం పెరుగుతుంది.

19, 20, 24 తేదీలు మంచివి. మిగిలినవి మంచివి కావు.

కన్య :

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

ఈ వారం వృత్తి వ్యాపారాల్లో [illegible]

సూచన

నూతన వ్యవహారాలు ప్రారంభించడానికి, ముఖ్యమైన నిర్ణయాలు చేయడానికి మంచివి అని వ్రాసిన తేదీలు అనుకూలంగా ఉంటాయి. మంచివి కాని తేదీల్లో అనుకూలమైన సంఘటనలు జరగడానికి అవకాశం ఉంది. కాబట్టి జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

ఉన్నా కొన్ని వ్యవహారాల్లో మీరు అనవసరమైన వ్యయ ప్రయాసలకు గురి కావడం వలన మొత్తం మీద అంత సంతృప్తికరంగా కనిపించదు. దీర్ఘకాలానికి ఫలితాన్ని ఇచ్చే వ్యాపారాల్లో కొంత మంది ప్రముఖ వ్యక్తులతోడ్పాటు లభించవచ్చును. వ్యాపారంలో పెట్టుబడి చాలని కారణం వలన లాభం వచ్చే వ్యవహారాలను కూడా కొన్నింటిని వదలివేయవస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు వారాంతంలో లాభించవచ్చును. ఉద్యోగం సామాన్యంగా ఉంటుంది. ఉష్ణ మూలంగా కించిదనారోగ్యం చేయవచ్చును.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. శుభ మూలంగా వ్యయం జరుగుతుంది.

18, 22, 23 తేదీలు మంచివి. మిగిలినవి మంచివి కావు.

తుల :

(చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ, 1,2,3 పా.)

వృత్తి వ్యాపారాల్లో కొత్త ఆలోచనలు చేస్తారు. కొత్త వారితో పరిచయం లభిస్తుంది. మీ ఆలోచనలు అమలు జరపడానికి ప్రస్తుతం ఆర్థికంగా ఆటంకాలు రావచ్చును కాని ముందు ఈ ఆలోచనల వల్ల తగిన ప్రయోజనాన్ని పొందగలరు. అధికారుల వలన జరుగ వలసిన పనులు కొంచెం శ్రమ మీద నెరవేరి లాభం కలుగుతుంది. వృత్తిలో మీ కార్యక్రమాలకు ఆకస్మికంగా మార్పులు రావచ్చును. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. కోర్టు వ్యవహారాల్లో కలిగే నూతన పరిణామాల వల్ల మీకు అనుకూలత కలుగుతుంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది.


స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయ తగదు. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి.

19, 20, 24 తేదీలు మంచివి. 21, 22, 23 తేదీలు మంచివి కావు.

వృశ్చికం :

(విశాఖ 4—వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారం అన్నివిధాలా అనుకూలంగా ఉంటుంది. మీరు ఇంతవరకు వృత్తి వ్యాపారాల్లో చేస్తున్న ప్రయత్నాలు ఫలించగల సూచనలు ఉన్నాయి. వ్యాపారంలో ఆకస్మిక ధన లాభం కలగవచ్చును. మీ ఆలోచనలు మీకే కాకుండా మీ స్నేహితులకు కూడా తోడ్పడగలవు. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో మీకు విశిష్ట ప్రాబల్యం గల వ్యక్తుల అండదండలు లభిస్తాయి. [illegible] అనుకూలమైన కాలాన్ని [illegible]



వారఫలం

మీకు నష్టపడితో స్వర్థం చేసికొని ప్రమాదం ఉంది. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది.

స్త్రీలకు— సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. శుభకార్యాల విషయంలో అనుకూలత ఉంటుంది. అలంకార వస్తువులు కొంటారు.

22, 23 తేదీలు మంచివి. 24వ తేదీ మంచిది కాదు.

ధనుస్సు :

(మూలం, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈ వారం వృత్తి, వ్యాపారాల్లో గౌరవం పలుకుబడి బాగా ఉంటాయి కాని ఆర్థికంగా అంత సంతృప్తి కరంగా ఉండక పోవచ్చును. మీరు ఇదివరకు జరిపిన వ్యవహారాల వల్ల ఇప్పుడు ఆర్థికంగా ఇబ్బంది వస్తుంది. వ్యాపారంలో కనిపించే నూతన అవకాశాలు ఫలించే సూచనలు లేవు. వృత్తిలో మాత్రం శ్రమకు తగిన ప్రయోజనం ఉంటుంది. ఉద్యోగంలో మీ పరిస్థితి యథాతథంగా ఉంటుంది. కొంత మంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నం చేస్తారు. సాధ్యమైనంత వరకు అన్ని వ్యవహారాలు స్వయంగా చూడడం మంచిది.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. సాంఘిక వ్యవహారాల్లో బాధ్యత పెరుగుతుంది. అధిక వ్యయం జరుగుతుంది.

18, 24 తేదీలు మంచివి. మిగిలినవి సాధారణం.

మకరం :

(ఉత్త 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.)

ఈ వారం సామాన్యంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాల్లో చెప్పుకోదగిన మార్పులు రావు గాని మీరు చాలా కాలం నుంచి ప్రయత్నం చేస్తున్న వ్యవహారాల్లో చెప్పుకోదగిన మార్పులు రావుగాని మీరు చాలా కాలం నుంచి ప్రయత్నం చేస్తున్న వ్యవహారాల్లో అనుకూల పరిణామాలు రావచ్చును. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారం కంటే స్వంతంగా చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిలో క్రమాభివృద్ధిని సాధిస్తారు. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగల సూచనలు ఉన్నాయి. ఉద్యోగంలో మీకు అనుకూలంగా చిన్నచిన్న మార్పులు రావచ్చును. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయతగదు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో శ్రమ మీద విజయాన్ని సాధిస్తారు. అనుకూల వార్తలు వింటారు.

18, 19, 20 తేదీలు మంచివి. మిగిలినవి సాధారణం.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భా. 1, 2, 3)

ఈ వారం చిత్రంగా ఉంటుంది. పరిస్థితుల ప్రభావం వల్ల మీకు అనుకూలంగా ఉన్న వారికి ప్రతికూలంగాను, వ్యతిరేకులకు సన్నిహితంగాను వ్యవహరించవలసి వస్తుంది. మీరు ఇది వరకు ప్రయత్నం చేసిన వ్యవహారాలు ఇప్పుడు ఫలోన్ముఖం కావచ్చును. కాని మీరు వాటివల్ల ఆశించినంతగా ప్రయోజనాన్ని పొందలేరు. వృత్తిలో ఆదాయం ఎంతో ఆందోళన అధికంగా ఉంటుంది. భిన్నాభిప్రాయాలు గల బంధువుల సందర్శనా ఒక దారికి తీసికొని రాగలరు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. వైజ్ఞానిక రంగంలో మీ బుద్ధి చురుకుగా పని చేస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగానే ఉంటాయి. సాంఘిక కార్యక్రమాల్లో ప్రతికూలత యేర్పడుతుంది. మాట పట్టింపు రావచ్చును.

18వ తేదీ మంచిది కాదు. మిగిలినవి మంచివి.

మీనం :

(పూ. భాద్ర, 4 పా, ఉ. రేవతి.)

ఈ వారం కూడా విశేషమైన ఫలితాన్ని ఆశించడానికి అవకాశం లేదు. వృత్తి వ్యాపారాల్లో శ్రమ పెరిగినా తగిన ఫలితం సాధించడానికి అవకాశం ఉంది. భాగ్యస్థితి బాగా ఉన్న వేసే వ్యాపారాల్లో ముమ్మరంగా రాణించుటకు కావలసిన యేర్పాట్లు జరుగుతాయి. వ్యాపారంలో పోటీవారి వల్ల గౌరవాన్ని పొందుతారు. వృత్తి రీత్యా ప్రయాణం చేస్తారు. ఉద్యోగంలో ఉన్న వ్యతిరేకత చాల వరకు తొలగిపోతుంది. మీ అభిప్రాయాలు అధికారుల దృష్టికి ఆకర్షిస్తాయి. వారం మధ్యలో స్వల్ప అనారోగ్యం కలుగవచ్చును.

స్త్రీలకు— ఆరోగ్యం బాగానే ఉంటుంది. సంతానానికి అనారోగ్యం చేయవచ్చును. బంధువులు సహాయం చేస్తారు.

19, 20, 21 తేదీలు మంచివి కావు. మిగిలినవి మంచివి. ★

జన్మదినఫలం

సెప్టెంబరు-18

ఈ సంవత్సరం అన్ని విధాలా అనుకూలంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో మీరు ఇంత వరకు చేస్తున్న ఆలోచనలు ఫలించి భవిష్యదభివృద్ధికి సరియైన మార్గం యేర్పడుతుంది. మీ ప్రయత్నం లేకుండానే కొంత డబ్బు చేతికి రావడం వలన వ్యాపారంలో అన్ని వ్యవహారాలూ చురుకుగా సాగుతాయి. మిత్రుల బలవంతంవలన కొన్ని నూతన వ్యాపారాలు చేస్తారు గాని అవి విశేషమైన ఫలితాన్ని ఇవ్వక పోవచ్చును. ఉద్యోగం కూడా బాగానే ఉంటుంది. మీరు ఇంత వరకు ఆశిస్తున్న మార్పులు కార్యరూపం ధరించగల సూచనలు ఉన్నాయి. స్థిరాస్తి వ్యవహారాల్లో ఉన్న చిక్కులు తొలగిపోతాయి. ఆరోగ్యం సంతృప్తి కరంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో మార్పులు రావు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతి పక్షాలు బలపడతాయి. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు.

సెప్టెంబరు-19

ఈ సంవత్సరం కొన్ని వ్యవహారాల్లో ఒడిదుడుకులు వచ్చేటట్లు కన్పిస్తాయిగాని మీ వాక్చక్యం వల్ల వాటి నుంచి తప్పించుకోవడమే కాకుండా తగినంత అభివృద్ధిని సాధించ గలరు. వృత్తి వ్యాపారాల్లో గత సంవత్సరం యేర్పడిన అనిశ్చిత పరిస్థితి తొలగి పోతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభించగల సూచనలు ఉన్నాయి. మీరు ఇది వరకు ప్రారంభించిన వ్యవహారాల్లో ఆర్థికంగా ఒత్తిడి రావచ్చును. వృత్తి ఉద్యోగాలు బాగానే ఉంటాయి. కోర్టు వ్యవహారాల్లో ఇంత వరకుగల వ్యతిరేకత చాలా వరకు తగ్గి అనుకూలత యేర్పడ వచ్చును. ఆరోగ్యం బాగా ఉన్నా మానసికంగా విశ్రాంతి ఉండదు. కుటుంబ వ్యవహారాలు కొంచెం శ్రమమీద నెరవేరతాయి. సాంఘిక కార్యక్రమాలు అంత ప్రోత్సాహకరంగా ఉండవు. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు.

సెప్టెంబరు-20

ఈ సంవత్సరం ప్రారంభంలో అన్ని వ్యవహారాలు చురుకుగా సాగి ఆదాయం పెరగగల సూచనలు ఉన్నాయి. కాని సంవత్సరాంతంలో మాత్రం అంత అనుకూలమైన పరిస్థితిని ఆశించడానికి అవకాశం లేదు. వృత్తి వ్యాపారాల్లో శ్రమకు తగిన ప్రయోజనం ఉంటుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు సామాన్యంగా ఉంటాయి. అధికారుల వలన జరుగ వలసిన పనులు కొంచెం శ్రమ మీద నెరవేరతాయి. వృత్తిలో దూర ప్రయాణం చేయవలసిన అవసరం యేర్పడ వచ్చును. ఉద్యోగంలో మీ అభిప్రాయాలను అమలు జరపడానికి అవకాశం లభిస్తుంది. సంవత్సరం మధ్యలో వ్యాపారంలో పెట్టుబడి వలన ఇబ్బంది రావచ్చును. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కాని శరీర శ్రమతో కూడిన కార్యక్రమాలు పనికి రావు. బంధువుల వ్యవహారాల్లో ప్రయాణ కలుగుతుంది. పుణ్యకార్యాలు తీర్థయాత్రలు చేస్తారు. విద్యార్థులు కొంచెం శ్రమ మీద కృతార్థులు కాగలరు.

సెప్టెంబరు-21

జీవితంలో ముఖ్యమైన సంవత్సరాల్లో ఇది ఒకటి. ఈ సంవత్సరం మీద జరిగే వ్యవహారాల ప్రభావం రాబోయే సంవత్సరాల మీద కూడా ఉంటుంది. కాబట్టి అన్ని వ్యవహారాల్లోను చాలా జాగ్రత్తగా ప్రవర్తించడం అవసరం. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఇంత వరకు కొన్ని వ్యవహారాల్లో యేర్పడి ఉన్న చిక్కులు తొలగి పోవడం వలన కొంత డబ్బు మీకు అందగల సూచనలు ఉన్నాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు కూడా బాగా ఉంటాయి. ఉద్యోగంలో ఉన్నత స్థానం లభించ వచ్చును. అనవసరమైన వ్యవహారాల్లో చిక్కుకుని ఇటువంటి అమూల్యమైన సమయాన్ని వ్యర్థం చేసికొనే ప్రమాదం ఉంది. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. కుటుంబవ్యవహారాలు నిరాటంకంగా నెరవేరతాయి. రాజకీయాల్లో అనుకూల పరిణామాలు వస్తాయి. విద్యార్థులకు క్షేమ లాభ సూచనలు ఉన్నాయి.

సెప్టెంబరు-22

అన్ని వ్యవహారాలు మీరు అనుకొన్నట్లుగా జరుగక పోవచ్చును గాని మొత్తం మీద నష్టం వచ్చే సూచనలు లేవు. వృత్తి వ్యాపారాల్లో మిత్రుల సహాయం వలన కొంత అభివృద్ధిని సాధించ గలరు. దీర్ఘ కాలానికి ఫలితాన్ని ఇచ్చే భారీ ప్రయత్నాల విషయంలో తొందరపాటు తగదు. వ్యాపారం ఒడుదుడుకులు లేకుండా జరిగిపోయి ఆదాయం స్వల్పంగా పెరుగుతుంది. వృత్తిలో సాటి వారితో పోటీ తీవ్రంగా ఉన్నా మీ కార్యక్రమాలకు ఆటంకం రాదు. ఉద్యోగ పరిస్థితి అనుకూలంగానే ఉంటుంది. కాని యేదో ఒక కారణంగాచేత ఆందోళన కలగ వచ్చును. స్థిరాస్థి వ్యవహారాలు మాత్రం ఇంకా అనుకూలంగా ఉండవు. ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు కూడా బాగానే ఉంటాయి. సాంఘిక వ్యవహారాల్లో ప్రయోజనం కల పరిచయాలు యేర్పడతాయి. ప్రేమ వ్యవహారాలు అంత బాగా ఉండవు. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

సెప్టెంబరు-23

ఈ సంవత్సరం వ్యాపారికంగా బాగా ఉన్నా మానసికంగా అంత బాగా ఉండక పోవచ్చును. వృత్తి వ్యాపారాల్లో మీరు వూహించని సంఘటనలు జరగటం వలన మీరు పొంద వలసిన లాభాన్ని పొందలేక పోతారు. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఏదో ఒక విధంగా డబ్బు యెప్పుడూ చేతిలో ఉండడం వలన వ్యవహారాల్లో ఇబ్బంది కన్పించదు. వ్యాపారంలో వస్తువులు గాని ముఖ్యమైన కాగితాలు కాని పోయే ప్రమాదం ఉంది. వృత్తి ఉద్యోగాల్లో మీ పరిస్థితి యథాతథంగా ఉంటుంది గాని సాటి వారిలో హోదా పెరుగుతుంది. రాబోయే సప యాన్ని నమ్మి యే వ్యవహారం ప్రారంభించడం మంచిది కాదు. ఆరోగ్యం అంత బాగా ఉండదు. సంవత్సరం మధ్యలో అనారోగ్య సూచనలు ఉన్నాయి. కుటుంబ వ్యవహారాల్లో అభిప్రాయభేదాలు వస్తాయి. దూర ప్రయాణాలు వాయిదా పడతాయి. విద్యార్థులు మొదట నుంచి శ్రద్ధగా చదవడం మంచిది.

సెప్టెంబరు-24

ఈ సంవత్సరం గడిచిన కొద్ది సంవత్సరాల కంటే బాగా ఉంటుంది. మీరు గత సంవత్సరం ప్రయత్నించి సాధ్యంకావనుకొన్న వ్యవహారాలు కూడా ఈ సంవత్సరం మధ్యలో సాధ్యంకాగలవు. వృత్తి వ్యాపారాల్లో ఇంతవరకు మీపట్ల తటస్థంగా ఉండేవారుకూడా మీ అభిప్రాయాలను గౌరవిస్తారు. వ్యాపారంలో ఆదాయమే కాకుండా అంతస్థుకూడా పెరుగుతుంది. అన్ని వ్యవహారాల్లోను ధైర్యంగా ముందుకు వెళ్ళవలసిన సమయం. వృత్తిలో నూతన మార్గాలద్వారా ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో అనుకూలమైన స్థానమునకు మార్చబడవచ్చును. సాహసముతో కూడిన వ్యవహారాలుకూడా స్వల్పంగా లాభించవచ్చును, ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. సోదరి సోదరులకు సకాలంలో సహాయం చేస్తారు. సాహిత్య కళారంగాల్లో మీ కృషి పరిగణించబడుతుంది. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు. ☆

మహాబాబు

రంజన్



ఈ పేరు చూసి ఇది సినిమా కథని గాని ఇంచుమించు అదే తరహా కథనిగానీ అనుకుంటే మీరు పూర్తిగా పొరబడ్డారన్నమాటే!


ఇదలాంటి కథ కానే కాదు. నూటికి నూరు పాళ్లు స్వతంత్రంగా రాసిన కొత్త బాణీ కథ.

ఇందులోని కథానాయకుడి పేరు 'బాబు' అతను మా అందరికీ చాలా చాలా కావలసిన మిత్రుడు. అందుకే మా బాబు మీద ఈ కథ రాస్తున్నాను. అతను చదివినా ఏమనుకోడనే నమ్మకం చేతనే నా ఈ సాహసం!

అతని పేరు అనిపించినంత చిన్నది కాదు, హాజరు పట్టీలో పూర్తిగా రాయడం చేత నాలుగు వరుసలు నిండిపోయింది. అతని పేరు. మాదిరెడ్డి పేర వెంకట సత్య కుసుమ హరనాథ ...... (ఇంకేవేవో పేర్లుండాలి కొండవీటి బావులకు ప్రత్యేకంగా ఉపయోగించ దగినంత పొడుగు గొలుసు లింకుల్లా!) .... చివర్న 'బాబు' కనుక ఎం. వి. వి. ఎస్. కె. హెచ్. . . . .బాబు అని సంక్షిప్తమైనంత పొట్టి చేశారు. మా బాబుక్కూడా ఇదే కాస్త అనుకూలంగా వున్నట్టుంది. ఇది వరకు ఎవరైనా పేరడిగినప్పుడు పూర్తి పేరు చెప్పలేక మధ్యలో తడుముకునేవాడు. ఇప్పుడా చిక్కు లేదు. అక్కడో అక్షరం ఇక్కడో అక్షరం వదిలేసినా ఆట్టే ప్రమాదం లేదు.!)

మొత్తం మీద అతని పేరు ఇంగ్లీషు రాస్తే దాదాపు ఇంగ్లీషు అక్షర మాల అంతా రావడం వల్ల, అంతా కలిసి ఓ శుభోదయాన 'ఎట్సెట్రా బాబు' అని నామకరణం చేశాము. మొట్టమొదట హాజరు తీసుకునేటప్పుడు మా మేష్టారొకాయన నాలుగు వరుసల్లో వున్న ఇతని పేరును చూడగానే అదిరిపడి — ''ఎవరు 'ఎట్సెట్రా — ఎట్సెట్రా' బాబు? నాకు దర్శన భాగ్యం కలగనిస్తారా?'' అని అడిగాడు. వెంటనే బాబు ''నేనండి!'' అంటూ లేచి నిలబడ్డాడు. ధీమాగా! అందరూ గొల్లు మన్నారు. మా మేష్టరు కూడా ఇతని రూపం, కంఠం గట్రా చూసి మురిసి పోయాడు. దానికి అతడి మొహం కవళికలే నిదర్శనం.

మీ చర్మానికి తగినది



నివియా

ఇదే మీ చర్మానికి కావలసినది

నివియా క్రీమ్‌లో "యుసెరైట్" — అద్వితీయమైన, సహజ ప్రకృతి పదార్థము వంటిది ఉన్నది. రోజూ స్నానం వల్లను, ఎండ, వాన, గాలిలో తిరుగుతుండుట వల్లను గోల్పోవునట్టి మీ చర్మమందలి చమురులను అది సమకూర్చుతుంది. నివియా మీ చర్మాన్ని మృదువుగాను, యౌవనయుతమైన ఆరోగ్య వంతంగాను వుంచుతుంది. మీ చర్మానికి సరిపడగినది. నివియా — ఇప్పుడే!

నివియా — విశ్వోపయుక్తమైన క్రీమ్.

S&N



ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు: జె. ఎల్. మారిసన్, సన్ & జోన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్,
పోస్టు బాక్సు నెం. 1746, బొంబాయి-1

మా బాబు

బాబును మంచి చేసుకోవాలంటే మంచి చిట్కాలున్నాయి. — కావాలంటే చెప్తాను చదవండి!

లాటరీ టిక్కెట్లు కొనడమంటే చాలా సరదా బాబుకు. నెలకో అయిదు టిక్కెట్లన్నా కొంటూంటాడు. టిక్కెట్లు తీసుకొని రూముకు రాగానే ఇక తనకు ప్రైజొస్తే (గిస్తే) తను చేయవలసిన ఖర్చంతా చెబుతాడు.

" లక్ష రూపాయలు వస్తే, పదివేలు మా పెద్దక్కకి, 10 వేలు మా రెండో అక్కయ్యకు, పది వేలు మా మూడో అక్కకి, పది వేలు మా మొదటి చెల్లెలికి, పది వేలు మా రెండో చెల్లెలికి., పది వేలు మా అమ్మకి, పదివేలు మా నాన్నకి, పది వేలు మా తమ్ముడికీ.," అంటాడు.

'ఇక నీకు మిగిలేదేమిటి చిన్న ?!' అన్నాడు మురళీ ఒకరోజు.

" మిగలకేం ? ఇరవై వేలు మిగుల్తుంది!"

" నాకే మిస్తావు బాబూ మరి!"

" ఓ వెయ్యి రూపాయలిస్తాలే!"

" నాకూ ?" అడిగాడు కుమార్.

" నీకూ ఓ వెయ్యి!"

" నాకూ" అన్నాడు ప్రతాప్.

" ఏడు వందల ఏభై!"

" నాకూ!" అన్నా నేను.

" బాబోయ్! అందరికీ ఇచ్చేస్తే ఇంక నాకేమిటి? నీ కివ్వను!"

" ఇంత పక్షపాత మేమిటి బాబూ. అందరికీ ఇచ్చి నాకు లేకుండానా? నేనొక్కణ్ణేగా మిగిలింది!' అన్నా.

" సరే!.... ఓ రిస్టు వాచీ!"

" గుడ్! కానీ టిటోని కావాలి బిల్ తో సహా!"

" బాప్ రే!........ సర్లే!"

మేమంతా అతని అమాయకత్వానికి నవ్వుకున్నాం. నిజంగా చేతికి వచ్చి ఇచ్చే వాడిలాగే అనుభవిస్తున్నాడు. పాపం! అనుకున్నాం. నిజంగా వస్తే — బాప్ రే ఇంకేమున్నా వుందీ! ఒక్క పైసా ముట్టనివ్వడు.

మా మీద ఎప్పుడన్నా అతనికి కోపం వచ్చినప్పుడు — " బాబూ, నువ్ లాటరీ టికెట్ కొన్నావా ఈ నెల?" అని అడుగుతాం.

" ఈసారన్నా తగుల్తుందంటావా ?" అంటాడు.

"ఓ. యస్ ష్యూర్!"

"నీ కెట్లా తెలుసు" అంటూ చుబుకం పట్టుకుని అడుగుతాడు.

" మనసులో అలా అనిపిస్తోంది బాబూ!"

" థాంక్స్! .... నీ కింకో రెండువందలెక్కువిస్తా ఈసారి తగిలితే!" అంటాడు.

ఒకనాడు చిత్రాతి చిత్రమైన విషయం ఒకటి జరిగింది.

బాబు ఒకనాడు 'దేవదాసు పక్కీలో' రూముకు వచ్చాడు. రాగానే జుట్టు పీక్కుంటూ మంచం మీద కూలబడి పోయాడు. మేమంతా ఆశ్చర్యపోయాం! ఏమైనా ఒంట్లో సుస్తీ చేసిందా అనుకున్నాం. చెయ్యి పట్టుకు చూస్తే మామూలుగానే వుంది.

" ఏమిటి బాబూ ఈ అవతారం!"

" ...."

" బాబూ!"

" [illegible]! ..... హృదయ వేదన!" తగ్గు స్వరంలో అన్నాడు.

ఆశ్చర్యపోయాం. అంతటి చిక్కు ఏమిటొచ్చిందా అని. నిజానికది అర్థం కాలేదు మాకు.

" ఏమిటి బాబూ — జరిగిన సంగతేదో చెప్పు!"

కాస్సేపు ఆగి — " మన కాలేజీలో నుంచి వెనకదారి లేదూ ? ..... వుంది కదూ ? .. ఇవాళ ఆ దారిన వద్దామనుకుంటూ బయల్దేరాను. అంతలో ...." ఆపేశాడు. సిగ్గుపడుతున్న పెళ్ళికొడుకులా వున్నాడాక్షణాన. నమ్మండి, నమ్మకపోండి! ఆకళ వచ్చేసిందా మొహాన.

" ఏమయింది బాబూ!" ఉత్కంఠతో అందరూ ప్రశ్నించారు.

" అంతలో ..... ఒక మెరుపు ...... మెరుపు ... మెరుపు ..... మెరుపు..........."

" మెరుపేమిటి ? .... తొందరగా అఘోరించు!'

" .... కాదు .... మెరుపు లాంటి పిల్ల!"

అర్థమైంది అందరికీ బాబుకు పట్టిన జబ్బేమిటో. ప్రేమ జ్వరం! .... అయినా బాబుకు ప్రేమేమిటి ? అనుకుని ఊరుకున్నాం.

కానీ మేమనుకున్నంత తేలిగ్గా లేదు వ్యవహారం. రోజూ కాలేజీకి రావడానికి బాబు మనస్సంగీకరించడం

యువకుడు : దయచేసి మీ టెలిఫోన్ నెంబరు కొంచెం యిస్తారూ! అవసరమైనప్పుడు ఫోన్లో మాట్లాడుకోవచ్చు!

యువతి : డైరెక్టరీలో ఉంది!

యువకుడు : మంచిది! మరి మీ పేరో ?

యువతి : అదీ అందులోనే ఉంటుంది చూడండి!

—మాధవ్

లేదు. లైబ్రరీకి వెళ్ళి ఏవేవో ప్రేమ పురాణాలు తీసుకొచ్చి ముందు పడేసుకొని కూర్చుంటున్నాడు.

వ్యవహారం ముదర బోతుందని తెలిసి బలవంతాన మేము కాలేజీకి లాక్కెళ్తే, కాలేజీ వెనక దారి గుండా (ఎంతో ఆశతో) మళ్ళీ రూముకు వెళ్ళిపోయేవాడు.

మళ్ళీ రెండు మూడుసార్లు కనిపించినట్టు చెప్పాడు.

ఒకరోజు సాయంత్రం నేనూ, బాబూ, మురళీ కలిసి సినిమాకు పోతూండగా దార్లో విశ్వేశ్వర్రావనే ఒక ప్రఖ్యాత రచయిత సైకిలు మీద వెళ్తూ మమ్మల్ని చూసి దిగాడు. మాతో సినిమాకు రమ్మన్నాం. సరేనని మాతోటి సైకిల్ తోసుకుంటూ వస్తున్నాడు.

అంతలో బాబు — " అదుగో — అదుగో —" అని అరిచాడు.

ఏమ్మొంచు కొచ్చిందో అని అటు చూశాం. ఒక అమ్మాయి పోతూ వుంది. కొస్త అర్థమైంది. కానీ " ఏమిటి ?" అని అడిగాను.

" ఆ అమ్మాయే! ఆ అమ్మాయే!"

" విశ్వేశ్వర్రావు గారూ! ఒకసారి సైకిల్ ఇస్తారా!" అని అడిగి తీసుకున్నా. ముందు బాబును కూర్చో పెట్టుకుని గబగబా ముందుకు పోనిచ్చాను. మధ్య దార్లో ఒక కానిస్టేబుల్ కనిపించి సైకిలాపమన్నాడు.

" డీయస్పీ గారి మేనల్లుళ్ళీ! అర్జంటు పనుంది!" అంటూ పోనిచ్చాను. అతను నాకో సెల్యూట్ కూడా పడెయ్యడం గమనించి ఆశ్చర్యపోయాను.

ముందుకు వెళ్ళి దిగాం.

" ఈ అమ్మాయేనా ? ...... కానట్టుంది రంజన్!" అన్నాడు తల గోక్కుంటూ బాబు.

నా తల మీద ఠాప్ మని మొట్టినట్టయింది. ఏ పిల్లనో కూడా తెలీకుండా ఇంత ఘాటుగా ప్రేమించాడన్నమాట!

" ఈ అమ్మాయి కాదనుకుంటా!" నసిగాడు బాబు.

"అది కూడా నిశ్చయంగా చెప్పలేవన్న మాట! .. ఏం ప్రేమయ్యా నీది ?" —నవ్వూ ఏడుపూ కూడా వచ్చాయి నాకు.

అంతలో మురళీ, విశ్వేశ్వర్రావు కూడా వచ్చారు.

" ఏమయింది ?" అన్నాడు మురళీ.

" ఈ అమ్మాయి కాదులా వుంది! — అంటున్నాడు మానవుడు!" అన్నా కోపంగా.

అందరూ కలిసి ఏడిపించడంతో కాస్త సిగ్గుపడి ఈ పాడు ప్రేమ మానుకున్నాడు.

మా కోర్సయిపోయింది.

ఎవరి ఊళ్ళకి వాళ్ళెళ్ళాం.

ఒకనాడు బాబు దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది నాకు. తనకు పెళ్ళి నిశ్చయమైందనీ తప్పకుండా రావాలనీ రాశాడు. కానీ ఇంట్లో ఇబ్బందుల వల్ల నేను వెళ్ళలేకపోయాను. మిగతా అందరూ వెళ్ళారట. మురళీ జాబు రాశాడు— "బాబు ఆనాడు అంత అంత ఘాటుగా ప్రేమించిన అమ్మాయే ఈనాడు పెళ్ళి కూతురు!" అని " ఏం, తను చెప్పాడా ? .. అయితే నమ్మడానికి వీల్లేదు. ఎవర్ని చూసి ఎవరను కున్నాడో ఏమో!" అని జవాబు రాశాను.

మా పరీక్షా ఫలితాల కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్న నాకు బాబు దగ్గర్నుంచి ఒక రిజిస్టర్డ్ పార్సెల్ వచ్చింది. ఏమిటా అని ఆశ్చర్యంగా విప్పి చూశాను.

'టిటోని' రిస్ట్ వాచ్! దాని బిల్లు!!

ఎంతో సంతోషంతో వుత్తరం తీశాను.

డియర్ రంజన్,

నాకు లాటరీలో ఇన్నాళ్ళకు లక్ష రూపాయలు వచ్చాయి. అందరి వాటాలూ పంపేశాను. నీకు టిటోని గనుక దొరకడం ఆలస్యమైంది. క్షమించు!

మా ఆవిడ ఎంతో మంచిది సుమీ! నువ్వు నమ్మితే నమ్ము లేకపోతే లేదు! ఆనాడు నేను ఈవిడనే అంతగా ప్రేమించింది. అదృష్టవశాత్తు యాదృచ్ఛికంగా ఈ పిల్లనే స్థిరపరిచారు నాకు!

నాకు ఇన్నాళ్ళ పరీక్షలు రాశాననే ధ్యాసేలేదు అసలు మర్చిపోయాననుకో.


ఇక వుంటా — ఉత్తరం రాయి. —

నూజివీడు,
14—8—64.


నీ
'ఆల్ఫాబెట్' బాబు.

" నిజంగా మాట తప్పనివాడు మా బాబు!" అనుకున్నాను చివరికి!





'వివాహబంధం'లో భానుమతి.



ముప్పాళ్ల రంగనాయకమ్మ

జరిగిన కథ

మధు, స్నేహితురాలు శారదకు తన బాల్య గాథను చెప్పగా, ఆమె దాన్నంతా నవలగా చిత్రిక రిస్తుంది ... చిన్ననాటనే తల్లిని కోల్పోయిన మధు, తండ్రికి కూడా దూరమవుతాడు. తాతగారింట్లోనే అన్నయ్య మూర్తి, చెల్లెలితోను వుంటూవుండగా, జమీందారుగారి ఇరువురు కూతుళ్ళ స్నేహం లభిస్తుంది. తాతగారి మరణంతో మధు తాతగారి సొంత వూరు చేర్తాడు. అక్కడ పరిస్థితులు మధుకు బాధాకరంగా ఉంటాయి. జానకిభర్త మనసు మారినందుకు అంతా సంతోషిస్తారు. మామయ్యకు ఇష్టంలేకపోయినా, మధు స్కూల్లో చేరతాడు. మాస్టారు మధు ప్రతిభను చూసి సంతోషిస్తాడు. విశ్వనాథం మధును సతాయించటాన్ని సుందరమ్మగారు ప్రతిఘటిస్తుంది. అంతేకాదు, మధుపట్ల నానాటికి విశ్వనాథానికి ద్వేషం పెరిగిపోవటం, సుందరమ్మగారికి బాధాకరంగా పరిణమిస్తుంది. తోటలో జరిగిన గొడవలకు మధు బాధ్యుడవుతాడు. తమ్ముడయిన్ని తెలిసికొన్న విశ్వనాథం మధును రక్తం కారేటట్లు కొడతాడు. దగ్గరి బంధువైన డాక్టర్ కేశవరావు పరిచయం మధులో కొత్త ఉత్సాహాన్ని కల్పిస్తుంది. ఉద్యోగంలో చేరిన సూర్యానికి ఆ ఇంటినుంచి విడిపోవటం తప్పనిసరి అవుతుంది. అనతికాలానికే సూర్యం గృహస్థు అవుతాడు. ఇందిర అతనికి తగిన భార్య. మధుకు ఇందిర వాత్సల్యం లభిస్తుంది. పై చదువులకు పట్నం వెళ్ళిన మధు పరీక్షలు వ్రాసి ఇంటికి వస్తాడు. అతనిలో ఏదో వెలితి వుందని ఇందిర గ్రహిస్తుంది. కాలేజీలో ఉద్యోగం చేయాలని చేరానికి తక్కగా, ఒక సంవత్సరం తన పరీక్ష ఆపారన్న వృత్తాన్ని విశ్వనాథం వింటినందుకు మధు కోపోద్రిక్తుడై, ఆయన్ని తీవ్రంగా మందలిస్తాడు. జమీందారిణిగారింట్లో పూర్వ సుశీల పరిస్థితి మెరుగవుతుంది. ఇందిర అన్న భాస్కరానికి, సుశీలకు వివాహం జరుగుతుంది. సుధను మధు కిచ్చి పెళ్లిచేయటానికి విశ్వనాథం నిరాకరించటంతో ఆ రెండు కుటుంబాల మధ్యనున్న అగాధం పెద్దవుతుంది. రచయిత్రి శారద, మధు మోహన్‌లు సన్నిహితులవుతారు. రాజశేఖరాన్ని పెళ్లి చేసికొన్న సుధకు అసంతృప్తే మిగులుతుంది. ఒకనాడు సుధ, మధుతో మనస్సువిప్పి చెప్ప కొంటుంది.

20

"బావా! నీతో ఎన్నడూ నేను మనసిచ్చి మాట్లాడలేదు. ఈ కాస్సేపూ మంచి చెడ్డలూ కట్టిపెట్టి అడ్డు పెట్టకు. నీకు ఎన్నో విషయాలు చెప్పాలని ఆరాట పడుతున్నాను. నన్ను గురించి చీదంగా భావించక వినగలవా ?"

"ఎంతమాట సుధా! ఎందుకలా బాధపడతావు?"

"చిన్నతనం నుంచీ నా మనస్సులో నీకు స్థానం లేక పోలేదు. కాని నీ రూపం ఎక్కడో అట్టడుక్కి వెళ్లి పోయింది. దాన్ని వెతికి తియ్యటానికి నేనెప్పుడూ ప్రయత్నించలేదు. నాకు తగిన దోహదం కూడా లభించలేదు. ఇంట్లో వాళ్లందరి ప్రవర్తనా నీకు వ్యతిరేకంగా వుండటంతో నువ్వంటే నాకొక అభిప్రాయమే ఏర్పడలేదు. నీ గురించి అనురాగంగా వుండాలని చెప్పే నాయకుల్ని నేను లెక్క చెయ్య లేదు. చిన్నతనాన నేను మంచి చెడ్డలు గ్రహించుకోలేక పోయినా పెద్దవాళ్ళు కూడా బాధ్యతా రహితంగా ప్రవర్తించి నా బతుకు నాశనం చేశారు. నన్ను వాళ్ళు ప్రేమతోనే పెంచారని అనుకో మంటావా నువ్వు ?"

"నీ అభిప్రాయాలు సరి అయినవి కావు సుధా! నీకు బాగా చదువు చెప్పించి అభివృద్ధిలోకి తీసుకు రావాలని — గతి లేని నాతో సంబంధం కలగనివ్వకుండా సుఖ పెట్టాలనీ భావించారు వాళ్ళు. కాని నీ అదృష్టరేఖ వక్రించింది."

"ఎంత విచిత్రంగా మాట్లాడుతున్నావు బావా! ఈనాటికి నువ్వు కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతున్నావా? ఆనాడే నన్ను అంతులేని ఆశలకు గురి చెయ్యకుండా వుంటే నేను ఆకాశంలో విహరించకుండా అందరిలా భూమి మీద నడిచేదాన్ని కాదంటావా ?"

మధు మాటలు మార్చటానికి ప్రయత్నించాడు.

"నాకు నీ విషయం మా వదిన రాసింది. ఎందుకో నిన్ను చూడాలనిపించి ఒకసారిద్దరి వచ్చేశాను."

"నిజం ?" అన్నట్టు చూసింది సుధ.

"రాజశేఖరం విషయాలు చెప్పు సుధా! నిజం చెప్పు. అతన్ని ఇష్టపడే చేసుకున్నావు కదూ ?"

"ఎంత అమాయకంగా అడుగుతున్నావు బావా! నాకు ఇష్టం లేకుండా పెళ్ళెలా అవుతుంది? ఒట్టి ఇష్టంతో కాదు. మహా గర్వంతో చేసుకున్నాను — ఈనాడు అతన్ని ప్రేమించలేని పరిస్థితికి వచ్చాను. నలుగురూ నవ్విన సుశీల నా కన్నా ఎన్నోరెట్లు మిన్నగా బతుకంతా పండువగా చేసుకొంది."

"అసలు మీకిద్దరికీ సరిపడక పోవటానికి లోపమెవరిది సుధా ?"

"భగవంతుడిది. మా ఇద్దర్నీ కలపటమే ఒక పెద్ద తప్పు."

"కనిపించని భగవంతుణ్ణి నిందిస్తావేం ? స్వతంత్రంగా ఆలోచించ గలిగిన నీ వివేకమేది ? ఇష్టపడి పెళ్లి చేసుకున్నావు. మన సమాజ ధర్మాలన్నీ నీకు తెలుసు. కాపురంలో కష్టమైనా సుఖమైనా సహించవద్దా ? ఇప్పుడు నా కోసం బాధపడి నన్ను పెళ్లి చేసుకోగలవా ?— జీవితం మీద విరక్తి పెంచుకుని చచ్చి పోగలవా ? నీ భర్త మీద ఆయుష్షంతా ఒంటరిగా బతకగలవా ?— ఏదీ సాధ్యం కాదు. ఇక నీ ఆవేదనకు ప్రయోజనమేమిటి ?"

". . . . . . ."

"నువ్వు ఇక్కడికి రావటంలో ఎంత పొరపాటు చేశావు సుధా! నీ భర్త ఎటువంటి వాడు కానీ నువ్వు చులకన చేసి త్యజించి వస్తే దాని పర్యవసానం ఎంత ఘోరంగా ఉంటుందో ఆలోచించావా ?"

". . . . ."

"అక్కడి విషయాన్నీ పుట్టింటికి ఉత్తరం రాయటమే మొదటి తప్పు."

సుధ తల దించుకుంది — "పెదనాన్నకు చెప్తే ఏమైనా సమర్థించగలడని ఆశపడ్డాను."

"వయస్సు పెరగగానే పెద్దతనం రాదు సుధా! తన పంతం నెగ్గించుకోవటానికి నీ జీవితాన్ని ఉపయోగించుకున్నాడు. నాతో ఘర్షణ పడి నీకు వేరే పెళ్లిచేశాడు. నీ భర్తతో ఘర్షణ పడి నిన్ను తీసుకు వచ్చేశాడు. చిన్నవాళ్లలో లోటుపాట్లు ఉంటే సర్ది బాగు పర్చలేనిదే ఎందుకా పెద్దతనం ?"

ఇద్దరి మధ్యా కొంతసేపు నిశ్శబ్దం ఆవరించింది. హఠాత్తుగా అన్నాడు మధు— "నువ్వు సాధ్యమైనంత తొందరలో రాజశేఖరం దగ్గరకి వెళ్లిపోవాలి."

ఆశ్చర్యంగా చూసింది సుధ.

"అవును సుధా! బావకి పిన్ని ఎంత హైన్యం అనుభవించిందో నీకు తెలీదు. పిన్నికన్నా ఏ విధంగానూ నువ్వు గొప్పదానివి కాదు. జీవితం అందరి పట్లా ఎల్లకాలం సుముఖంగా సాగిపోదు. పరిస్థితులు బాధాపూరితంగా మారినప్పుడు కూడా సహించ గలిగే శక్తి ఉండాలి— రాజశేఖరంలో లోపాలు ఉండవచ్చు. అతన్ని మార్చటానికి నువ్వేమైనా ప్రయత్నాలు చేశావా ?"

"నా వ్యక్తిత్వం దెబ్బ తినేనంత వరకూ ప్రయత్నించాను. నా శక్తికి మించి పోయేసరికి బయల్దేరి వచ్చేశాను."

"రాజశేఖరాన్ని మనిషిగా మార్చటానికి నీ వ్యక్తిత్వం తాత్కాలికంగా సడలించుకోవాలి సుధా ? రాజశేఖరం దుర్వ్యసనాలకు దాసుడై మూర్ఖతతో పడి కొట్టుకుంటున్నాడు. అతన్ని ఆ ఊబిలోనే వదిలి వేస్తావా ? అతని అర్ధాంగిగా పవిత్రమైన బాధ్యత స్వీకరించిన నువ్వే త్యజిస్తే అతనేమై పోతాడో ఆలోచించావా ?"

". . . . . ."

"మాట్లాడవేం సుధా ? మనిషిని ద్వేషించటం మరీ చెడగొట్టటానికి మార్గం కాదంటావా ? నీలో చాలా పెద్ద లోపం ఉంది. మొట్ట మొదట జరిగిందానికి బాధపడటం మానెయ్. నన్ను ఒక సోదరుడిగా మాత్రమే భావించు. అగ్నిసాక్షిగా పెళ్లి చేసుకున్న నీ భర్త పట్ల మనసులోనైనా చులకన భావం రానివ్వకు. అతన్ని ప్రేమతో అనురాగంతో మనిషిని చెయ్యటానికి నీ శాయశక్తులా ప్రయత్నించు. బిడ్డ తప్పుచేస్తే తల్లి విసర్జిస్తుందా ? తెలివిలేని భర్త భార్య దృష్టిలో అంత కన్నా గొప్పవాడు కాడు. నువ్వు నిండు హృదయంతో ప్రయత్నం చేసిననాడు తప్పకుండా నీకు విజయం లభిస్తుంది సుధా !"

సుధ కన్నులు అప్రయత్నంగా అశ్రుపూరితాలయ్యాయి. దించుకున్న కళ్ల నుంచి కన్నీళ్లు జల జలారాలి పండుటాకుల మీద పడ్డాయి.

"సుధా ! ఏడుస్తున్నావా ? ఎందుకు ?"

"క్షమించు బావా ! నాలాంటి ఆడది పుందనుకుంటే మన జాతికే సిగ్గుచేటు."

"ఎన్నడూ కాదు. మనసులో ఉన్న కుళ్లంతా భద్రంగా దాచుకుని పైకి నీతిగా నటించటమే నిజంగా సిగ్గుచేటు— నీచమైన పని."

"మొదట నేనే మనిషిని గాదు. ఇక ఆయన్ని మనిషిగా మార్చట మేమిటి ?"

"నీ తప్పు నువ్వు తెలుసుకున్నావంటే నీలో ఏ లోపమూ ఉండదు. అప్పుడు నువ్వు మనిషివే. ఒక్కటి గుర్తుంచుకో సుధా ! నీ భర్త చేత ప్రేమించ బడాలి అంటే ముందు నువ్వు అతన్ని ప్రేమించాలి."

చాలాసేపు మౌనంగా ఉన్న మీదట అంది సుధ—

"నువ్వు చెప్పినట్టే నడుచుకుంటాను బావా తప్పకుండా అక్కడికి వెళ్లిపోతాను."

". . . . . ."

"నిన్నొకటి అడగనా బావా ?"

"ఏమిటి సుధా ?"

"ఆ రోజు నువ్వు నాకు బీచ్‌లో కన్పించినప్పుడు నీ పక్కనే కూర్చుంది కదూ ఒక అమ్మాయి. ఆవిడెవరు ?"

కుతూహలంగా చూసింది సుధ.

మధు నవ్వాడు— "స్నేహితురాలు !"

"అంతేనా ?"

"ప్రియురాలు కూడా."

"తర్వాత ?"


"నా జీవిత భాగస్వామి !"

"ధన్యురాలు !"

"సుధా ! నీలో మార్పెక్కడ ?"

"అంతటాను. నేను నిండు హృదయంతో






ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియోలు


- ★ అసామాన్య శబ్దగ్రహణము
- ★ అధునాతనమైన సాంకేతికాలు
- ★ సొమ్ముకు తగిన కొత్త రకములు

PHILIPS MAESTRO
B6CA37A




రూ. 898/- 6 బ్యాండ్లు

PHILIPS TRANSIS-TOR ACE
B5CA29T




రూ. 665/- 4 బ్యాండ్లు

MAJOR
B5CA17A




రూ. 645/- 4 బ్యాండ్లు

TRANSIS-TOR PORTABLE
L4CA28T
రూ. 415/-
3 బ్యాండ్లు




PHILETTA
DE LUXE



రూ. [illegible]/- 3 బ్యాండ్లు

MINOR
B4CA27A



రూ. 415/- 4 బ్యాండ్లు

అనుమతి పొందిన సబ్ డీలర్లు:

1. విజయ ఎలెక్ట్రానిక్స్, విజయనగరం.
2. వాణి రేడియో హౌసు, అనకాపల్లి.
3. శ్రీ వెంకటేశ్వర రేడియో హౌసు, చింతపల్లి.
4. మోడరన్ మ్యూజికల్సు అండ్ మెడికల్సు స్టోర్సు, పార్వతీపురం.

పన్నులు అదనము

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు అనుమతి పొందిన డీలర్లు:

టెలిగ్రాం: [illegible]

వైజాగు రేడియో కో.,

ఫోన్ 120 42

విశాఖపట్టణం, శ్రీకాకుళం.

కూలిన గోడలు

న్నాను. ఇప్పుడు నా హృదయంలో ఎక్కడా కల్మషం లేదు. కొన్ని విషయాలు నగ్న సత్యాలు. అవి అందరూ ఒప్పుకు తీరాలి. ఆ దృష్టితోనే నేను అన్నాను. నీ భార్య కాగలిగిన వ్యక్తి ధన్యురాలు. పేరు ?"

"శారద. ప్రఖ్యాత రచయిత్రి శారదాదేవి"

"ఆహా !"

"ఆశ్చర్యంగా ఉందా ?"

"ఏమిటి మున్నంటున్నది ? శారదా దేవి నా అభిమాన రచయిత్రి."

"అంతే కాదు. నీ కిప్పుడు ప్రియమైన సోదరి."

* * *

"శారదా ! ఇదంతా నీ నవలలో జరపర్చాలి. కథ అసంపూర్తిగానే ఉండిపోయిందికదూ?"

శారద ఆశ్చర్యంగా చూసింది— "అయితే మధుబాబుమీద కత్తికట్టిన వాళ్ళంతా ఆనాడు పశ్చాత్తాపాలతో దహించుకుపోతున్నారన్నమాట. అవునా"

"వాళ్ళ మంచి చెడ్డలన్నీ వాళ్ళతోనే చెప్పుకున్నాను ఇంత తేలిగ్గా తీసుకోకూడదు శారదా ! నేను పరాయివాణ్ణిగానని విశ్వాసం కుదరబట్టే నా ముందు మనసులు విప్పి బయటపెట్టారు. అంతే కాని నేనేం వాళ్ళని ఉద్ధరించానా ?"

"ఎంత అభిమానం మధుబాబుకి ! ఇక వాళ్ళమీద రిమన్నా నా పీకవిప్పరు కాలోలు. మరి మీ పెద్ద మామయ్యగారి మాట?"

"ఛీ! దుర్మార్గుడు ! బుద్ధిలేని పెద్దమనిషి ! ఇంత వచ్చిటి వేళ ఆ దౌర్భాగ్యుడి పేరు తల్చుటానికైనా తగడు."

శారద కొంచెం నవ్వింది— "ఆయనతో మీరు మరోకసారి తలపడలేకపోయారూ?"

"ఇక వాటి అవసరమూలేదు. వాడి ఖర్మ వాడితో తలపడుతుంది. చేసుకున్నది తప్పకుండా అనుభవిస్తాడు."

శారద మధుసూదన్ మొహంలోకి చూస్తూ అడిగింది— "ఆనాడు మీరింత మంచి స్థితిలో ఉన్నారంటే దానికి కారణం ఎవరని మీ ఉద్దేశ్యం?"

"అంటే?"

"చిన్నవాడే మీరు లేక భాగ్యాలన్నిటికీ దూరమైనా— 'ఆగిన ప్రోత్సాహ సదుపాయాలు లేకపోయినా అత్యుత్తమంగా చదివి ఆనాడింత మంచి స్థితిలో ఉన్నారంటే కారణమేమిటో చెప్పగలరా?"

మధుసూదన్ చిత్రంగా చూశాడు— "అదేమిటి శారదా? కష్టపడి చదువుకున్నాను. పరీక్షలు పాసయ్యాను. అదృష్టవశాత్తు ఈ ఉద్యోగం దొరికింది. సుఖపడుతున్నాను. దీనికి కారణం మరెవరు?"

"అంతే మీరు బాగా పొరబడ్డారన్నమాటే. మీ అభివృద్ధికి ముఖ్య కారణం విశ్వనాథంగారు."

"వాళ్ళే ! ఊరుకో."

"ఎందుకు కాదు? అడుగడుగునా మిమ్మల్ని అసహ్యించుకుంటేనే మీకు మంచి జరిగింది. మిమ్మల్ని నిరుత్సాహపరుస్తుంటేనే మీలో పట్టుదల ఎక్కువైంది. ఆయన అసూయాద్వేషాలే మీకు ప్రోత్సాహ కారణాలైనాయి. కాదంటారా?"

మధుసూదన్ సాలోచనగా చూశాడు చాలా సేపు.

కూలిన గోడలు

"నిజం చెప్పండి. మీకలా అనిపించటంలేదూ?"

"నిజం శారదా! అక్షరాలా అంతే. నేను ఏనాటి కైనా మంచి పొజిషన్‌లోకి వెళ్లి మామయ్యని సిగ్గు పర్చాలనే కలలు కన్నాను.— అలాగే జరిగిందికూడా. కాని...... మామయ్యే నా మంచికి కారకుడంటే చిత్రంగావుంది కదూ?"

"అన్నీ చిత్రాలే మరి— సుధ మీతో మాట్లాడటం చిత్రంకాదా?"

"మాట్లాడటం మామూలుగా అనుకున్నావా? నిన్న వచ్చేటప్పుడు కళ్లనిండా నీళ్లు పెట్టుకుంది. మా అమ్మ ఇచ్చిన గొలుసు తన మెడలో ఉన్నది చూపిస్తూ— "నిన్నీ జీవితమంతా మర్చిపోకుండా అత్తయ్యే ఏర్పాటుచేసిపోయింది బావా!" అంది.

"ఈ గొలుసుకేముంది సుధా? అది శాశ్వతం కాదు. కృష్ణుణ్ణి మర్చిపోగలిగినవాడే నన్నూ మర్చిపోతావ్. అలాగే నాకిప్పుడు సుశీల ఒకటే మువ్వొకటి కాదు. అన్నాను నేను".

"గుర్తువుందా మధూ? మీ చిన్నతనంలో ఒకసారి సుధ కట్టుకున్న ఇసక గూళ్లు పడ గొట్టేశారు. మళ్లీ అందంగా కట్టి పెడతానంటే వద్దంది సుధ.— ఆ సుధే ఈనాడు మీ మాట మీద తన సంసారం చక్కదిద్దుకోటానికి అంగీకరించింది— అది అన్నెంపున్నెం ఎరగని అమాయకత్వం— ఇది అన్నీ ఆలోచించగల వివేకత్వం. అంతే"

"నా కోరిక ఉండిపోయింది శారదా! అది బహుశా తీరదనుకుంటాను." దిగులుగా అన్నాడు మధుసూదన్.

"ఏమిటది ?"—పోదార్పుగా చూసింది శారద కించిత్తు ఆశ్చర్యంతో—

"ఏనాటికైనా మా నాన్న కన్పిస్తే బావుండును శారదా! మా అమ్మతోపాటు నాన్న పోయాడు. ఉండీ లేనివా డయ్యాడు. ఆయన గురించి నేను అప్పుడప్పుడూ ఆలోచిస్తూనే ఉంటాను. బాధపడటం తప్ప ప్రయోజనమేమీ లేదు. అసలు బ్రతికి ఉన్నాడో.... లేడో ...." మధుసూదన్ కంఠధ్వని భారమైంది—

మధునెలా సముదాయించాలో శారదకు అర్థం కాలేదు. తండ్రి ఉన్నాడో లేడో తెలీని ఆ స్థితిలో తండ్రి బ్రతికిఉండాలనే కొడుకు హృదయపు వలవరిస్తుంది. కాని, ఏం ప్రయోజనం ? ఉన్నా, లేకున్నా ఒక్కటే.

"విచారించకు మధూ!" తీవ్రయత్నంగా అంది శారద—

"అదిగో—సముద్రంమీద ఆ జాలరివాళ్లు ఎంత హాయిగా పాడుకుంటున్నారో!" మధూ మనస్సు మళ్లించటమే శారద ఉద్దేశ్యం—

దూరంగా సముద్రం ఆకలేస్తున్న పాపాయిలా అల్లరిచేస్తుంది. బంగారు రంగు నీరెండ ఉండగానే ఉత్సాహంగా పరుగులెత్తుకు వస్తున్నాడు పున్నమి చంద్రుడు— సముద్ర గర్భంలోంచి బయటపడుతూన్న జాలర్లు సంతోషంగా గొంతులెత్తి పాటలు పాడుకుంటూన్నారు— కెరటాల ధాటికి ఊగిసలాడిపోయే పడవలు ఒక్క క్షణంలో మునిగిపోతున్నట్టు కన్పించి మరో క్షణంలో తేలి ఒడ్డు కేసికొట్టుకొస్తున్నాయ్. జాలర్ల పాటలకు మితిమీరిన సంతోషంతో సముద్రం అల్లకల్లోలంగా లయ వేస్తోంది.

ఆకాశాన్నందుకోవాలని పోటీపడుతున్న కెరటాలలోకి చూస్తూ కూర్చున్న శారద పరధ్యాన్నంగా ఉండిపోయింది.

"ఏమిటా ఆ ఆలోచన శారదా?" మధుసూదన్ శారద చేతిమీద చెయ్యివేశాడు— ఉలిక్కిపడిన శారద చటుక్కున తల తిప్పింది.

"ఎందుకంత ఆలోచిస్తున్నావ్?" మధుసూదన్ శారదచేయి తన చేతిలోకి తీసుకున్నాడు— మసక చీకటి— లేత వెన్నెలా కలిసి వింతకాంతితో ఆకాశమంతా మెరిసిపోతోంది— సముద్రంమీదినుంచి చల్లని గాలి వీచింది. శారద అప్రయత్నంగా చెయ్యి తీసుకోబోయింది — మధు చిరునవ్వు నవ్వాడు— "ఈ సిగ్గులో మరీ మనోహరంగా ఉన్నావు శారదా నువ్వు."

శారద మౌనం వహించింది.

"మాట్లాడు శారదా! నీ నవలకు ముగింపు కావాలన్నావుకదూ? చెప్తాననే పిలిచాను".

శారద కళ్లెత్తి చూసి నవ్వింది— "ఏమిటో!"

"విను మరి. నీ కథానాయకుడు మధుసూదన్‌కి పెళ్లిచేసేద్దాం." — శారద గుండెలు ఝల్లుమన్నాయి.

"పెళ్లా?" ఆశ్చర్యం అభినయించింది.

"ఏం? నీ కథానాయకుడు పెళ్లిచేసుకోడా?"

"వూహూ! అతన్ని బ్రహ్మచారిగా ఉంచేద్దామనే అనుకుంటున్నాను." పెదవుల మధ్య నవ్వు బిగబట్టుకుంది.

"అది చాలా ప్రమాదం శారదా! నువ్వు ఒంటరిగా వుంటావు కాబోలు. ఆ కాయితాల్లోంచి పైకివచ్చి మధుసూధన్ నీ మీద కోపం తీర్చుకుంటాడు."

"నా మధు అంత నీతిలేని వాడు కానేకాడు."

"ఎంత నీతిగలవాడికైనా ఒక తోడి ఉండాలిగా?" మధు శారద మొహంలోకి చిలిపిగా చూశాడు.

"వధువు ఎవరో చెప్పనా? ఇన్నాళ్లు కవ్వించి ఇప్పుడు పెళ్లి వద్దంటే ఎలా?"

శారద సిగ్గుగా నవ్వింది.

"ఒక రచయిత్రి. చాలా అందంగా ఉంటుంది. కాని ఉత్త టెంకిపిల్ల. చాలా కోపం."

"అలాగా? అయితే మధూ ఎలా అంగీకరిస్తున్నాడు?"

"ఆమె అతని స్వప్నసుందరి. మరేం చేస్తాడు?"

శారద ఎంత ప్రయత్నించినా తలయెత్తి చూడలేకపోయింది. మధుసూధన్ శారద గడ్డం మునివేళ్లతో తాకుతూ అన్నాడు— "ఇంతకాలం నేను చాలా ముభావంగా ఉండిపోయానని నీకు కోపంగా ఉందికదూ?"

శారద హృదయం జలదరింపులతో— మను సిగ్గులతో అంతుపట్టని భావాలతో— దారీతెన్నూ లేని ఆలోచనలతో అల్లకల్లోలంగా సముద్రం లాగే తయారైంది.

"మాట్లాడు శారదా? నీతో ఎంతో మాట్లాడాలని తపించిపోయిన ఈ అపురూపమైన క్షణం ఇన్నాళ్లకి వచ్చింది. ఎందుకలా మాటలు కరువు

శారద కోపం నటించింది. "అంతా అబద్ధం."

మధుసూదన్ శారద చేతిగాజులు సవరిస్తూ కూర్చున్నాడు.

"కాదు శారదా! నాలో ఎంత కోరిక ఉన్నా నీతో నేను వెల్లడించుకోలేక పోయాను. అది నాకు ఇష్టం లేక పోయింది కూడా—" మధు క్షణం ఆగాడు— "నా జీవితం ఇంత ఆనందమయం అవుతుందని కలలో కూడా అనుకోలేదు శారదా! నీ వంటి భార్య... శారదా! ఇది కలకాదు కదా?"

శారద నవ్వింది అతి మన్నితంగా— "మీరు నిద్రపోవటం లేదే!"

"జాగ్రదావస్థ నిద్రావస్థ ఒక్క లాగే ఉన్నాయి. కళ్ళు మూసినా తెరిచినా నువ్వే కన్పిస్తున్నావు."

"అందర్నీ మీరు వెక్కిరిస్తారు కదా? సందేహం లేదు మీరు భావకవులై పోతున్నారు."

"అలా హాస్యం చెయ్యకు శారదా! నేను నెలల

క్యాషియర్: ఏరా? అవతారం? దీంట్లో వందరూపాయిలుండాలి. ఏమైనట్లు? ఇక్కడ ఉన్నది మనిద్దరమే కదా?

అవతారం: అదంతా ఎందుకొచ్చిన గొడవ సార్! ఇద్దరం చెరో యాభై వేసుకుంటే సరి; గొడవే ఉండదు!

ఎం. రామమోహనరావు (తెనాలి)

తరబడి నీతో చెప్పాలనుకొంటున్న భావాలివి."

"బాగా కంఠతాపట్టి వచ్చినట్టున్నారు."

"ఇలా ఆటలు పట్టిస్తే వూరుకోనుసుమా!"

"ఏం చేస్తారేం!" వారగా చూస్తూ నవ్వింది.

"ఆకాశమంత అరుగూ, భూదేవంత పందిరీ వేసి నీ మెడలో తాడు బిగించేస్తాను."

ఫక్కుమంది శారద— "తడబడుతున్నారే!"

పొరపాటు గ్రహించుకున్నాడు మధుసూదన్— "నీ సన్నిధిలో తడబాటు గాక మరేమిటి శారదా?" అనురాగంతో సమర్థించేసుకున్నాడు— శారద మౌనం వహించింది.

"నీకో చిన్న బహుమతి తెచ్చాను. ఏమిటో చెప్పుకో."

"కొంచెమైనా సూచన ఇవ్వకపోతే ఎలా?"

"నువ్వు అలంకరించుకునేది— అతి సున్నితమైనది. నా కెంతో ప్రియమైనది."

శారద ఆలోచన చేసింది— "ఏమిటబ్బా అది?" బుగ్గన వేలు ఆనించుకుంది.

అప్పుడే ఓ నిముషం అయిపోయింది... మళ్ళా అర...."

మధుసూదన్ మొహంలోకి సూటిగా చూసిన శారదకు మధూహృదయం అవగతమైపోయింది. అప్రయత్నంగా అనేసింది— "పువ్వు, అవునా?"

విస్మయంగా చూశాడు మధుసూదన్— "ఏమిటా పువ్వు?"

శారద నేత్రాలు మరో నిముషం ఆలోచనలతో చలించాయి.

"గులాబీ! అంతే కావాలి."

ఆశ్చర్యం సంభ్రమం ముంచెత్తగా మధుసూదన్ జేబులోంచి మెత్తని తెల్లని సిల్కు రుమాలు మడతలలోంచి పైకి తీశాడు. గులాబీ! సాగరంలా, నక్షత్రంలా— మధూ హృదయంలా— శారద వదనంలా— అతి సున్నితంగా విచ్చుకొంటూ ఉంది తెల్లగులాబీ!— "శారదా! నా ఈ బహుమతి నిష్కలంకాదనే నిండు మనస్సుతో తీసుకు వచ్చాను."

శారద నవ్వి అందుకోబోయిందా పువ్వు.

"వూహూ! నీ కివ్వను నీ జడలో పెట్టుకుంటాను." కించిత్తు విస్మయంగా చూస్తున్న శారదను ఒడిలోకి లాక్కున్నాడు మధుసూదన్. నల్లటి చక్కటి జడలో కర్పూర చామంతుల మధ్య గులాబీ సర్దాడు. వెనుదిరగబోయే శారద బుజాల చుట్టూ చేతులు చుట్టి పువ్వులు ఆఘ్రాణించాడు.

"శారదా! ఈ క్షణానికి ఎంత విలువ ఉందో నువ్వు చెప్పగలవా?" సిగ్గుల పెళ్లికూతురైన శారద మాట్లాడలేక తలదించుకొంది. "మన రెండు నిండు జీవితాలు. అవునా? నేనే చెప్పేశాను."

శారద మృదువుగా నవ్వింది. ప్రేయసిని హృదయానికి చేర్చుకొని అరమోడ్పు కన్నులతో కలలోకి తేలి పోసాగాడు మధుసూదన్. పడవలన్నీ తీరానికి చేరిపోతున్నాయి. జాలరుల పాటలు ఉత్సాహంగా సముద్రఘోషలో విన్పిస్తున్నాయి. శారద మధు [illegible] చూసింది.

"ఆ పాటలేమైనా అర్థమవుతున్నాయా?"

మధుసూదన్ పారవశ్యంలో మునిగి ఉన్నాడు— "ఏవో ప్రేమపాటలు. వినటానికి హాయిగా ఉన్నాయి."

శారద నవ్వింది మధురంగా. అతిమృదువుగా మధు జుట్టు మీద చెయ్యివేసి నిమిరింది. "మీకు ఎక్కడ చూసినా ప్రేమే కన్పిస్తోందా?"

మధుసూదన్ శారద కన్నుల్లో నీడలు చూసుకుంటూ అన్నాడు— "అవును శారదా! అంతేకాదు ఇప్పుడు నాకో పాట కూడా జ్ఞాపకం వస్తోంది... అత్యంత మధురమైనదీ— మనవంటి వాళ్ళు తల్చుకో దగినదీ...."

"పాడకూడదూ? వింటాను." నవ్వింది శారద హాయిగా.

చల్లని... వెన్నెలలో
చక్కని కన్నె సమీపములో...
అందమె నాలో... చిందులాడెనే...
ఆనందమె... నా... గాన మాయెనే

ఐపోయింది!

[illegible]
—కొంతెం అనుమానా స్పదంగా—

"పరి ! ఇవ్వాళ పాపం జరిగింది. అయితే, ఇం తకు ముందెవిూ ఇలాంటిది జరిగి ఉండదా, కూడదా ?"—

"యెందుకు జరగలేదూ.. చాలా జరిగి ఉండ వచ్చు...." సమూహం ఒక్కసారిగా బలపర్చింది. తన అభిప్రాయాన్ని వెలిబుచ్చింది.

మానవుడు

19 వ పేజీ తరువాయి

"మరి కేవలం సంతానం లేనివారి పేర్లే యెం దుకు తీసికొంటున్నారు"—అధిగమించాడు నారయ్య.

మున్సబు ధర్మయ్య గొంతులో పచ్చి వెలక్కాయ ఇరుక్కొంది. సమర్థించుకొనే యత్నంలో క్రొత్త వాదం వెలువడింది—

"నారయ్యా చెప్పేదాంట్లో సత్యం లేకపోలేదు. తెలిసిందేగా.....చింతామణిలాంటి స్త్రీలు వూరంతటిని నాశనం చేస్తున్నారు. అందువల్ల కూడా ఈ అరిష్టం సంప్రాప్తించి ఉండవచ్చు. అందుకనే నే చెప్పేదా అంటూ ఉంటాను...."

"యేమని"—?

"ఇటువంటి స్త్రీల వెంట పిచ్చివాళ్లై పోవద్దని. అయితే నా మాట యెవరు ఖాతరు చేస్తున్నారు. . ప్చ్, ప్చ్, కుర్రకారంతా చెడిపోయింది. నేడు యే యువకుడైనా గోదాలోకి దిగుతున్నాడా ?"

నారయ్య తమాయించుకొని మాట్లాడాడు.

"ఎందుకుగానీ, మీరు కసరత్తులు జేసి ఏ సింహాన్ని చంపుకొచ్చారు. కొంచెం నాకూ విన్పించండి వింటాను"—వెటకారం ధ్వనించింది కంఠంలో.

"వీరిదో ప్రచారం బయల్దేరింది వూళ్లో"— మరో కంఠం నిష్కర్షించింది. మున్సబుగారి మాట క్రింద పడిపోయేలాగుంది. కాని తెలివిగా తనను తను సంబాళించుకొని, సమర్థించుకొంటూ

"యేం. . . నా ప్రచారానికే మొచ్చిందీ అంటాను ? సంవత్సరాల తర్వాతైనా ఈ ప్రచారం హనుమంతుల వారిపై బడ్తుంది" — అన్నాడు.

నారయ్య మరి మాట్లాడలేదు. మున్సబుగారికి సదవకాశాన్ని వినియోగించుకొన్నాడు. యేదో సమున్నదంటూ తప్పుకొన్నాడు.

ప్రజలు మున్సబుగారు చేసిన ప్రచారం, నిర్వహించిన కుస్తీ పోటీల గూర్చి చర్చించుకోసాగారు.

మధ్యాహ్నమైంది. జనం పలుచనౌతున్నారు. అయితే, కొందరు భాపుకులు ఇళ్ల కెళ్లినవారు భోంచేసి అప్పటికప్పుడే కడుపు చేత బట్టుకొని భుక్తాయాసమైనా తీర్చుకోకుండా తిరిగి దేవాలయం వద్దకు చేరుతున్నారు. కొందరు తిరిగొస్తే వస్తున్నారు. ఇందువల్ల వచ్చేపోయే జనం సమమౌతున్నారు.

క్రొత్త జనం స్వామివారి దర్శనం జేసికొంటున్నారు. ఎముకల్లేని చేతులు అపరిమితంగా కానుకలు క్రుమ్మరిస్తున్నాయ్. కొందరు భక్తగ్రేసరులు భజన మొదలెట్టారు. కొందరు జపం చేసికొంటున్నారు.

పూజారి ఆచార్యులవారు అప్పుడప్పుడు పీఁగుడ్డ పేలికతో ఆంజనేయులవారికి పట్టిన చెమటను తుడుస్తున్నారు. కాని అంతలోనే యథాప్రకారం చెమట పట్టేస్తోంది. బొట్లు బొట్లుగా నీళ్లు ప్రతిమపై పారుతున్నాయ్. మొత్తం విగ్రహమేమనిపిస్తుందంటే స్వాములవారికి కొంచెం కోపావేశం తగ్గినట్లుంది. ఉదయం కంటె ప్రస్తుతం చెమట నెమ్మళించింది.

వివిధ రకాలైన కారణాలు వినిపించాయ్. కొందరు వూహించారు. మరి కొందరు తర్కిస్తున్నారు. అయితే ఒక మాటకు అందరూ తలొగ్గేస్తున్నారు— యేమంటే ?— "వూళ్లో యేదో జరగరాని అగత్యం జరిగి పోయింది, పాపం 'పెరిగిపోతోంది'" అని ! !

"కొన్నాళ్లుగా వూరి పరిస్థితులేం బాగోలేదు. పూర్తిగా చెడిపోయింది గ్రామం. అటువంటప్పుడు దేవతలు ఎన్నాళ్లని కళ్లు మూసికొని ఉండగలరు ? యెప్పుడో ఒకప్పుడు వారికోపం ప్రస్ఫుటం చేయక తప్పదు. అదే ఈ వేళ జరుగుతోంది. అందువల్ల ఇక ముందెప్పుడూ మనం చెడుకి లోను గాకుండా

మంచి మార్గాన్ననుసరించాలి. గ్రామ నైతిక విలువల్ని పరిరక్షించడం మహవిధి. స్త్రీలు పూర్తి కట్టు బొట్టులలో వ్యవహరించాలి. ముఖ్యంగా పురుషులతో మాట్లాడ్డం యెవరూ చూడరాదు.

ఇక పోతే, పురుషులు సాధ్యమైనంతవరకు తమను తాము నిగ్రహించుకోవాలి. ఈ నియమాలు అనుకున్నట్లు నెరవేరాలంటే ముఖ్యంగా రాత్రిళ్లు యెవరూ బయటికి రాకూడదు. వూళ్లో భగవన్నామ సంకీర్తన ప్రారంభం కావాలి. నాటకాలు అవీ పూర్తిగా నిలిచిపోవాలి. . . తక్షణ కర్తవ్యమేమంటే వీటన్నింటిని అమలు పరచడమే, ఇందువలన మన గ్రామం పవిత్రమైందిగా నిలిచిపోతుంది. ఓ వేళ ఇలా జరగదా.. ఇక మన గ్రామం గ్రామంలా ఉండదు. వల్లకాడౌతుంది.'' నారయ్య తన ధీర్ఘోపన్యాసాన్ని క్షణం ఆలోచనా నిమగ్నుడై ఆపాడు.

నియమాలు, బాధ్యతలు వింటున్న ఓ పౌరుడు తన సందేశం ఇలా విన్పించాడు—

''సరే ! ఇదంతా జరగవలసిన మాట. నిజమే. బాగానే ఉంది. కానీ, ఇప్పుడు ముందుగా భగవంతుని మీదనున్న ఈ కష్టమెలా తొలగుతుంది ? యేమిటి ఉపాయం ? ?—

''అవునవును. తక్షణం యేదైనా ఉపాయం మాలోచించాల్సిందే !''— మరో పౌరుడు తన పొదరుణ్ని బలపరిచాడు.

నారయ్య ఆవేశం ఆగ్రహం దాల్చింది.

''ఆలోచించాలి. ఆలోచించాలి అంటే యేమిటి సరిపోతుంది ! ఇందువల్ల ఉపాయం బయటికొస్తుందా ? ?

''లేదు''

''లేదు అంటంవల్ల యేమి తట్తుంది ?''

''యేమీ లేదు''

''అరె తండ్రీ, ఇదేమైనా నొక్కటమ్రా ? మాడు పూటలా తింటానికి ? ?

''కాదు.''

''శభాష్.. ఇప్పుడు నిజం చెప్పావురా ?'' నారయ్య యేదో నగ్న సత్యాన్ని కనిపెట్టినట్లు పొంగిలబడి నవ్వాడు.

కానీ పూర్తి ఆనందాన్ని ఆస్వాదించనీయలేదొక నాగరికుడు.

''అసలు మీకు తెలుసునటయ్యా పట్నం ప్రజలు చెమట పడ్తే యేం జేస్తారో ? ? మహా తెలిసినట్లు''—

నారయ్య బిర్ర బిగిశాడు.

''యేమిటి ? యేమిటి చేస్తారు ? తువాళ్లతో తుడుచుకొంటాడు అంతేనా, యెవరికి తెలీదు?'' —మళ్లీ శక్తిని పుంజుకొన్నాడు.

''అది చేస్తారు. కానీ దానికంటే తెల్లని మెత్తని పొడిలాంటిది. అది పౌడరు. పౌడరు శరీరమంతటా చల్లుకొంటారు. దానితో పట్టిన చెమట క్షణంలో మాయమవుతుంది.''

''అంతే ఆ పొడి యేదో తెప్పించి హనుమంతుల వారికూ పట్టిద్దామంటారా ? బలేవాళ్లు పౌరకారయ్యా'' నలువురి నుద్దేశించి పలికాడు నారయ్య.

''అనిగాదయ్యా, యేదో ఓ ఉపాయం చెప్తుంటేను'' చుట్టూ చూసుకొన్నాడు నాగరికుడు.

ఓ వృద్ధుడు అందుకొన్నాడింతలో—

''ఇలాంటి కుర్రకారుండబట్టే ఇటువంటి అనర్థాలొచ్చి పడుతున్నాయి. ఈ అఘాయిత్యాలతో లోకం ఇవాళ రేపో మునిగి పోతుంది. అసలు మన వూరు ఇవాళే మునుగుతుంది''— తన ధోరణిలో గవదలు నొక్కుకొన్నాడు. అందరూ ముసలివాని మాటల్ని యెత్తి పట్టుకొన్నారు.

మళ్లీ జనం నీడ ఉన్న ప్రదేశాలు చూసుకొంటూ సమూహంలోంచి తప్పుకుంటున్నారు. గుస గుసల పనీయండి, తర్కాలు కానీయండి ఒకటే— అందరి ఆలోచనా ఒక్కటే— కాని అది కేవలం పారశూన్యం.

కాలం స్తబ్దగా గడచి పోతోంది. కొందరు జరిగేదేదో జరక్కపోదని గ్రామ నికి తరలడం కూడా నిశ్చబ్దంగా అవుతోంది.

సూర్యాస్తమయమైంది. పూజారి గుడి వెలుపలికొచ్చి—

''తగ్గిపోయిందయ్యా''— పెద్దగా అరిచాడు.

ఆలోచనా నిమగ్నులై— సందిగ్ధంలో, వేచియున్న జనానికి యేమిటి తగ్గిపోయిందో మొదటి క్షణంలో అర్థం గాలేదు. అవగాహనయేసరికి దేవళం కిటకిట లాడింది.

భజనలు నిలిచిపోయాయ్. ఉపవాసాలు ఫలించాయ్—

ఆచార్యులవారు వినమ్రములై భగవానుని స్తుతించి ఫలహారం పంచారు. అంతటా ఆనందం వెల్లివిరిసింది. గ్రహణం పట్టివిడిచిన చంద్రునిలా ప్రదేశమంతా ప్రకాశించింది. అరిష్టం తొలగిపోయింది. మళ్లీ స్వామివారి దర్శనం కోసం జనులు యెగ బడుతున్నారు.

పూర్తిగా చెమట బట్టటం మానేసింది హనుమంతుల వారికి !

చీకటి పడ్తోంది. జనం తృప్తిగా తరలిపోతోంది.

అసంఖ్యాకంగా కొబ్బరికాయలు పగిలాయ్. పూలు స్వామివారి విగ్రహాన్ని కప్పేశాయ్. కానుకల డిబ్బెన క్రిక్కిరిసి పోతోంది—

స్వామి అనుగ్రహించాడు. సంరంభం ముగిసింది—

''జరిగిందేదో జరిగిపోయింది. ఇకముందెప్పుడూ ఇలాంటి అపచారం జరక్కుండా చూసుకోవాలి. మరోసారి ఇలాంటి విపత్కర పరిస్థితి యేర్పడితే మన గ్రామం పొదిలోకి కూడా రాదు.''— దృఢ విశ్వయాన్ని ఒకరితో ఒకరు చెప్పుకొంటూ ప్రసాదం కళ్ల కొద్దుకొని తిని చెంపలేసుకొంటూ జనులు గ్రామం వైపు తరలారు.

* * *

బాగా చీకటైంది. ఇక అక్కడ మిగిలింది ఇద్దరు. పూజారి, ఆయన భార్య.

పూజారి డిబ్బెనలోని డబ్బు లెక్కిస్తూ ఓ పది రూపాయలు వేరేదీసి బొడ్డులో దోపుకొని మిగిలినది, భార్యకు జాగ్రత్తలు చెప్తూ ఒప్పగించుకొన్నాడు.

కొబ్బరి చిప్పలు మూట గడుతూ పూజారిణి భర్తతో అన్నది—

''నీ వివాళ యెంతో ధైర్యంగా, యెంతో తేలికగా పని గడిపేశావ్ !''

పూజారి చుట్టుపట్ల పరికిస్తూ— ''ధైర్యమేమిటే పిచ్చిదానా ?— యేమీలేదు. మామూలుగా విగ్రహానికి సింధూర లేపనం చేస్తామా! అలా చాలాకాలంగా పూస్తూండటం వల్ల విగ్రహం చూడ్డానికే వికృతంగా తయారైంది. సింధూరం మందంగా బెరడు గట్టింది. స్వామి ఆకారమే మారిపోయింది. రాత్రి పనిగట్టుకొని ఇవాళ శుభ్రంగా గీకేద్దామని సగుళ్లలో నీళ్లు నింపాను. మెత్తబడ్తుందిగదా అని. ప్రొద్దున కల్లా ఆ నీళ్లు క్రమంగా క్రిందకు కారటం ఆరంభించాయి. నాగరాజు ఇది చూసి స్వామివారికి చెమట పోస్తోందేమిటని ప్రశ్నించాడు నన్ను. నేనేం మాట్లాడలేదు. అంతే క్షణంలో వూరంతా అంటుక పోయింది. డప్పు వేయించినట్లు టాంటాం చేశాడు నాగరాజు. ఇదీ ఒకందుకు మంచిదేనని నేనూ తగినట్లు నటించాను. ఆపై జరిగింది నీకూ తెలుసు. ఇందులో మన తాత గాడి ముల్లేమీ పోలేదు''— మీసం మెలేస్తూ భార్యకు తన సామర్థ్యాన్ని చాటుకొన్నాడు.

మళ్లీ భార్యనుద్దేశించి—

''కానీ, కానీయ్ త్వరత్వరగా పూర్తిచెయ్. బాగా చీకటి పడిపోయింది'' అంటూ బయటెవరైనా తమ మాటల్ని విన్నారేమోనని కళ్లు కుంచించుకొని మరీ చూశాడు పూజారి !

లేదు ! ఆ రహస్యం వారిరువురికి ఆంజనేయ స్వామికి, గర్భగుడిలో వెలిగే ప్రమిదకూ తప్ప మరెవరికీ తెలియలేదు. తెలియబోదు. పూజారి, వారి సతీమణి చీకట్లో దారిజేసికొంటూ వూరివైపు సాగారు—

ఇద్దరి మధ్యా మౌనం—

అల్లంత దూరంలో కాలువ ప్రక్కగా నాగరాజు తమ వైపే వస్తూండటం గమనించాడు ఆచార్యుల వారు. క్షణం ఆగి భార్యతో—

''చూడు ! నీవు ఇంటికి, ముందు పద. కొంచెం సేపట్లో నేనూ వచ్చేస్తాను'' అని నాగరాజును కలిసేందుకు నిరీక్షించాడు.

పూజారిణి వెళ్లిపోయింది.

''నాగరాజా''—

''యెవరూ ? ఆచార్యులవారా ! నమస్కారమండీ ? ఇంటికెళ్తున్నారా ?''—

''అవును గానీ, నీవు ఇటెక్కడికి ?''

నాగరాజు త్వరపడుతున్నాడు. తడబడుతూ అన్నాడు.

''పొలం వెళ్తున్నా. . . యేదో ఇటుగుండా వెళ్తే స్వామివారి దర్శనం జేసికో వచ్చును గదా అని.

''మరి నే వస్తా''—

''అరె ! వెళ్దువుగాని ఓ క్షణం— చూడూ ఇదిగో లంక పొగాకు. చుట్ట చుట్టుక''— బనీను జేబులోంచి ఓ పొగాకు కాడ తీసిచ్చాడు పూజారి.

ఆ తర్వాత క్షణం పిచ్చాపాటి మాట్లాడి చివరకు యేదో అడిగినట్లు అడిగేడు !

''ఇవాళ పగలల్లా యెక్కడ గడిపావేమిటి ?— అరుంధతి ఇంట్లోనా ? ?''—

''ఆఁ. . . యేమిటీ ?''. . . గతుక్కుమన్నాడు నాగరాజు.

''మరేం విశేషం లేదులే ! యేదో అలా అడిగేశా''— నవ్వాడు పూజారి.


నాగరాజు క్షణం పరాకు చిత్తగించాడు.

పూజారి క్షణం తటపటాయించి, భావావేశుడవుతూ బొడ్డు తడుముకొని, తమాయించుకొంటూ అన్నాడు—

''నాగరాజా ? అరుంధతి ఇల్లెక్కడన్నావ్?'' ★

కర్త
కర్మ
క్రియ

ముప్పా బొట్టిబాబు



రోజు రోజుకీ ధరవరలు పెరిగి పోతున్నాయి. మళ్ళీ మాట్లాడితే మండి పోతున్నాయి. అప్పటితో పాటు నా బుర్ర విలువ కూడా పెరిగింది. ఈ సంగతి నాకసలు తెలియకనే పోను. మొన్న జీతాలు రాగానే పిలోన్— కాదు— సెలూన్‌కి వెళ్ళి పని చేయించుకుని రూపాయి నోటిస్తే నాకు మళ్ళీ చిల్లరిచ్చాడే కాదు. 'చిల్లరేదయ్యా, చిల్లరా ?—' అంటే, 'సార్ !— ఈ మధ్య ధరలన్నీ పెంచారు సార్. మీ తలకాయ విలువ కూడా ముప్పావలా నుంచి రూపాయికి పెరిగింది' అంటూ గోడనంటించిన రేట్ల పట్టిక చూపించాడు.

చేతికి చిల్లర రాకపోతే మానె, అక్కర దినుసు లతో బాటు తన విలువను కూడా ఎక్కువ చేసుకున్నందుకు నా తలకాయను అభినందిస్తూ మెల్లగా —తేలిగ్గా— మెట్లు దిగా.

అయితే—

నన్ను మిక్కుటంగా బాధించిన విషయం మాత్రం ఒక్కటుంది.

*　　*

"ముందా గెడ్డం తీసెయ్" అన్నాడు బాస్.

"వీల్లేదు" అన్నా.

"ఏం వంటో బాగా లేదా ?"

"బాగానే ఉంది"

"ఏదేనా మొక్కుందా ?"

"ఊహూఁ"

"భార్యని పుట్టింటికి పంపించావా ?"

"అవన్నీ మీ కనవసరం, పెర్సనల్ విషయాలు"

"అనవసరం కావచ్చు. ముందు నువ్వా గెడ్డం తీసెయ్యటం నా కవసరం."

"ఏం ?— నా గెడ్డం మీకేం అడ్డం ?—"

"అడ్డమే— నా దగ్గర పనిచేసే వాళ్ళెవరూ గెడ్డం పెంచటానికి వీల్లేదు. ఇక్కడ ఉద్యోగం చెయ్యటానికి వచ్చావా ? గెడ్డం పెంచుకు జపం చెయ్యటానికి వచ్చావా ?—"

వంటో బాగుండక పోవటం వల్లనైతేనేం, బద్ధకం వల్ల నైతేనేం, విఘ్ననాయకుణ్ణే మరిచి పోవటం వల్ల నైతేనేం గెడ్డం పెరిగి పోయిన మాట నిజం. అది నా తప్పుకాదు. పెరిగిన నా గెడ్డాన్ని తొలగించుకోక పోవటం మట్టుకు నా తప్పయితే కావచ్చు.



అయితే—

ఈ గెడ్డం నన్నెన్నిసార్లు కాపాడిందో నా కెంత ఉపకారం చేసిందో ఎంత గౌరవం తెచ్చిందో మీకేం తెలుసు ?—


ఎప్పుడేనా సెలవు కావాలంటే వంటో బాగా లేదని నా గెడ్డం చెప్పక తప్పిన సందర్భాలెన్నో ? ఉద్యోగమ్ముడ్డుయినా 'ఒరే చిన్నా సన్నాసి' అని ఏక వచన ప్రయోగం చేసిన ఆ వాళ్ళ చేతనే 'ఏ ఎం డోయ్, స్వామిజీ !— నమస్కారం, మిమ్మల్నే' అని గౌరవంగా పిలిపించింది ఎవరనుకున్నారూ ? ఈ గెడ్డం. ఈ గెడ్డమే. నా గెడ్డం చూసి నేను ఏ హిమాలయాల్లోనో తిరిగి వచ్చానని చెయి చూడ మంటూ వచ్చారు, కొందరమాయకులు. ఏదో వాళ్ళ చెయి జాపారు కదా అని నే చూడ్డంతో— వాళ్ళకారోగాలు తకీమని కుదరడంతో నా మీద అమితంగా భక్తి విశ్వాసం పెరిగి గెడ్డంతో పాటు నా పేరు ప్రఖ్యాతులు కూడా పెరిగాయంటే దీనికి కారణభూత మెవరు ?— నా గెడ్డమే !—

గుబురుగా పెరిగిన నా గెడ్డం చూసి మామా —అంటే— నా శ్రీమతి తండ్రి భయపడ్డ మాటా నిజమే. నే నెక్కడ సన్యాసం పుచ్చుకుం

భారీయెత్తున దేశరక్షణకు
ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి అవసరం

కర్త కర్మ క్రియ





టాన్ అని, బిట్టు (అంటే ఎబిట్ అని నా అర్థం) తెగ్గడిన్న వాడై లోగడ వాకు ప్రామిస్ చేసిన పాకెట్— కప్— రిస్ట్వాచి పొందిపో వాళ్ల కోవా బిళ్ల పైబాది— తిప్పినా తిరగని ముళ్లు గలది బహూకరించిన పైనమూ వాస్తవమే.

ఇదివరలో నా ముక్కూ మొగమూ ఎరగని వాళ్లు నయితం వీధిలో నన్ను మాటాడమని లాక్కెళ్లటం పరిపాటి అయింది.

"మీరు ఆ గెడ్డం అలాగే ఉంచుకోండి. మేం వెయ్యబోయే నాటకాల్లోకి మిమ్మల్ని తప్పకుండా తీసుకుంటాం" అన్నారొక నాటక అకాడమీ వారు.

ఇంతకీ—

మా ఆయన— అనగా నా యజమాని నన్ను గెడ్డం తీసెయ్య మనటానికి గల కారణం నాకింకా బోధ పడలే. ఒకవేళ మా ఆఫీసులో ఎక్కువగా అమ్మాయిల్ని ఉద్యోగంలోకి తీసుకోవటానికి కారణం వాళ్లకి గెడ్డం లేక పోవటమేనేమో?—

అమ్మాయిలంటే గుర్తొచ్చింది. నా గెడ్డానికి మరొక శత్రు వుంది. అది మరెవరో కాదు. నా శ్రీమతి. నా గెడ్డాన్ని చూస్తే ఆమె కెందుకో అంత చిరాకు!— ఆమె డైలాగ్ విన్నారా?—

"అబ్బా, ఏమిటండీ ఈ గెడ్డమూ మీరూనూ. పిల్లలు కూడా రుసుకుంటున్నారు. మీ పాడు గెడ్డం మంచి చంటాడి కివాళ నలవరం కూడా తగిలినట్టుంది. ఏమిటో మీ గెడ్డమూ, మీవేషాలూ తీసెయ్యండీ అంటే వినరు."

"పొద్దున్న ఏమయిందనుకున్నారూ— మీ కొవరితోనో మన గుమ్మంలో వించోని మాటాడుతున్నారు. గెడ్డం చూసి ఎవరో ముష్టి వాడనుకుని దోసిలితో బియ్యం తెద్దును కదా అవ్—వ్వ! తిరాచూస్తే . . . విర్నాంత పోయా!—"

"ఇదిగో— మిమ్మల్నే— మీకే చెబుతున్నది. మీరు గెడ్డం తీసేస్తే గాని ఇవాళ ఇంటికి రానటానికి వీల్లేదు. మీకు బియ్యం పొయ్యమ, తెలి-

పిందా?—మీరు గెడ్డం తీసెయ్యటమో, లేదా నేనో మా వాళ్లింటికి వెళ్లటమో— ఏదో ఒకటి చెప్పండి. వూఁ"— ఇదీ మదీయ శ్రీమతీవ్యాసం.

"కింకర్తవ్యమ్?—" అనే కొశ్చెన్మార్కున్న బోలు ముఖము గల వాడనై క్షురకర్మాగారాన్ని శరణు జొచ్చాను.

* * *

ఇంత కాలంగా పెంచిన ఈ గెడ్డాన్ని— ఈ అందమైన గెడ్డాన్ని— ఈ విలువయిన గెడ్డాన్ని తీసెయ్య వలసిందేనా?— తప్పదూ? వూఁ?—

అదిగో— అప్పుడే సబ్బు బాగా పట్టించాడు. కత్తి నూరాడు.

గెడ్డం మీదికి పోనిచ్చాడు.

"ఆఁ—ఆఁ!—" నా కళ్లమ్మట నీళ్లు చిమ్మాయి.

"ఏం బాబూ, నొప్పెడుతూందా?— కత్తి మెత్తంగా నూరానే!—"

"లేదు లేదు. నీ పని నువు కానీ. అయినా ఈ నా బాధకి నువ్వేం కారకుడవు కాదు. నువ్వొరికే నిమిత్త మాత్రుడివి. అంతే దీనికి కర్త వేరు. నువ్వు చేసేది క్రియ. గెడ్డం తీసెయ్యక తప్పక పోవటం నా కర్మ!—" అన్నాను, గీతోపదేశంలో అర్జునుణ్ని ఓదార్చిన్న కృష్ణుడి పోజులో.



అతిథులు వచ్చే సమయము — కాని సరళకు తలనొప్పిగా ఉంది!



సారిడన్ త్వరితముగా, సురక్షితముగా, నిశ్చయముగా పనిచేస్తుంది. తలనొప్పి, పంటినొప్పి, ఒంటినొప్పి, జ్వర చిహ్నములు మరియు జలుబులు, నొప్పికి ఉపశమనకారిగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సారిడన్ వేసుకోండి.

ఎల్లప్పుడూ సారిడన్‌ను మీ యింట్లో వుంచుకోండి. పెద్దవారికి ఒక బిళ్ళ పూర్తియైన మోతాదు; పిల్లలకు ¼ నుండి ½ బిళ్ళవరకు చాలును

ఒకే ఒక్క

సారిడన్ 'రోష్'

నొప్పిని పోగొట్టును, సేదదీర్చును, నవోత్సాహమును కలిగించును.

ఒకే సారిడన్ బిళ్ల చాలును
ఒక బిళ్ల ఖరీదు 13 నయా పైసలు

'రోష్' తయారు   ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

హృదయ కుసుమాలు

హారికేష్



జరిగిన కథ

డాక్టర్ సీత, తన స్నేహితురాలయిన డాక్టర్ రాధకు తమ కుటుంబ గాధను చెపుతూవుంటుంది... జానకి, సీత అక్కచెల్లెళ్లు. జానకీ రామారావులకు పెళ్లవుతుంది. జానకికీ, చనిపోయిన చినమామయ్యకీ సంబంధం వుందన్న కోపంతో రామారావు ఆమెను చిన్నచూపు చూస్తాడు. భార్యాభర్తల మధ్య తీవ్రమైన అభిప్రాయభేదాలు రావటంతో, జానకి ఆశించిన ఆనందాన్ని పొందలేకపోతుంది. జానకిపై రామారావు అనుమానం నానాటికి పెరిగిపోతూ వుంటుంది. పండుగకు జానకి దగ్గరకెళ్లిన సీత, ఆ సంసారాన్నంతా బాగా అర్థం చేసికొనగలుగుతుంది.

6

ఆ పూట గడిచి పోయింది. బావ మనస్తత్వం ఏమిటో నాకు అర్థం కావటం లేదు. ఏమయినా వీళ్ల కాపురం తమాషాగానే ఉంది. అంతు పట్టదు. ఒకరి హృదయాలను మరొకరు అర్థం చేసుకోలేరు. వాళ్ల హృదయాలు మరొకళ్లకు అర్థమయ్యేటట్లుగా ప్రవర్తించరు. ఇట్లా అనుకుంటూ కూర్చున్నాను.

నాకేమిటో, అక్కయ్య కాపురం విషయమే ఆలోచనయి పోయింది. అక్కయ్యతో సంప్రదించి బావను అడిగాను.

"దసరా పండగలకి విజయవాడలో కనకదుర్గాదేవికి అలంకారాలు చేస్తారు. ఎంతో బావుంటయ్యి అవతారాలు! రేపు వెళ్లి అమ్మవారి దర్శనం చేసుకుని మళ్లా సాయంత్రానికి తిరిగి వచ్చేద్దాం." అన్నాను.

నా వైపు తేరిపార చూచారు బావ. కళ్లల్లో ఏదో తీరని ఆవేదన కనిపిస్తున్నది. ఏమైందీ ఎవ్వరికీ అంతు పట్టదు.

"మీ అక్కయ్య వస్తానన్నదా? ఆవిడ సరేనంటే రేపు వెళదాం. విజయవాడలో నా స్నేహితుడు వెంకటేశ్వరరావు ఉన్నాడు. వాళ్లింటికి వెళ్లచ్చు" అన్నాడు బావ.

అక్కయ్య కూడా సరే నన్నది. మర్నాడు ఉద

మేము ఆరుగంటల బండిలో గుంటూరు నుంచి విజయవాడ బయల్దేరాం.

రైలు దిగగానే బావ మమ్మల్ని వెంకటేశ్వరరావు గారింటికి తీసుకు వెళ్లారు. మేం వెళ్లేసరికి ఎనిమిది అయింది. ఆయన రేడియోలో ఇంగ్లీషులో వార్తలు వింటున్నారు. ఆయనకు ఎదురుగా గుమ్మంలో కూర తరుగుతూ ఆయన భార్య కూర్చుంది. ఆవిడను చూడంగానే నాకు ఎంతో ఆశ్చర్యం కలిగింది. అనాకారిలో మొదటి రకం. చూడగానే ఆ తిప్పేసుకో బుద్ధి పుడుతుంది. ఆయన పచ్చగా చక్కగా ఉన్నాడు. కాకి ముక్కున దొండ పండు. కాదు, గోరింక ముక్కున నేరేడు పండు. మమ్మల్ని చూడంగానే ఆ దంపతు లిద్దరూ లేచి ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించారు. అంత అనాకారిణి ఆవిడ మమ్మల్ని చిరు నవ్వుతో ఆహ్వానిస్తుంటే, తెల్లని, చక్కని, ఆవిడ పలువరుస కనబడి నన్ను ఆశ్చర్య పడేటట్లుగా చేసింది. చిరునవ్వుతో ఆవిడ మాట్లాడుతుంటే ఎంతో మృదువుగా, కమ్మగా అపర శారదా దేవి మాట్లాడినట్లుంది. ఆవిడ అదృష్టం ఆ పలువరుసలో, తేనె లొలికే ఆవిడ మాటల్లో, గౌరవ మర్యాదలూ, ఆదరాభిమానాలూ కనబరిచే ఆవిడ ముఖ కవళికల్లో ఉందనుకున్నాను. ఆవిడ ఆదరణకు నేను విస్తుపోయాను. అక్కయ్య ఎంతో సంతోషించింది. ఆవిడ పేరు సులోచన. ఆవిడ చెప్పిన మాటలు వింటూ నేను అట్లాగే నిల్చున్నాను.

సులోచనా దేవి ఇట్లా చెప్పింది. " మాది పల్లెటూరవటం నుంచి నేను ఎక్కువగా చదువుకో లేదు. అయిదో క్లాసుతోనే మా వూళ్లో యూనివర్సిటీ కోర్సు పూర్తి చేసాను. పెళ్లయింది. కాపురానికి వచ్చాను. మావారికి ట్యుటోరియల్ కాలేజీ ఉంది. థర్డు ఫారం నుంచీ, ఇంటరు, బియ్యేల వరకూ చెప్పుతారు. మొదట్లో క్లాసులు ఇంటి వద్ద ఉండేవి. వరండాలో థర్డు ఫారం వాళ్లకు పాఠాలు చెప్పుతుంటే ముందు గదిలో కూర్చుని నేనూ చదువుకునేదాన్ని. మెల్లిగా స్కూలు ఫైనల్ ప్యాసు అయాను. ఇప్పుడు ఇంటరు పూర్తయింది. బి. య్యేకి చదువుతున్నాను. అంతా వారి చలవ. వారి ప్రేమ, ఆదరాభిమానాలే నన్నింత విద్యావంతురాలినిగా చేసినయ్యి. బి య్యే ప్యాసయితే నేనూ వారి ట్యుటోరియల్ కాలేజీలో స్త్రీల విభాగంలో టీచరుగా ఉండాలని వారి కోరిక. అదీ కొనసాగుతుందనే మా ఉద్దేశ్యం. ఏదెట్లా ఉన్నా చదువుకున్న వాళ్లయినా, చదువుకోని వాళ్లయినా భార్యా భర్తలు ఒకరి నొకరు అర్థం చేసుకుని, ఒకరి మీద మరొకరు నమ్మక ముంచుకుని సంసారం చేస్తుంటే వారు సాధించలేని విషయం ఉండదు. ఆయన పిల్లలకు పాఠాలు చెప్పుతుంటే నేనూ వింటూంటే, నా మీద వారూ అపోహ పడొచ్చు. నీకు చదు వెందుకు. ఆ బి. య్యే క్లాసు పెద్ద పిల్లల్ని నీకు వచ్చిన వాడిని చూసేందుకేగా నువ్వు చదువు వంకపెట్టి అక్కడ కూర్చుంటున్నది. అని వారే కనుక అనుమాన పడితే నాకీ చదువు అబ్బేదేనా చెప్పండి " అన్నదావిడ.

" మీరు అదృష్టవంతులు కనుక అన్నగారు అట్లా వూహించుకున్నారు. అందరి మగవాళ్లూ అంత విశాల హృదయం కలవారుగా ఉండరోమ్మా " అని అన్నాను నేను.

ఆవిడ నవ్వింది.

" నమ్మకమనేది, పట్టుదల అనేది జీవితంలో అందరికీ ఉండ వలసిన గుణాలు. ఒకరి యందు మరొకరికి నమ్మకం లేనప్పుడు ఇంక చదువు సంధ్యలే అనుమానానికి ప్రాతిపదికగా ఎందుకు తీసుకోవాలి. భార్య పవిత్రురాలయినా ఏదో నెపంతో నువ్వు ఫలాని వాడితో మాట్లాడావనో, ఫలాని వారిని చూశావనో, ఫలాని వాడు నేను లేనప్పుడు ఇంటికి ఎందు కొచ్చాడనో అనుమానంతో పొద్దస్తమానం సతాయిస్తుంటే ఇంక ఆ సంసారంలో సుఖ మెక్కడిది. ఆ భార్యా భర్తలు ఒకరినొకరు ఎట్లా అర్థం చేసుకో గలుగుతారు." అన్నదావిడ.

" అలాంటి కాపురాలు ఇంక పైకి రావనే అంటారా " అన్నది అక్కయ్య తెచ్చి పెట్టుకున్న నవ్వుతో.

" ఎప్పటికీ పాడయి పోవు. లేనిపోని అనుమానాలతో భార్య యందు కార్పణ్యం ఎట్లా పుట్టిందో కొంత కాలానికి ఆ అనుమానం దానంతట అదే పటాపంచలయి పోతుంది. కాకపోతే ఆరోజు వచ్చేంత వరకూ ఆ యిల్లాలికి మనశ్శాంతి ఉండదు. తన మనస్సులో, హృదయంలో మలిన భావం లేనప్పుడు, అనుమానాలతో ఆ భర్త ఎన్ని మాటలన్నా అవి భార్య కాలిగోటికి కూడా తగలవు. కాని ఆ స్థితికి వచ్చేదాకా ఆ ఇల్లాలికి ఓర్పుండదు. ఆ ఓర్పునే తనకు రక్షగా తీసుకుంటే అంతకన్నా శ్రీరామ రక్ష మరొకటి లేదు." అన్నదావిడ.

అక్కయ్య మనస్సుకు ఆ మాటలు ఎంత వరకు సంతోషం కలిగించినయ్యో నా కప్పుడు తెలీలేదు.

మధ్యాహ్నం భోజనాలయాక కాసేపు విశ్రాంతి తీసుకుని గుడికి వెళ్లాము. మా తోబాటుగా ఆ భార్యా భర్త లిద్దరూ వచ్చారు. దసరాకు ఆయన ట్యుటోరియల్ కాలేజీకి శలవులు. అమ్మవార్ని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆ జనంలో నుంచి బయటపడి కొండదిగి వచ్చే సరికి సాయంత్రం నాలుగ్గంటలయింది. వారి వద్ద శలవు తీసుకుని అటు నుంచి అటే స్టేషనుకు వెళ్లి రైలెక్కి గుంటూరు వచ్చేశాము.

సులోచనాదేవి మాటలూ, ఆవిడ సంసారమూ ఆవిడ తెలివి తేటలు తల్చుకుంటే నాకెంతో సంతోషము కలిగింది. జీవితంలో చూసి నేర్చుకునేవి కొన్ని, అనుభవం ద్వారా తెల్సుకునేవి అనేక విషయాలు, విని తెల్సుకునేవి చాలా ఉన్నా చూసి నేర్చుకునే వాటి మాదిరిగా మనస్సుని, హృదయాన్ని తాకవు. చూసి తెల్సుకునేదే మనస్సుకు బాగా పట్టిస్తుంది. హృదయం పులకరించేటట్లుగా కొన్ని కొన్ని సన్నివేశాలు అనుకోకుండా మన జీవితంలో సంఘటిత పడతయ్యి. వాటిని చూసి జీవితంలో నేర్చుకో వలసిన మంచి విషయాలు ఎన్నో ఉన్నయ్యని తెల్సుకుంటాము.

బావ కోరిక ప్రకారమే పండక్కి ఆయన చెప్పిన పిండి వంటలు చేసింది అక్కయ్య. బావ తనకు కావలసినవి అడిగి మరీ వేయించుకుని ఆప్యాయంగా తిన్నారు. ఏమీ వంకలు పెట్టకుండా బావ ఆరోజున భోజనం ముగించటం చూస్తే నాకూ చాలా సంతోషం కలిగింది. అక్కయ్యతో ఈ విషయం అంటే " ఆ బుద్ధి నిలకడ ఎప్పుడూ ఉండాలి కదా " అన్నది. నిజమే. దినం గడిస్తే భరం గడిచినట్లు కాదుగా! ఒకరోజున సంతోషంగా ఉంటే మర్నాటి విషయం ఎట్లా ఉంటుందో ?

ఆ రోజున బావ సంతోషంగా ఉంటమూ, అక్కయ్యతో, నవ్వుతూ మాట్లాడ్డమూ చూస్తే ఈ అవకాశాన్ని పురస్కరించుకుని బావ మనస్తత్వం బాగా అర్థం చేసుకోటానికి ప్రయత్నిద్దామని ఆలోచించాను. ఏదయినా, ఎన్ని మాట్లాడినా అక్కయ్య, బావ కులాసాగా ఉంటమే నాకు కావలసింది.

పండుగ భోజనాలయి మేము వంటింట్లో నుంచి బయట పడేసరికి పన్నెండు దాటింది.

బావ కుర్చీలో కూర్చుని ఏదో ఆలోచిస్తున్నారు. మమ్మల్ని చూడంగానే:

" పాపం ! అక్కా చెల్లెళ్లు చాలా కష్టపడ్డారు. కాసేపు విశ్రాంతి తీసుకోండి " అన్నారు నవ్వుతూ.

" ఆడవాళ్ల జీవితానికి విశ్రాంతేమిటి బావా! వాళ్లకీ తోడు విశ్రాంతి కూడా అవసరమా ఏమిటి? వాళ్లకి స్వతంత్రంగా ఆలోచించే శక్తీ, అవకాశమూ అధికారమూ, ఎక్కడున్నా ఉన్నయ్యా. మంచి గాని, చెడుగాని కట్టుకున్న భర్తని అనుసరిస్తూ వారి అభిప్రాయాలకు అనుకూలంగా నడుచుకోవటమే ఆడదాని ఆదర్శం, అంతేనా బావా! " అన్నాను.

బావ విస్తుపోయారు. అక్కయ్య నా వైపు చూడంగానే " వినండి దాని మాటలు. నేనుకాదు మాట్లాడకుండా ఊరుకోటానికి. మీరన్నట్లుగా అది నాకన్నా ఎన్నో రెట్లు తెలివి కలది." అన్నది అక్కయ్య.

" ఏం సీతా ? నామీద ఆడవాళ్ల తరఫున యుద్ధం ప్రకటించాలనే ఉందే. అయినా నీమాటలు నేను ఎక్కువగా ఎప్పుడూ వినలేదు. అసలు దానికి విశ్రాంతి అక్కర్లేదని నేను అనుకున్నట్లుగా నువ్వు అర్థం చేసుకున్నావా ? " అన్నారు బావ.

" మీ మనస్తత్వం నాకే కాదు అక్కయ్యకు కూడా అర్థం కావటం లేదు బావా. నాకో సందేహం. మిమ్మల్ని మీరు అర్థం చేసుకో గలుగుతున్నారా అని ఏదో మాట వచ్చింది కనుక అంటున్నా గాని అన్యథా భావించి కోపగించుకోకండి బావా." అన్నాను.

" కోపమెందుకు సీతా! నా మరదలు పీత మాటకారని నాకెప్పుడో తెల్సు. నీ మాటలు వింటూంటే నాకెంతో సంతోషంగా ఉంటుంది. ప్రతివారి జీవితాల్లోనూ తీర్చుకోగల కోరికలు కొన్ని. తీరని కోరికలు కొన్ని ఉంటయ్యి. అన్నింటినీ సమన్వయించుకుని, చూసీ చూడనట్లుగా నటిస్తూ తృప్తిగా జీవించడమనేది నా బోటివాడి విషయంలో అనుమానాస్పదమే." అన్నారు బావ.

అక్కయ్య ఏం మాట్లాడలేదు.

" ఒక విషయానికి ప్రాధాన్యత ఏ విధంగా ఇవ్వాలి బావా. విన్న సంగతులకా, చూసిన సంగతులకా లేక మన మనస్సులో అనుకొని వూహించుకున్న సంగతులకా." అన్నాను. బావ నావైపు చిరునవ్వుతో చూశారు. అక్కయ్య మాత్రం నిర్లిప్తంగా చూడసాగింది.

“ విన్న సంగతులకయితే అంత ప్రాధాన్యత యివ్వా క్కరలేదు. చూసిన సంగతులన్నీ పట్టించుకోక పోతే అవి చెడు ఫలితాల్ని ఇచ్చేవయితే అసమర్థతగా భావించ వలసిందే. వూహించుకున్న సంగతుల విషయం చెప్పనక్కర్లేదు. అది కేవలం మనస్తత్వం మీదా, మన నమ్మకం మీదా, మనకి ఒక వ్యక్తి యందుండే ఇష్టా యిష్టతల మీదా ఆధారపడి ఉంటుంది.” అన్నారు బావ.

“వేనున్నాను. నామంచి చెడ్డలు మీకు తెలీవు. నన్ను గురించి ఎవ్వరూ మీతో చెప్పలేదు. నన్ను చూడంగానే ఒక విధమైన దురభిప్రాయం మీమనస్సులో ఏర్పడుతుందనుకోండి. అంటే మీ అభిప్రాయాలతో అంతా ఏకీభవించ వలసిందేనా ” అన్నాను.

“ బావతో మాట్లాడుతుంటే నా గుండెలు కొట్టుకో సాగినయ్యి. నా వయస్సుకి మించి, నాకు తెలీని విషయాలను చర్చించి వాగ్వాదానికి దిగుతున్నానా అనిపించింది. ఏమయినా బావ మనస్తత్వం పూర్తిగా అర్థం చేసుకోవాలనే పట్టుదల నాలో అప్పుడు ఏర్పడింది.” అన్నది సీత.

“ నువ్వింత ధైర్యంగా, సూటిగా మాట్లాడుతుంటే మీ బావ చిన్నబుచ్చుకోవటం గాని, మీ అక్కయ్య బావకే ఇట్లా అన్నీ చెప్పి చేయిస్తున్నదా అని కాని అనుకోలేదా మీ బావ ” అన్నది రాధ.

సీత నవ్వింది. ——

“ బాగా అడిగావే రాధా! నేను బావను దుయ్యబడుతుంటే ఆయనకు నిజంగా కోపం వచ్చినట్లే నేను భావించాను. నిజంగా కోపమే వచ్చింది. ఆ రోజున ఆయన నావైపు చూపిన చూపు నాకిప్పటికీ గుర్తున్నది ” అన్నది సీత.

“ ఏమన్నారేం మీ బావ.” అన్నది రాధ.

సీత మళ్ళా ఇట్లా చెప్ప సాగింది.

“ బావ నావైపు తీక్షణంగా చూశారు. వచ్చిన కోపాన్నంతా మనస్సులోనే అణుచు కున్నారు కామోలు.

హృదయ కుసుమాలు

ఆ చూపులో కరుకుదనంగాని, కోపంగాని, సంతోషం గాని ఏమీ నాకు కనబడలేదు. కాని తన మనస్సులో నన్ను గురించి అంచనాలు వేసుకున్నారనే అప్పుడు నేననుకున్నాను.” బావ మళ్ళా ఇట్లా అన్నారు: “ ఒకరి అభిప్రాయాలతో ఒకరు బలవంతంగా ఏకీభవించాలనే నియమం లేదు. క్లాసులోకి మాష్టరు వచ్చారు. మాష్టరు రాగానే ఒక పిల్లవాడు బిత్తరి చూపులతో చూస్తూ ఉంటాడు. వాడు అల్లరి చెయ్యక పోయినా, వాడే ఆ క్లాసులో అల్లరి చేసిన చేసిన వాడని ఆ మాష్టరు అభిప్రాయానికి రావటానికి ఎంతయినా సావకాశం ఉంది. ఆ సమయంలో ఆ కుర్రవాడు శిక్షార్హుడే. అవునా సీతా ” అన్నారు బావ.

మా సంభాషణ చూసి అక్కయ్య ఆదుర్దా పడ సాగింది. ఏమీ మాట్లాడలేదు. మాట్లాడుతున్నంత సేపూ మా ఇద్దరి వైపూ చూస్తూ కూర్చుంది. మా బావ మరదళ్ల సంభాషణ చిలికి చిలికి గాలివానవుతుందేమోనని అక్కయ్య భయం.

“ మెత్తని వాళ్లని చూస్తే మొట్ట బుద్ధయిందన్నట్లుగా ఉన్నది మీరు చెప్పేది. అయితే అనుమానం మీద ఆ కుర్రాణ్ణి నాలుగు బాది కూర్చోపెట్టాలంటారు. అల్లరి చెయ్యని వాడికే దెబ్బలు తగిల్తే వాడి మనస్సు ఎంత క్షోభిల్లుతుందో ఆ మాష్టరుకేం తెలుస్తుంది. మర్నాటి నుంచీ అసలు బళ్లోకి పోవటానికే వాడు భయ పడతాడు. అమాయకత్వాన్నే ఆధారంగా తీసుకుని నిర్దోషిని శిక్షిస్తుంటే, శిక్షింపబడే వ్యక్తిని చూసి జాలి పడ్డం విషయమూ అట్లా వుంచి శిక్షించే వ్యక్తి యొక్క మనస్తత్వాన్ని ఎంత కటువుగా అర్థం చేసుకోవాలో ఒక్కసారి ఆలోచిస్తే, ఆత్మ విమర్శ చేసుకున్నట్లే అవుతుంది” అన్నాను.

బావ ముఖకవళికల్ని బట్టి అప్పుడు చూస్తే ఆయనలో సంచలనం కలిగినట్లు అర్థమైంది. బావ ఏం మాట్లాడతారో, నన్ను ఏమంటారో అనుకున్నాను. అంతలో బావ స్నేహితులు రావటం మంచి, అక్కయ్యా, నేనూ, లోపలికి వెళ్లిపోయాం.

ఆ భోజనంతా బావ ముభావంగానే ఉన్నారు. అక్కయ్యతో కూడా ఎక్కువగా మాట్లాడలేదు.

రాత్రి భోజనాలయాక ఏవరి పక్కల మీదకి వాళ్లం చేరాం. కళ్లు మూసుకున్నానేగాని, నాకు నిద్ర పట్టలేదు. అక్కయ్య సంసార జీవితంలో, భార్యా భర్తల మధ్య ఉండే మనస్పర్థ విషయంలో నేను జోక్యం కలుగ చేసుకోవడం నా వయస్సుకు మించిన పనేమోనని పించింది. అసలు బావ నా మాటలన్నీ ఎట్లా అర్థం చేసుకున్నారో ? అక్కయ్య విషయంలో మాట్లాడుతున్నాననే అనుకున్నారా ? సీత ఇంత ముదినాపసానిలా, సిగ్గు లేకుండా మాట్లాడు తున్నదేమా అనుకుని, నామీద అక్కయ్య మాదిరే ఏదయినా దురభిప్రాయాన్ని ఏర్పర్చు కున్నారా ? ఈ అప్పచెల్లెళ్లిద్దరూ ఇంతేకావాలనుకుని, అసలా వంశమే అంతేనేమోనని అనుకుని దురభిప్రాయ పడ్డారా ? ఇలాంటి అనుమానాలతో ఒక దురభిప్రాయన్ని మనస్సులో పెంపొందించుకున్న బావతో తర్కానికి దిగితే ఆ అనుమానం తీరి పోవటానికి బదులు అనుమానం ఇంకా ఎక్కువవు తుందేమో ? అదీ గాక నేను నిన్ను అనుమానించి బాధ పెడుతున్నా తున్నట్లుగా మీ చెల్లెలుతో చెప్పి, దాని చేత నన్ను నానా మాటలు అడిగిస్తున్నావా, అని అక్కయ్య మీద బావ ఇంకా విరుచుకు పడితే ? మంచికి పోతే చెడు ఎదురవుతుందన్నట్లుగా అవుతుందేమో ?

ఇట్లా ఎంత ఆలోచించినా నేను ఒక నిర్ణయానికి రాలేక పోయాను. ఆందోళనతో నిద్ర పట్టలేదు.

భళ్లున తెల్లవారింది. అక్కయ్య మామూలుగా కాఫీ కుంపటి అంటిస్తున్నది. రోజూ నాకన్నా అక్కయ్యే ముందు నిద్ర లేస్తుంది. కాఫీ కాస్తుండగా నేను నిద్ర లేచేదాన్ని. “ కాఫీ తయారయింది. ముఖం కడుక్కు రావే, సీతా ” అనేది. పళ్లపొడి చేతిలో వేసుకుంటూంటే చెంబుతో నీళ్లు నాచేతికిచ్చేది. అటు వంటిది ఆ రోజున అక్కయ్య నన్ను పలకరించ లేదు. నా వైపు తలెత్తి చూడ లేదు. నాకు ఆశ్చర్యం కలిగింది. ఆదుర్దాగా అక్కయ్య ముఖంలోకి చూశాను. కళ్లు ఎర్రబడి వాచినయ్యి. ముఖం ఉబ్బింది. పలకరిస్తే కట్టలు తెంచుకుని ప్రవహించేటంత దుఃఖ సముద్రం అక్కయ్యలో పరవళ్లు తొక్కుతున్నది. “ అట్లా ఉన్నావేమే అక్కయ్యా, బావ ఏమయినా అన్నారా ” అన్నాను.

అక్కయ్య కళ్లు తుడ్చుకుని “ ఏమీ లేదే నువ్వు వెళ్లి ముఖం కడుక్కురా. కాఫీ తాగుదు గాని ” అంటూనే అవతలకు వెళ్లింది.

నేను అనుకున్నంత అయింది. బావ ఇంకా రెచ్చిపోయారన్న మాట. కట్టుకున్న భార్యని అర్థం చేసుకోలేనివాడు కాలేజీలో విద్యార్థులకు ఎట్లా పాఠాలు చెపుతాడు. అనుకున్నాను. ఎన్ని తప్పులున్నా ఆయన మగవాడు. సంపాదిస్తున్నవాడు. చాకిరి చేసే భార్యకు తిండిపెట్టేవాడు. మనస్సుతో, హృదయంతో, యుక్తా



రైలు పట్టాలమీద కూడా గంటకు 100 కి. మీ. వేగంతో పోయేటందుకు వీలుగా పశ్చిమ జర్మనీ రైల్వేవారు సిద్ధంచేసిన మ మూలు మోటరుకారును ఈ చిత్రంలో చూడవచ్చును.

యుక్త విచక్షణా జ్ఞానంతో భార్యని అర్థం చేసుకోలేనివాడు. ఎన్ననుకున్నా కరుడు గట్టిన హృదయాన్ని ఎంత ప్రయత్నించినా మార్చలేనేమో!

అక్కయ్యను చూస్తుంటే ఆ రోజున నాకేం తోచలేదు. ఏ పని చేతన ఏడలేదు. ఏం మాట్లాట్టా నా మనస్కరించలేదు. బావకు కనబడ్డా తప్పుకు తిరిగాను. ఆ రోజంతా ఎవరం మాట్లాడలేదు.

మర్నాడు బావ కాలేజీకి వెళ్ళినప్పుడు అక్కయ్యను అడిగాను.

" సీతా, నీకు పుణ్యం ఉంటుంది. నన్ను ఈ మాత్రంగా నయినా బ్రతకనివ్వు. మీ బావతో వాదానికి దిగకు. నా జీవితం ఇట్లా వెళ్ళిపోవలసిందే. నా మీద ఎంత నీచంగా చిత్రించి చెప్పకపోతే సీత అంత డొంక తిరుగుడుగా నన్ను అన్ని మాటలడుగ్తుంది. మీ అప్ప చెల్లెళ్ళిద్దరూ కొంపలు తీసే రకాలు, అని అన్నారు మీ బావ. సీతా! వారితో నన్ను గురించి ఏం మాట్లాడక. నా మీద నీకున్న అభిమానానికి నేను కృతజ్ఞురాల్ని. మీ బావ సంగతి నువ్వు ఎరుగవు. మీ బావ ఇంకా ఏమన్నారో తెలుసా సీతా, నీ మీద నాకు అనుమానం తీరక పోయినా నిన్ను నేను వదిలి పెట్టలేదు, ఇంతకన్నా నీకు కావలసిందేమిటి ? అని ఎదురు ప్రశ్న వేశారు. అలాంటి మనిషితో నేనేం చెప్పేది. ఏం మాట్లాడేది" అన్నది అక్కయ్య.

నా ప్రాణం నిర్జీవమయి పోయింది. బావ చదువు కున్నవాడు. ఉద్యోగం చేస్తున్నవాడు. నలుగురి లోనూ తిరగ నేర్చినవాడు. కాలేజీలో సహోధ్యాయు డితో మాట్లాడి నందుకు, ఆదరాభిమానాలు చూపే సహృదయుడయిన చిన్న మావయ్యతో చనువుగా మాట్లాడి నందుకు, కాలేజీలో తనకు చదువు చెప్పిన లెక్చరరుతో మాట్లాడి నందుకూ అనుమాన పడే మనస్తత్వం గల బావ, తన మటుకు తాను కాలేజీలో ఏ ఆడ పిల్లతోనూ మాట్లాడకుండానే ఉన్నారా ? తనతో ఆ విద్యార్థినులు మాట్లాడ్తు న్నారు గనుక వాళ్ళ విషయంలోనూ అనుమానించ పడాల్సిందేనా ? ఏమిటి మనస్తత్వం ? ఎందుకీ అనుమానాలు ? ఈ అనుమానాలతో తనకు సుఖం లేకుండా చేసుకుంటున్నాడు. అక్కయ్యకు మన శ్శాంతి లేకుండా పోతున్నది. ఆ రోజంతా నాకిన్నే ఆలోచనలు. ఆ రోజున నేను ఎంత విచారపడ్డానో తల్చుకుంటే నాకు యిప్పటికీ బాధగానే ఉంది, అన్నది సీత బాధతో.

రాధ ఎట్మాస్ఫియర్ తో తరువాత సంగతులు చెప్పమన్నట్లు సీత ముఖంలోకి చూసింది.

సీత కళ్ళు తుడుచుకుని మళ్ళా ఇట్లా చెప్ప సాగింది.

పదిరోజులు గడిచినట్లు, దీపావళి ముందే నేను ఏలూరు వెళ్ళిపోదామనుకున్నాను. అక్కయ్య దీపావళి వెళ్ళాకనే వెళ్ళమన్నది. బావ కూడా అట్లాగే అన్నారు. నాకు ఉండక తప్పలేదు.


బావ మనస్తత్వం తల్చుకుంటే నాకు ఇప్పటికీ ఆశ్చర్యంగానే ఉంటుంది. ఆ రోజున మంచి హిందీ పిక్చర్ వచ్చిందనీ ముగ్గురం వెళదామనీ బావ అన్నారు. బావ మాట కాదనలేక అక్కయ్యా, నేనూ సరే నన్నాము. కాదంటే అదేం తప్పనని అక్కయ్య భయం. ఏ రోజు కారోజు పెద్ద పులి దగ్గర మేకపిల్ల ఉన్నట్లే అనుకుంటూ కాలం గడుపు తున్నది అక్కయ్య. ఈ రోజున బావ సంతోషంగా ఉన్నారని అనుకోటానికి వీల్లేదు. మరుక్షణంలో ఏం ఉపద్రవం జరుగుతుందో ? దిన దిన గండం నూరేళ్ళ ఆయుష్షుగా ఉంది దాని జీవితం. ఎప్పటి కయినా కుదుట పడుతుందా అనే నా ఆవేదన.

ఆ రోజున సినిమాకు మొదటి ఆటకు వెళ్ళాం. బావ పక్కన అక్కయ్య. అక్కయ్య పక్కన నేనూ కూర్చున్నాం. బావకు అటు పక్కన ఒక సీటు ఖాళీగా ఉంది. సినిమా ప్రారంభించే వేళకు ఎవరో అమ్మాయి వచ్చి బావ పక్కన కుర్చీలో కూర్చుంది. అక్కయ్యా, నేనూ చాలా ఆశ్చర్యపోయాం. బావ అమ్మాయిని ఆప్యాయంగా పలకరించారు.

" ఏం, రమా, నువ్వొకతివే వచ్చావా, ఇంకా ఎవరయినా వచ్చారా " అని.

" అనుకోకుండా నే నొక్కదాన్నే వచ్చేశానండీ! ఒక్కతినే వస్తున్నానే అనుకున్నాను. మీరూ కనిపించారు. అదృష్టవశాత్తూ మీ పక్క సీటు ఖాళీగా వుంది." అన్నదా అమ్మాయి నవ్వుతూ. సినిమా పూర్తయే లోపల కనీసం పాతికసార్లయినా వాళ్ళిద్దరూ మాట్లాడుకున్నారు. పక్కన అక్కయ్యా, నేనూ ఉన్న సంగతే మర్చి పోయారు. కనీసం మర్యాదకైనా మమ్మల్ని ఆ అమ్మాయికి పరి చయం చెయ్యలేదు. నాకు చాలా కష్టమనిపించింది. సినిమా చూడ బుద్ధిపుట్టలేదు. బావ బుద్ధి ఇటువంటిది కదా అని ఆలోచిస్తూ కూర్చున్నాను.

సినిమా అయి పోయింది. లైట్లు వెలిగాయి. " గుడ్ నైట్ మాస్టారూ. సెలవు వస్తాను." అని నవ్వుకుంటూ వెళ్ళి పోయింది. మా వైపైనా చూడనైనా చూడలేదు. (సశేషం)



"నేను కొలంబస్, వాస్కోడిగామాలంత గొప్పవాడినవుతాను తెల్సా!! చూస్కో.....! మనింటి నుండి-స్కూలుకి ఓ అడ్డుదారి కనిపెడ్తా!! వాళ్ళ ఫలాల్లో నాకు '...క్రొత్తమార్గాల్ని అన్వేషిస్తారు' అని వ్రాసి పారేశారు గూడా..."

"ఊహించని నిజాలు"

"మురళీకృష్ణ"



కుమారి మధారాణిగారికి—

గతవారం పత్రికలో ప్రచురితమైన మీ "గులాబి ముళ్లు" కథానిక చదివిన తరువాత, రచయిత్రి యైన మీకు ఈ అభినందనలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మీ 'శారద' పాత్ర నాలో చలనం కల్గించిందంటే నమ్మండి. ఆవిడ అనుభవించిన ఆ జీవితానుభవాలు, మానసిక వేదన, ఇతరులు తన నర్థం చేసుకోకపోగా, శారద పొందే క్షోభ, నిజంగా మీరు స్త్రీ గనుక అంత సహజంగా చిత్రించగలిగారు కాని మరే పురుష రచయితో అయివుంటే, అంత వాస్తవికంగా ఉండదేమో అనిపిస్తుంది. ఎంత పురుషుడైనప్పటికీ మరి అంత కర్కశంగా ప్రవర్తిస్తారని మీరు ఊహించడం అంత సమంజసం కాదేమో ? శారద పూర్వగాథ యావత్తూ విని అర్థంచేసుకొన్న తర్వాత మోహన్‌లో కూడా హృదయపరిణామం కల్గించి, సుఖాంతం చేసి ఉంటే ఎలా ఉండేదో ఒక్కసారి ఊహించండి ? కాని ప్రతి కథలోనూ, నవలలోనూ చివరి కొచ్చేసరికి స్త్రీ పాత్రకు దుఃఖాంతము కల్గిస్తూ, వారిమీద పాఠకుల జాలిని చూరగొనేలా సృష్టిస్తారు రచయితలు సాధారణంగా.

మీ రచనా విధానానికీ, పాత్రపోషణకీ నా హృదయపూర్వక అభినందనలు. ముందు ముందు మీ లేఖిని ద్వారా ఇంకా మధురమైన కథావాహిని వెలువడుతుందని ఆశిస్తున్నాను.

మీ జవాబు కోరడం నా విఫలమనోరథం కాదనుకొంటాను.

—సెలవు.

"మధుమూర్తి."

* * *

విజయవాడ,

2—8—63.

శ్రీ మధుమూర్తిగారికి,

నమస్తే !

మీ హృదయపూర్వక అభినందనలకు నా మనః పూర్వక కృతజ్ఞతలు. 'మోహన్' లో పరిణామం కల్పించి, శారద పాత్రను సుఖాంతం చేసిఉంటే ఎలా ఉండేదో ఒక్కసారి ఊహించుకొనమని వ్రాశారు. కాని, ఒక్కమాట. శారద పాత్రను సుఖాంతం చేసిఉంటే, పాఠకులకు ఆవిడమీద ఇప్పుడు ఉన్నంత సానుభూతి, అభిమానం, జాలి, అప్పుడు ఉండదు. మీ రన్నట్లు ప్రతి రచయితా తన స్త్రీ పాత్రల నదేవిధంగా సృష్టించడానికి బహుశా కారణం అదే కావచ్చును. నా కథానిక మీలో చలనం కలిగించినదని వ్రాశారు. సంతోషం. నా శ్రమ వృథా కాలేదన్న ఆత్మసంతృప్తి నాకు మిగిలింది. మీకు కృతజ్ఞురాలను.

నమస్తే! — శెలవు "సుధారాణి"

* * *

హైదరాబాదు,

కుమారి సుధారాణిగారికి, 5—8—63.

నమస్తే! మీరు వ్రాసిన ఉత్తరం ఇప్పుడే చేరింది. అభినందిస్తూ వ్రాసిన నా ఉత్తరానికి మీరు జవాబిచ్చినందుకు నా కృతజ్ఞత చెప్పుకోవడం అవసరమనుకొంటాను. మీ రచనలను అభినందిస్తూ అనేకమంది అనేక విధాలుగా వ్రాసిన ఉత్తరాలకు ఓపికగా తిరిగి జవాబు వ్రాయడంతో మీరు తీసుకొంటున్న సహనం, శ్రమ మెచ్చుకోతగ్గది.

ఇంతకుముందు మీ కథానికలు ప్రచురితమయిన పత్రికల తేదులు తెలియజేయండి. లేదా మీదగ్గర ఉండి, అవి పంపినట్లయితే 'మెని థ్యాంక్స్'తో బాటు తిరిగి పంపుతాను. అభినందనలు, కృతజ్ఞతలతో పరిచయమయిన ఈ స్నేహం 'కలం స్నేహం' గా రూపొందిద్దామని నా అభిలాష. అందుకు మీరూ అంగీకరిస్తారని ఆశిస్తున్నాను. 'రచయిత్రి' తో కలం స్నేహం చెయ్యాలని నాకు చాలాకాలంగా అభిలాష ఉంది. అది మీ ద్వారా తీరుతుందన్న ఆశతో మీకీ విధంగా ఉత్తరం వ్రాస్తున్నాను. ఇప్పటికి మీకు నాపేరు పరిచితమే. ఇక పోతే ప్రస్తుతం ఇక్కడ చేస్తున్న రాచకార్యం—ఉస్మానియా మెడికల్ కాలేజీలో మెడిసన్ ఆఖరి సంవత్సరం చదువుతున్నాను. ఉంటున్నది హాస్టలులోనే... హాబీలన్నీ ప్రత్యేకంగా ఏమీ లేకపోయినప్పటికీ కొన్నింటిలో కాస్త సరదా మాత్రం ఉంది. ఫోటోగ్రఫీ అంటే నాకు చాలా యిష్టం. తీరిక దొరికినప్పుడల్లా కెమేరా పుచ్చుకొని ఏ పార్కులోనికో, టాంక్ బండ్ మీదకో, తప్పితే మరే సుందర నందన ప్రదేశాలకో పరుగెడుతుంటాను.

సాహితీ ప్రపంచంలో నాకున్న పరిచయం చాలా తక్కువ. అలాగని, బొత్తిగా లేదనుకొనేరు సుమా! మీతో ఈ స్నేహం ప్రారంభించినప్పటినుండీ, అది కూడా వృద్ధి చేసుకొనడానికి ప్రయత్నిస్తున్నా నంటే మీరు నమ్మాలి.

కాని ఈ మెడిసన్ కోర్సులో ఎప్పుడూ తీరికంటూ ఉండదు. పగలు, రాత్రీ బిజీగానే ఉంటుంది మా గొడవ. చాలామంది, డాక్టరుకోర్సు చదవడం [illegible]ంలో ఒక అదృష్టమని అనుకొంటూ ఉంటారు. కాని నిజంగా ఇది చదివేవాళ్లకు తెలుస్తుంది మెడిసన్ చదవటం ఎంత కష్టసాధ్యమయిందో. ఒక అరగంట వేస్టు చేస్తే, యువతుల బోలెడంత వర్కు మిగిలిపోతుంది. ఎప్పుడెప్పుడు ఈ అయిదేళ్ళకాలం గడచిపోతుందా అని అహర్నిశలు లెక్కబెడుతూ ఉంటామంటే నమ్మండి.

అయినా, ఒక్కొక్కప్పుడు, ఇందులోని ఆనందం, మనస్సు తృప్తి మరెందులోనూ రావేమోనని కూడా తోస్తుంది. జీవితగమనంలో ఆఖరి మైలురాయి చేరుకోబోతున్న మనిషిని కూడ అతని గమనాన్ని మరికొంతదూరం పొడిగించడానికి చేసే ప్రయత్నాలు, బాధ తట్టుకోలేక, రక్షించే భారం మీదేనని కండ్లతో వ్యక్తంచేసే రోగుల జాలి చూపులు, ఇచ్చిన మందు వలన బాధోపశమనం పొంది, తృప్తిగా శ్వాస పీల్చుతూ కృతజ్ఞతను చిరునవ్వుతో చూపుల ద్వారా తెలిపే పేషెంట్ల ముఖాలు—ఇవన్నీ చూస్తుంటే మానవ జీవితాన్ని గడుపుతున్నందుకు సార్థకత పొందుతున్నామన్న తృప్తి కలుగుతుంది.

ఏమి టేమిటో వ్రాసి మిమ్మల్ని 'బోర్' కొడుతున్నాను కదూ! క్షమించండి! హృదయంలోని మాట మీకు వ్రాయాలనిపించింది.

మీ అభిరుచులు, అభిప్రాయాలు మొదలయిన వివరాలతో వెంటనే జవాబు యివ్వగలరని ఆశిస్తున్నాను.

మీ జవాబుకై ఎదురుచూచే, మీ మిత్రుడు

"మధుమూర్తి".

* *

విజయవాడ,

శ్రీ మధుమూర్తిగారికి— 20—8—63.

నమస్తే!

మీరు గతవారం వ్రాసిన ఉత్తరం చేరింది. వెంటనే జవాబివ్వలేకపోయినందుకు మరేం అనుకోకండి.

జవాబుకు ఎదురుచూస్తుంటారని అనుకొన్నాను కాని, కొన్ని కారణాంతరాలవలన వెంటనే జవాబివ్వడం కుదరలేదు. క్షమింపకోరుతాను.

మన పరిచయాన్ని 'కలం స్నేహం' గా కొనసాగిద్దామని తెలియజేశారు. ఈ విషయంలో నాకేమీ అభ్యంతరంలేదు కాని ఒక్క విషయం చెప్పదలచుకొన్నాను. ఏమిటంటే కలం స్నేహాన్ని గూర్చి నా కంతగా సదభిప్రాయం లేదు. బహుశా నా యీ అభిప్రాయం మీకు నచ్చకపోవచ్చు. మొదట ప్రతి ఒక్కరూ కలం స్నేహం అనగానే ఏదో సర్వ మానవ సోదరత్వంలాంటి అభిప్రాయాలూ, సువిశాల హృదయాలూ వెల్లడిస్తారు. కాని స్త్రీ కూడా తనూ అభిలషించి జవాబులు వ్రాయడం మొదలెట్టేసరికి ఆ తర్వాత వచ్చే ఉత్తరాలలో మెల్లిగా ప్రేమ వ్యవహారాలు పుట్టుకొస్తాయి. ఇది మామూలుగా జరిగే విషయమే. కాదంటారా? నిజంగా, సహృదయంతో ఒకరి కొకరు ఉత్తరాలు వ్రాసుకొనే పక్షంలో కలం స్నేహాన్ని చేయడం నాకూ యిష్టమే.

మీరు డాక్టరు కోర్సు చదువుతున్నారని వ్రాశారు. నాకు వైద్యవృత్తి అంటే మనఃపూర్వకమైన గౌరవం ఉంది. ఎందుచేతంటే, నిత్యజీవితంలో తోటి మానవులకు సహాయంచేసే అవకాశం డాక్టర్లకు ప్రతి క్షణమూ వస్తూనే ఉంటుంది, అయితే వారి విషయం మనసులో ఉంచుకుంటే తప్ప. అలాకాక, జీవించడం కేవలం డబ్బు గడించాడానికి మాత్రమేనని అవసానదశలో మున్న రోగుల ప్రాణాలతో మొదట ఫీజుకై పోరాడే డాక్టర్లుకూడా ఉన్నారంటే ఆశ్చర్యపడనక్కరలేదు. మీ వృత్తిని కించపరుస్తున్నానని మరోవిధంగా భావించకండి. ఉన్న విషయం వ్రాస్తున్నాను.

నేను ఇక్కడ ఆర్ట్సు కాలేజీలో అసిస్టెంటు లెక్చరర్‌గా ఉంటున్నాను. ఇక్కడికి వచ్చికూడా దాదాపు సంవత్సరంపైగా అవుతోంది. నాకు తీరిక దొరికిన సమయంలో చేతికందిన పుస్తకం చదువుతూ కూర్చొంటాను. అదే నా హాబీ. ఒక్కొక్కప్పుడు భోజనంచేసే వేళలలోకూడా నాకా విషయమే గుర్తుండదు. మంచి నవల చదివితే విందు భోంచేసినంత తృప్తి కలుగుతుంది. నాకు అన్నిటిలో నచ్చినది 'శరత్' సాహిత్యం. వీలుంటే శరత్ నవలలు చదవడానికి ప్రయత్నించండి.

'భాగ్యనగరం' చూడాలని మనసులో చాలా రోజులుగా కోరికవుంది. కాని ఎప్పటికప్పుడు వీలుపడడంలేదు. హైదరాబాద్ విశేషాలు, మీ కాలేజీ కబుర్లు తెలియజేయండి.

ఇక ఉంటాను.

నమస్తే!

"సుధారాణి."

* * *

హైదరాబాదు,

1—9—63.

కుమారి సుధారాణీగారూ!

మీ ఉత్తరం చేరింది. నెల మొదటి వారంలో ఇంటినుండి వచ్చే మనియార్డరుకంటే ఎక్కువ ఆతృతతో మీ జవాబుకై ఎదురుచూచానని వ్రాస్తే, 'అది నేను నమ్మలేను' అని వ్రాస్తారేమో మీరు! కాని ఇదిమాత్రం అక్షరాలా సత్యం. కలం స్నేహాన్ని అంగీకరిస్తూ వ్రాసిన మీ జవాబు చూచి చాలా సంతోషించాను.

హైదరాబాదు విశేషాలు తెలియజేయమని వ్రాశారు. 'భాగ్యనగరం' చూడదగిన పట్టణమే. హిందూ ముస్లిముల సమైక్యతకు నిదర్శనంగా చూపించవచ్చునిక్కడ. రెండు రకాల మతాలవారి అలవాట్లు, సంస్కృతి కనబడుతుంటాయి. అయిదేండ్లక్రితం ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తొలి రోజులనాటి హైదరాబాదుకూ, ఇప్పటికీ చాలా మార్పు వచ్చింది. కాని ఈనాటికీ మనం చదివి అర్థంచేసుకోలేని కొన్ని తెలుగు బోర్డులు కన్పిస్తాయి. వాటిపై ఉండే లిపి తెలుగుదేకాని, ఆ పదాలు డిక్షనరీలో సైతం కన్పించవు.

ఇక్కడి విశేషాలలో ముఖ్యమయింది— బహుశా మీకు తెలిసేవుంటుంది. 'సాలార్‌జంగ్ మ్యూజియం' ప్రపంచంలోని పెద్ద మ్యూజియమ్స్‌లో ఒకటైన దీనిని చూచేందుకు దేశ దేశాంతరాలనుండి ప్రజలు ఇక్కడికి రావడం, మనకు గర్వకారణం. ఇందులోని ప్రతి వస్తువును సావకాశంగా, క్షుణ్ణంగా చూడాలంటే కనీసం ఒకవారం రోజుల టైము పడుతుందంటే ఆశ్చర్యమేమీలేదు.

పచ్చటి లాన్సు, చక్కటి పూల మొక్కలతో కన్నుల పండువగా కన్పించే పబ్లిక్ గార్డెన్సు, రోజూ సాయంత్రమయేసరికి రకరకాల జంటలతో, నిండి, మదరాసు మెరినాబీచ్‌ని గుర్తుకుతెచ్చే హుస్సేన్ సాగర్ ట్యాంక్‌బండ్— ఇవి హైదరాబాద్‌కు ప్రత్యేక ఆకర్షణలు. ముక్కోటి ఆంధ్రుల రాజధాని

వూహించని నిజాలు

భాగ్యనగరం' ఇంకా రోజు రోజుకి క్రొత్త రంగులు సంతరించుకొనడానికి ప్రయత్నంచేస్తున్నది.

హైదరాబాదును గూర్చి వ్రాస్తున్నప్పుడు మరో ముఖ్యవిషయం మరిపోకుండా వ్రాయవలసి ఉంది. అదేమిటంటే ఇక్కడి సిటీ బస్సుల ప్రయాణం. బస్సు వచ్చేంతవరకు, తాపీగా ఏర్పడిన 'క్యూ' బస్సువచ్చేసరికి హఠాత్తుగా చెల్లాచెదరవుతుంది. దిగేవారికి దారినివ్వమనిగాని, ఒకరినొకరు తోసుకోకుండా మెల్లిగా ఎక్కమనిగాని చెప్పే ఉదారత్వం కనబర్చరు కండక్టర్లు. ఆ మనిషి యుద్ధంలో జయించి, లోనికి పోగలిగిన కండబలం ఉన్నవాళ్లు మాత్రమే, చివరకు ఒళ్లు హూనమయి బస్సులో ఎక్కగలుగుతారు. ఇక బస్సులంటారా ? పొరబాటుగానైనా బస్సు ఎక్కబోయేముందు, ఇంజన్‌వైపు చూచామంటే బస్సెక్కడానికి ధైర్యంచాలదు. సగం తెరచిన ఉంచిన బోనెట్‌లో నుండి, డబడబమని మిల్లుగొట్టంకన్నా మించిన చప్పుడు,— టర్మినస్‌లోనయినా ఇంజన్ ఆపుచేసే అవసరం ఉండదు. ఎందుచేతనంటే, ఈ ఇంజన్లు ఆపుచేస్తే తిరిగి స్టార్టు అవుతాయన్న నమ్మకం ఉండదు. కాని ఇప్పుడిప్పుడే ప్రవేశపెడుతున్న 'డబుల్ డెక్కర్లు' సౌకర్యంగానే ఉన్నాయికాని ఉన్నవి చాలా తక్కువ.

హైదరాబాదు చూడాలని చాలా రోజులుగా మనసులో ఉందని వ్రాశారు. ఎలాగో వీలు చూచుకుని ఓ ట్రిప్ ప్రయత్నించండి. మిమ్మల్ని హృదయపూర్వకంగా మీ ఈ స్నేహితుడు ఆహ్వానిస్తున్నాడు.

ఇప్పటికే ఉత్తరం పెద్దదయిపోయింది· కాబట్టి కాలేజి కబుర్లు మరో ఉత్తరంలో వ్రాస్తాను.

మీరు మరలా కథానికలేమయినా వ్రాశారా? శరత్ సాహిత్యం చదివేందుకు ప్రయత్నిస్తున్నాను.

మీ జవాబుకై ఎదురుచూస్తూ

మీ మిత్రుడు
"మధుమూర్తి."

* * *

విజయవాడ,
12—9—63.

శ్రీ మధుమూర్తిగారికి—

వెరీసారీ ఫార్ లేట్ రిప్లయింగ్. అనుకోకుండా ఆలస్యమయిపోయింది. హైదరాబాదును గూర్చి వ్రాసిన మీ వర్ణన చాలా బాగుంది. సాహిత్యంలో పరిచయం తక్కువని వ్రాశారుకానీ, ఈ విమర్శ చూస్తే ఏ జర్నలిస్టో వ్రాసినలాగుంది.

మీ ఆహ్వానానికి చాలా థాంక్స్. ఎప్పుడో వీలుచూచుకుని ఓసారి రావడానికి తప్పక ప్రయత్నిస్తాను.

ఏమిటో ! లైఫ్ బోర్‌గా ఉందండీ ఇక్కడ. తెల్లవారింది మొదలు నిదురించేవరకు ప్రతిదీ మెకానికల్‌గా జరిగిపోతూవుందే తప్ప ఆశక్తి ఏమీ కనిపించడంలేదు. అందుకు ఒక ముఖ్య కారణం, విజయవాడ, ఇటు 'కాస్మోపాలిటన్ సిటీ'గా కాని, లేక అటు చిన్న బస్తీగాకాని కాక అంతర్మధ్యంగా ఉండటమేనని తోస్తుంది.

ఎందుకో ! ఏమీ తోచనపుడు 'ఈ జీవితానికి అర్థం ఏమిటో? అంతు తెలియని ఈ గమనానికి గమ్యస్థానమేది? అన్న ప్రశ్న నాకు తెలియకుండానే వేధిస్తుంది. యుగయుగాలనుండీ తరతరాల మానవుడి ఆంతర్యాన్ని ఈ ప్రశ్న బాధిస్తూనే ఉంది. కానీ చిత్రమేమిటంటే ఈ ప్రశ్న నాటికీ నేటికీ అలాగే ఉంది. ఎంతోమంది వేదాంతులు, తాత్వికులు, సైంటిస్టులు ఈ ప్రశ్న కర్థం ఏమిటో సాధిద్దామని ప్రయత్నంచేసారు....... చేస్తున్నారు..........కాని జవాబు ఇంకా దొరికినట్లులేదు.......బహుశా దొరకదేమోకూడా? అని అనిపిస్తున్నది నాకు ! ఏమిటో వేదాంతం అని నవ్వుకొంటున్నారు కదూ !

ఇప్పుడే శరత్ 'బడదీది' పూర్తిచేశాను. ఇదివరకొకసారి చదివినా, మరలా చదవాలనిపించింది. శరత్ సృష్టించిన "మాధవి" పాత్ర నాకెంతో ఇష్టమైంది. పుస్తకం పూర్తయేసరికి ఆవిడపై జాలితో రెండు వేడికన్నీటి బొట్లు ఆఖరి పేజీపై పడక తప్పవు. జీవితంలో మాధుర్యమంటే ఏమిటో చవిచూచే యువ్వనపు తొలిరోజులు ఆరంభమయేసరికి, ఆనందం అనుభవించే అవకాశం శాశ్వతంగా త్రుంచివేసింది విధి. మోడువారిన ఆమె జీవిత పథం 'సురేన్' ప్రవేశంతో ఓ మలుపు తిరిగింది. నిర్వికారుడైన సురేన్‌లోకూడా ప్రేమను సృష్టించగలిగిన ప్రేమైకమూర్తి 'మాధవి' కాని కనీసం నోరు తెరచి, ఆప్యాయంగా మాట్లాడటానికి గూడా అడ్డువచ్చే యింటి ఆచారాలు, సంఘపు కట్టుబాట్లు— వీటి మధ్య ఆ లేతస్త్రీ హృదయం ఎంత బాధపడి ఉంటుందో కళ్లకు కట్టేటట్లు వ్రాయగలిగాడు శరత్ బాబు. వెల్లడిచేసుకోనోచని ప్రేమను హృదయంలో దాచుకుని, అనుక్షణం క్షోభచెందేకంటే, ప్రేమ కడ్డులేని పరలోకంలో ఒకటిగా కలుసుకొనడం మేలని, నవలాంతంలో ఆ మూగ ప్రేమికులిరువురికీ మరణం కల్పించి, మరో లోకంలోనయినా ఐక్యమయే అవకాశం కల్పించాడు శరత్.

మీరు 'బడదీది' చదివారా? లేకుంటే చదవడానికి ప్రయత్నించండి !

ఏదో వ్రాద్దామనుకున్నా, ఎందుకో ఈ వేళ, మనసు చాలా బరువుగా ఉంది, కలం ముందుకు సాగడంలేదు.

మీ హాస్పిటల్ విశేషాలు, కాలేజీ కబుర్లు వ్రాయండి.


ఉంటాను.
నమస్తే !
"మధురాణి."

* * *

హైదరాబాదు,
21—9—63.

కుమారి మధురాణీ !

మీ ఉత్తరం చేరింది. శరత్ 'బడదీది'పై మీరు వ్రాసిన విమర్శ చదివిన తరువాత, ఆ పుస్తకానికై ప్రయత్నించి, తెచ్చి, చదివాను. మీరన్నట్లు, పాఠకుల సానుభూతి చూరగొనేలా హృదయంగమంగా చిత్రించబడింది 'మాధవి' పాత్ర. "మాధవి"పై మీరు చూపిన జాలి, మీరు వ్రాసిన తీరు చూచేసరికి, మనస్సులో ఏదో మూల ఒక్క క్షణం ఓ చిన్న అనుమానం తొలుక్కుమంది,



"నన్ను విజయవాడలో రైలెక్కించావే, మళ్లీ నేను దిగేలోపల నువ్విక్కడికెలా వచ్చేశావ్?"
"నడిచే వచ్చేశానండి."

కాని అది భ్రమ అని, ఆ మరుక్షణమే తెలుసుకున్నాను.

రెండు రోజుల క్రితం హాస్పటలులో మా వార్డులో ఓ సంఘటన జరిగింది. దానినిగూర్చి ఆ రోజే మీకు వ్రాయాలనుకొన్నాను. మొన్నటి దినం అర్ధరాత్రి, సుమారు పద్దెనిమిది— ఇరవై సం.లు వయస్సున్న 'అనూరాధ' అని ఓ అమ్మాయి చాలా ప్రాణాపాయ స్థితిలో చేర్చబడింది. వార్డులో చేర్చేటపుడు స్పృహకూడా లేదు. అసలు కేసేమిటంటే— ఆ అమ్మాయి ఎదురింటి కాలేజి అబ్బాయి చూపిన 'ప్రేమ' అనే మోహంలోపడి, తత్ఫలితంగా గర్భవతి అయింది. ఇక ఆ పరిస్థితిలో తనను వివాహం చేసుకోమని బ్రతిమాలగా, నిర్దాక్షిణ్యంగా తిరస్కరించి, అడ్రసులేకుండా పరారు అయ్యాడు ఆ ప్రబుద్ధుడు పాపం! గత్యంతరంలేక విషంతీసుకుని ఆత్మహత్యా ప్రయత్నంచేసింది అమ్మాయి. ఎలాగో తల్లిదండ్రులా విషయం కనుక్కొని హాస్పిటలుకు చేర్పించారు. మధ్యమధ్యలో స్పృహ వచ్చినపుడు 'కుమార్'! అని కలవరించేది. ఆవిడ బ్రతుకు నాశనంచేసిన ఆ వ్యక్తిని తల్లిదండ్రులు నిందిస్తూంటే, అట్టి పరిస్థితిలోకూడా 'అతడినేమీ అనవలదని, తప్పు తనదేనని' అతడి తరఫున వేడుకునేది. ఎంత ప్రయత్నించినా, ప్రాణం పోయడం మానవ మాత్రులైన డాక్టర్ల చేతుల్లోలేదని విధి మరోమారు నిరూపించింది. అతడిపేరు అస్పష్టంగా కలవరిస్తూ, కన్నుమూసింది, చివరకు ఆ అభాగ్యురాలు అక్కడే వుండి అదంతా చూస్తున్న నాకు చాలా ఆశ్చర్యంవేసింది సుధారాణీ!

తన నూరేళ్ళ జీవితాన్ని భగ్నంచేసి, ప్రేమించి, మోసగించిన ప్రియుడిని ఇతరులు నిందిస్తూంటే విని సహించలేకపోయిందా స్త్రీ హృదయం. ఒకప్పుడు తన హృదయాన్ని దోచుకుని, తనలో ప్రేమజ్యోతిని వెలిగించి, ఆనంద పారవశ్యంలో మధుమధుర స్వప్నలోకాల సౌధాలు చూపిన తన ప్రియుడు, తనను ఎంత నిర్దయగా నిర్లక్ష్యంగా కాలదన్నినా, అంతర్యంలో అతడినిగాని ప్రేమను ఇంకా చావలేదు ఆ నారీ హృదయంలో.

ఒకనాడు నేనూ అలాగే అనుకున్నాను సుధా రాణీ! ఆడవారి అంతర్యం కరుణాపూరితమని, వాడిపోతున్న బ్రతుకును స్నేహం నందనవనం చేయగలదని తలచాను. అలా అనుకొనే నా హృదయాన్ని 'సుజాత'కు అంకితమిచ్చాను. ఆవిడ సహచర్యలు తప్ప ఈ విశాల విశ్వంలో ఆనందం ఇవ్వగలిగింది మరేదీ లేదని భావించాను. అవే తోడిదే లోకం అని భ్రమపడ్డాను.

'నిన్ను నేను ప్రేమించలేను సుధా! జన్మ జన్మలకైనా నీవే నా హృదయేశుడు కావాలని కోరుకొంటున్నాను' అని తీయని పలుకులు పలికిన సుజాత ఒకనాడు. కన్నీటితో, 'మర్చిపో! సుధా! విధి మనకు అనుకూలించలేదు. నేను నిస్సహాయురాలను. నిన్ను వదలి జీవించలేనని తెలుసు; కాని చేయగలిగింది, చేసి మనగలిగింది ఏమీలేదు. నన్ను మరిచిపో! సుధా!' అనిచెప్పి, ఆ విధాతను నుండి తీసుకుని చూసేసరికి మాయమయింది నా సుజాత.......కాదు.......కాదు.......సుజాత.

"నీవులేని ఈ బ్రతుకు అనవసరం" అని పలికిన సుజాత ఈ మాటలు ఎలా అనగలిగిందో అర్థం కాలేదు. ప్రకారంగా సాగిపోయే నా జీవన యానంలో ప్రవేశించి, నా హృదయాన్ని దోచుకొని, చివరకు నా గమనాన్ని లక్ష్య విహీనంగాచేసి మాయమయిన ఆ స్త్రీని ఎలా మర్చిపోగలను సుధారాణీ!

మరచిపోదామని ఎంతో ప్రయత్నించాను. కాని నిర్ధ్యపడలేదు. అయినా చేయగలిగిందేమీలేదు గనుక, ఇలా దారితప్పిన పాంథుడిలా, సతికి వేస్తున్నాను భగ్న జీవితాన్ని.

నా బాధలో పాలుపంచుకుని, నన్ను బాధా రహితుడిగా చేయగలిగిన వ్యక్తి ఇక నా జీవితంలో

ఉటెన్ని పడలేరేమో ? నిజాలోలాకాక, ప్రేమించిన వ్యక్తి కోసం, ఇంత ఆత్మార్పణమేసిన వ్యక్తిని చూసే సరికి నాలో పాత గాయం మళ్ళీ రేగింది.......

ఓ ! అయామ్ సారీ ! మీరేదో సరదాగా కాలేజి కబుర్లు వ్రాయమంటే, ఏమిటో స్వంత గొడవ వ్రాసేశాను. ఈ పాటికి మీకు చదవలేక తల నొప్పి వచ్చివుంటే, క్షమించి, ఓ 'సారిడన్' వేసుకుని కాఫీ త్రాగండి.

మరో చిన్న కోరిక ! మీరు అన్యథా భావించక పోతే దయచేసి మీ ఫోటో పంపమని కోరుతున్నాను. నిస్సారంగా బ్రతుకుగడిపే నాలో చైతన్యం కల్గించిన మీ మూర్తిని చూడాలని ఉంది. పంపుతారు కదూ !

మీ జవాబుకూ, ఫోటోకు ఎదురుచూస్తూ,

మీ మిత్రుడు

"మధుమూర్తి"

* * *

విజయవాడ,

2—10—63.

శ్రీ మధుమూర్తిగారికి—

నమస్తే ! మీ ఉత్తరం నాకు చాలా బాధ కలిగించిందంటే నమ్మండి. జీవితమంటే ఏమిటో ఎరగకుండానే ఈ ప్రపంచంనుండి ప్రయాణించి, జారుకున్న అభాగ్యురాలు అనూరాధపై జాలి కల్గింది. కాని అంతకంటే విషాదపూరితమయిన మీ గత చరిత్ర చదివిన తరువాత మీపై హృదయంలో నిండైన సానుభూతి నెలకొనింది. తమాషాగా ఎదుటివారిని నవ్వించేలా ఉత్తరాలు వ్రాసే మీలో అంత విషాదం దాగుందని ఆశ్చర్య పోయాను. జీవితంలో మరీ అంతగా నిరుత్సాహ పడకండి ! పడినా మనం చేయగలిగిందేమీ లేదు కదా !

ప్రోడైన మీ జీవనలత తిరిగి ఏనాడో చిగురింపకపోదు. మేఘావృత్తమైన మీ జీవితాకాశం మరలా ఏ మధుమధుర క్షణాన్నో నైర్మల్యం కాకమానదు. కాబట్టి ఆ ఆశతోనే జీవించండి. జీవితంలో ఏదో ఆశ, కోరిక లేనినాడు ఈ జీవన రథం ముందుకు సాగదు.

మనసారా మిమ్మల్ని ప్రేమించి, మీరే లోక మని భావించిన ఆ ప్రేమమూర్తి, పరిస్థితులెంత బలవంతంచేసే ఉండకపోతే, హృదయాన్ని బలి పెట్టి ఉంటుందో ఆలోచించండి. మీతో తనను మరిచిపొమ్మని చెప్పగలిగింది కాని ఈ నాటికికూడా ఆమె అంతర్యంలో మీ మూర్తి చెరగని ముద్రగా కన్పిస్తుంది. స్త్రీ హృదయం పాషాణమని మీరు అనుకోవడం పొరబాటు. అందులోనూ ప్రేమించిన వారి విషయంలో.

నిస్సారంగా బ్రతుకు వెళ్ళదీసే మీలో చైతన్యం కల్గించిన నా మూర్తిని చూడాలని ఉందని వ్రాశారు. కాని మీరలా అనుకోవడం పొరబాటే మోనని తలుస్తున్నాను. నిజంగా, అలా అయితే నేను చాలా అదృష్టవంతురాలినని అనుకోవలసి వస్తుంది. మీ హృదయం విప్పి, నా ముందుంచిన తర్వాత, స్వవిషయాన్నికూడా మీతో చెప్పడం సమంజసం అని భావిస్తున్నాను.

నేను ఈ విశాల విశ్వంలో ఏకాకిని.......... మధుమూర్తిగారూ ! ఏకాకిని.....చిన్నతనంనుండీ

ఊహించని నిజాలు

ఎన్ని రకాల కష్టాలనుభవించవచ్చునో, అన్నీ చవి చూచాను. ఊహ తెలిసిన నాటినుండీ సవతి తల్లి చేతులలో పెరిగాను. రోడ్లో అడుక్కునే భిక్షగాళ్ళైనా నలుగురమ్మలు ఎక్కువగా పెట్టిన నాడు కడుపునిండా తినగలరేమోకాని, నేను మాత్రం ఆ రోజుల్లో తృప్తిగా భోంచేసి ఎరుగనన్నమాట మొదటిసారిగా మీతో చెవుతున్నాను. ఈ ఒక్క ఉదాహరణ చాలు ! నేనెలాంటి పెంపకంలో పెరిగి పెద్దదానినయానో ఊహించుకోడానికి ! మాపిన్ని మాట కెదురుచెప్పే ధైర్యంలేక, నన్నుచూసి చాటుగా కండ్లు తడిచేసుకునేవాడు మా నాన్న. స్కూల్ఫైనల్ చదువుతుండగా, అంటే పదమూడు పద్నాలుగేండ్ల వయస్సున్నప్పుడు, నాకు తెలియకుండానే, నా ఇష్టాయిష్టాలు లెక్కజేయకుండానే నా వివాహం జరిపించారు. లోకమంటే ఏమిటో పూర్తిగా తెలియకపోయినా, జీవితమంటే ఇది కాబోలునని వూహించుకునే జ్ఞానం అప్పుడప్పుడే ప్రవేశించే వయస్సు అది. అప్పటికి రెండు వివాహాలయి, కళత్రాలను పోగొట్టుకున్న మమారు

డాక్టర్ : ఏదీ ఆఁ ! అని నోరు తెరవండీ !

సేట్ : అబ్బే ! నేను పరీక్ష చేయించుకోటానికి రాలేదండీ ! మీ రివ్వాల్సిన బాకీ వసూలుకు వచ్చాను.

డాక్టర్: ఆ !?!

ఎం. రాంమోహన్ (తెనాలి)

యాభై ఏండ్లున్న బాలకుమారుడు నాకు తల కూర్పబడిన భర్త. పరాయి సంబంధమయితే వేలకు వేలు కట్నాలు పోసి, పెండ్లి చేయవలసివస్తుందని, తనకు దూరపు బంధువయిన అతనికిచ్చి ముడి పెట్టింది మా పిన్ని. కాని నా స్కూల్ఫైనల్ పూర్తయేలోగానే, హఠాత్తుగా ఓ రోజు, ఇహ లోకం చాలించాడు నా భర్త అనబడే 'అతడు'. తరువాత కార్యక్రమం యథాతథంగా జరిగిపోయింది. అప్పట్లో జరుగుతున్న దేమిటో నాకు అంతగా బాధ కల్గించలేదు. కాని కాలంగడచి వయసు వచ్చే సరికి నాకు జరిగిన అన్యాయమేమిటో తెలిసి వచ్చింది. నాన్నగారుమాత్రం నన్ను చూచి చాలా క్రుంగిపోయారు. నా భవిష్యత్తు గూర్చి ఆలోచించి మా పిన్నితో గట్టిగావాదించి, నన్ను కాలేజీలో చేర్పించి చదివించారు. కనీసం ఆ అదృష్టంకూడా లేకుంటే, నాజీవనపథం ఏ విధంగా ఉండేదో ఊహించుకుంటేనే భయంవేస్తుంది. నాకు !

వివాహమంటే ఏమిటో తెలియని వయసులో వివాహమయింది. భర్త అంటే ఏమిటో తెలుసుకోక ముందే, యుక్తవయసు రాకముందే 'విధవ' నయ్యాను. జీవితంలో ఆనందం అనుభవించటానికి నలుగురిలాగా బ్రతకడానికిగాని నేను అనర్హురాలినని

బిరుదం నా మీద ముద్రవేసింది. నిజంగా నేనర్హు రాలినా? కాదా? అన్న విచక్షణ అవసరంలేదు ఈ లోకానికి.......బండబారిన నా హృదయం రెచ్చి పోయింది. నేనే విధంగా విధవనో, ఆనందాన్ని కనర్హు రాలినో చూపమని విరుచుపడ్డాను. తత్ఫలితంగా బొట్టూ, కాటుక పెట్టుకుని తలలో పూలు ముడిచాను. లోకం నవ్వుతుందని పిన్ని నన్ను చాలా హింసించింది. ఇంట్లో వేలుచూపితే బయట కాలు చూపుతారన్నట్టు ఇంట్లోని మనుషులే నన్నర్థం చేసుకోలేక పరిహసిస్తే ఇక లోకం ఊరు కొంటుందా? నానారకాల దుయ్యబట్టింది. కాని నేను లక్ష్యపెట్టలేదు. కన్యగానే ఉన్న నేను 'విధవ'నే మాత్రం కాదని వాదించాను......ఎలా గైతేనేం నా పట్టుదల, నాన్న ప్రోత్సాహంవలన ఎం.ఏ.లో చేరి పూర్తిచేశాను. కాని ఎంతో కష్టపడి కష్టనిష్ఠూరాలకు, నిందలకు, బాధలకు వోర్చి, చదివించిన నాన్న నా చదువు అయిపో అవడంలోనే, హఠాత్తుగా ఓ రోజు కన్నుమూశారు. ఇక ఆ తర్వాత ఆ ఇంట్లో ఉండ బుద్ధెయ్యలేదు నాకు. పేపర్లో చూచిన ఒక అడ్వర్టైజ్మెంట్కు అప్లై చేశాన్నా. కొనను. ఇక్కడి ఆర్ట్సు కాలేజిలో అసిస్టెంటు లెక్చరరుగా పోస్టు చేశారు. దాదాపు సంవత్సరంనుండీ ఇక్కడే ఉంటున్నాను.

మీరు చెప్పండి మధుమూర్తిగారూ ! నేను చేసిన పని సమంజసమైనదో, కాదో? ఈ విశాల జగతిలో 'నా' అని చెప్పుకొనేవారు ఎవరూలేని నిస్సహాయురాలిని నేను. సుఖానికీ, దుఃఖానికీ నాతో పాలుపంచుకొనేవారు లేరు. గతాన్నిగూర్చి ఆలోచిస్తుంటే, ఒక్కొక్కసారి బ్రతుకుపై విసుగేస్తుంది. భయం పుడుతుందికూడా !

ఆకలితో ఉన్నవాడే ఆకలి బాధను గుర్తించ గలడన్నట్లు, బాధలతో నిండిన నేను మీ హృదయ వేదనను అర్థంచేసుకొనగలిగాను..........అయినా బాధపడి మనం చేయగలిగిందేమీ లేదు కనుక అను క్షణం చింతించకండి !

దారితప్పిన బాటసారిలా జీవనయానం సాగించే మీలో వ్యథిత హృదయనైన నేను చలనం కలిగించానని మీరు వ్రాసింది చూచి ఆశ్చర్యపోయాను. ఆశ్చర్యమేకాదు. ఎంతో సంతసించాను కూడా.

నా ఫోటో చూడాలని ఆతృతతగాఉందని వ్రాశారు. ఇందుతోబాటు నా ఫోటోను పంపుతున్నాను. ఫోటో చూచి, నన్నుగూర్చి మీ అభిప్రాయమేమిటో వ్రాస్తారు కదూ ! ఈ ఉత్తరం చేరిన తరువాత జవాబుతోబాటు, మీ ఫోటోకూడా తప్పక పంప గలరని ఆశిస్తున్నాను.

ఇక ఉంటాను.

నమస్తే !

"సుధారాణి".

హైదరాబాదు,

9—10—63.

డియర్ సుధారాణీ !

సాహసించి, ఇలా సంబోధిస్తున్నందుకు అన్యథా తలచరని భావిస్తున్నాను. మీరు వ్రాసిన విషయాలు సాంతంగా పరిశీలించి, మీరు పొందిన క్షోభ ఎటువంటిదో తల్చుకొన్నప్పుడు నిజంగా నా హృదయం తపించింది. మనం ఇరువురం

జీవితంలో విధిచేత మోసగించబడిన వాళ్లం.

మీతో ఈ స్నేహం అభివృద్ధి అవుతున్నకొలదీ నా మదిలో మిమ్ములను చూడాలన్న కోరిక మరింతగా హెచ్చుతోంది. బాధాపూరితమయిన మీ హృదయంతో నా మనసు ఏవేమో మాట్లాడాలని వువ్విళ్లూరుతోంది. మిమ్ములను చూడకపోయినా మీ రూపం నా కండ్ల ఎదుటే నిల్చినట్లు వూహించుకుంటున్నాను. ఆ ఊహ నిజంచేసుకోవాలన్న వాంఛ బలీయంగా ఉంది. ఆ మధుర క్షణంకోసం అత్యంత ఆశతో ఎదురుచూస్తున్నాను.

రాబోయే ఆదివారం అంటే పదమూడవ తేదీ నాడు ఇక్కడనుండి మదరాసు వెళ్లవలసిన పని ఏర్పడింది. ఆ విషయమటుంచి, విజయవాడ మీదుగా ప్రయాణం చేయబోతున్నానన్నమాట నన్ను ప్రయాణానికి తొందర చేస్తున్నది. ఆదివారం రాత్రి ఇక్కడ బయలుదేరబోయే జి.టి. ఎక్స్‌ప్రెస్‌లో స్లీపర్ బెర్తు బుక్‌చేశాను. బెర్తు నెం. 27.

నా ఈ ఉత్తరం మిమ్ములను ఆదివారం రాత్రి స్టేషనులో కలుసుకునేందుకు ఎదురుచూచేలా చేస్తుందని ఆశిస్తున్నాను.

'మోర్ ఇన్ పర్సన్,'
మీ "మధు".

* * *

ఉత్తరంచూచి ఆశ్చర్యపోయాడు కృష్ణమోహన్ ఉరఫ్ సుధారాణి. ఇన్నాళ్లూ ఏదో సరదాకోసం 'సుధారాణి' అన్న పేరుతో ఈ కలం స్నేహం చేశాడు కాని ఇలా ముఖాముఖి కలుసుకొనవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఊహించలేదు. అప్పట్లో తనకున్న ఉద్దేశం— 'సుధారాణి' పేరుతో రచనలు చేస్తున్నది నిజంగా స్త్రీయేనని వూహించి, ఈ కలం స్నేహం ప్రారంభించిన 'మధుమూర్తి'తో సరదాగా కొంత కాలం 'ఉత్తరారామాయణం' సాగిస్తామనుకున్నాడు. గాని, దీని పర్యవసాన మేమిటని ఆలోచించలేదు.

పాపం ! మధుమూర్తి 'సుధారాణి'ని చూడాలని ఎంత ఆతృతపడుతున్నాడో, చూడబోతున్నందుకు ఎంత తహతహలాడుతున్నాడో అతని ఉత్తరంలో ప్రతి అక్షరం చెబుతోంది. రేపు సుధారాణి అన్న వ్యక్తి స్త్రీకాదని తెలిస్తే............? అసలే జీవితంలో ఇదివరకు స్త్రీచేత మోసగింపబడినవాడు. ఆ గాయంపై మళ్లీ ఇది కారం జల్లినట్లు.......

"తను విధవననీ, లోకంలో నిస్సహాయురాలిననీ కల్పించి వ్రాసినది నిజమేనని భ్రమిసి, తనకు చేయూత నిచ్చి నిలబడేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పదల్చుకొన్నాడేమో?......... సరదాకని తను చేసిన ఈ పని అవతలి వ్యక్తి హృదయంతో, అతని జీవితంతో ఆటలాడుతున్నట్లు అయింది !

...........ఆలోచించే కొలదీ కృష్ణమోహన్‌కు చాలా పశ్చాత్తాపం కలిగింది. తను చేసిన పొరబాటు తెలిసివచ్చింది.........కాని అందుకేవిధంగా మధుమూర్తిని క్షమాపణ వేడుకోవాలో తెలియడంలేదు.........పోని వెళ్లి కలుసుకొనడం మానేస్తే.......?....... ఊహూ ! అతడు మరింత బాధపడవచ్చు. అత్యంత ఆశతోవచ్చిన అతని హృదయం నిరాశాఘాతానికి తట్టుకోలేక పోవచ్చు ..... కాబట్టి కలుసుకొని యదార్థం చెప్పి, అతనిని క్షమించమని కోరడం కన్న చేయ గలిగింది ఏమీ లేదని చాలా బాధపడుతూ, నిశ్చయం చేసుకొన్నాను ఆఖరికి.

* * *

ఆదివారం రానే వచ్చింది. పగలంతా అదే ఆలోచనలతోనే గడిపి వేశాడు కృష్ణ. ఎలా క్షమాపణ వేడుకోవాలో నన్నది అనేక సార్లు తనలో తాను రిహార్సు చేసుకున్నాడు.

జి. టి. వచ్చేసరికి రాత్రి మూడవుతుంది కనుక భోంచేసి, సెకండు షోకి (పద్దెనిమిది వేల అడుగులకు పైగా పొడవున్నది సెలక్టు చేసుకొని) వెళ్లి, అక్కడి నుండి స్టేషను చేరుకున్నాడు.... మూడున్నరకి — ప్లాటు ఫారాన్ని కోలాహలం చేస్తూ జి. టి. వచ్చి ఆగింది. హడావిడిగా స్లీపింగ్ కోచ్ వైపు త్వరత్వరగా అడుగులు వేసి కంపార్టుమెంటులోని కెళ్లాడు కృష్ణ. తెల్లవారు జాము అవటం మూలాన, అందరూ హాయిగా, అనేక భంగిమల్లో బెర్తులపై పడుకొని నిద్ర పోతున్నారు. బెర్తు నెంబరు చూచుకొంటూ ఇరవై యేడవ నెంబరు చేరుకొని బెర్తువైపు చూచే సరికి ఆశ్చర్యపోయాడు. అక్కడ వున్నది మధుమూర్తి కాదు కదా ! మరే పురుషమూర్తి కాదు.

దాదాపు ఇరవై సంవత్సరాలున్న అందమైన అమ్మాయి, కూర్చుని, కిటికీలోనుండి తల బయటకు పెట్టి చూస్తూ వుంది. ఎవరి కొరకో వెదుకుతున్నట్లు ఆవిడ చూపులే చెబుతున్నాయి.

" ఎక్స్ క్యూజ్ మీ ప్లీజ్ ! " అని మెల్లిగా పలకరించాడు కృష్ణ. పలకరింపుతో వులిక్కిపడి, ఇటు చూచి, కాస్త తానూ తత్తర పడింది.

' ఏమిటి ? ' అన్నట్లు నఖశిఖ పర్యంతం ఓసారి వీక్షించింది అమ్మాయి, పలకరించిన అబ్బాయిని.

" ఈ ట్రెయిన్‌లో ఇక్కడ 27 నెం. బెర్తుపై మా ఫ్రెండు మధుమూర్తి అన్నతను వస్తానని వ్రాశాడు. అతనిని కలుసుకొనడానికి వచ్చాను. కాని......" కొంత ఇంగ్లీషులోనూ కొంత తెలుగులోనూ కలిపి, తడబడుతూ అన్నాడు కృష్ణ.

" ఓ ....' మధుమూర్తి ' కోసం వచ్చారా ? ....మీరు ... ? " ఎవరన్నట్లు అర్థాంతరంగా ఆపింది.

" నేను ఆయన స్నేహితుడిని లెండి. నాపేరు కృష్ణమోహన్ ...... ఇంతకూ అతడు వచ్చాడా? లేదా ? "

"మధుమూర్తి మా అన్నయ్యే లెండి. కారణాంతరాల వలన అతడు రావడం కుదరలేదు. అందుకని నేను వెడుతున్నాను. విజయవాడ స్టేషనులో తనను కలుసుకొనడానికి తన స్నేహితురాలు ' సు ధా రా ణి ' అన్న ఆవిడ వస్తుందని నాతో కొన్ని కబుర్లు చెప్పి పంపాడు. కాని మీరు వస్తున్నట్లుగా ఏమీ చెప్పలేదే ? "

" ఓ ! ఐసీ ! మధుమూర్తిగారి చెల్లెలన్నమాట మీరు ! వెరీ గ్లాడ్ టు మీట్ యూ ! ..... బై ది బై ..... ముఖ్యమైన విషయమేమిటంటే ఆ ' సుధారాణి ' అన్న వ్యక్తిని నేనే."

" ఆ ! ...." ఆశ్చర్యంగా, ఆపాదమస్తకం పరీక్షగా చూసింది.

" క్షమించాలి..... అసలు జరిగిందేమిటంటే ' సుధారాణి ' అన్న పేరుతో రచనలు చేస్తూంటాను. అది చూచి, మీ అన్నయ్య, నేను స్త్రీనే కాబోలునని కలం స్నేహం ప్రారంభించాడు. ఏదో సరదాగా నేనూ ఇంతకాలం సుధారాణి పేరుతో జవాబులు వ్రాస్తుండే వాడిని. ఇలాగే ఇప్పటి వరకు గడచింది. కాని సుధారాణి స్త్రీయేనని మీ అన్నయ్య వూహించుకొంటూనే వున్నాడు. తను ఈ రోజు మద్రాసు వెడుతున్నాననీ, తనను తప్పక స్టేషనులో కలుసుకోమని వ్రాశాడు. అతని వుత్తరం చూస్తే, సుధారాణిని కలుసుకో


56 వ పేజీ చూడండి

ఇంటింటి పజ్యాలు

ఆరుద్ర

రమాపతి-సీతాపతి-లక్షింపతి

దేవుడంత గొప్పవాడు జెపానులో హీరో హిటో
మాయింట్లో నేను కూడా యథాశక్తి డిటో
పేరేమిటో తెలియనివాడు ఇప్పటికీ అగస్త్యభ్రాత
పెళ్ళాం చుట్టాలవల్ల నాకూ అదే వ్రాత
మన అమ్మాయి మగడు
మరే పేరుకీ తగడు.



'భక్తరామదాసు'లో కన్నాంబ, నాగరాజు, నాగయ్య,



'గౌరి ప్రొడక్షన్ నెం. 3' లో జయంతి, ప్రభాకరరెడ్డి.

సినిమా వార్తలు

సాంఘిక చిత్రం

గోకుల్ ఆర్ట్సు థియేటర్సువారు మరాఠీ కథ ఆధారంగా సాంఘిక చిత్రం నిర్మిస్తున్నారు. ఈ చిత్ర నిర్మాణం ఫిలిం సెంటర్ స్టూడియోలో జరుగుతుంది.

ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు, రేలంగి, గుమ్మడి, నాగయ్య, చలం, నాగభూషణం, సీతారామయ్య, మాస్టర్ రవి, కృష్ణకుమారి, గిరిజ, చంద్రకళ, హేమలత, రాధాకుమారి మొదలగువారు నటిస్తున్నారు.

ఈ చిత్రానికి రచన : బొల్లిముంత శివరామ కృష్ణ, సంగీతం : టి. వి. రాజు, ఛాయ : రామ చంద్ర, కళ : కె. నాగేశ్వరరావు, కూర్పు : జి. డి. జోషి, నిర్మాత : దోనేపూడి కృష్ణమూర్తి, దర్శకత్వం : బి. ఎస్. నారాయణ.

శ్రీ వాణీఫిలింస్ 'నాదీఆడజన్మే'

జమీందారు భవనం ముందుగేటు ముందు సింహాద్రి అరటిపండ్ల పెడలను, స్వీట్సు పేకెట్ పట్టుకొని నిలబడి "చంద్రాపురం జమీందార్"— "పార్వతీ విలాస్" అని చదువుతాడు. "ఇంతపెద్ద ఇల్లు కట్టుకొని బోర్డు ఇంత చిన్నది వేశారేం? నా షాపుకి వేసిన బోర్డే నయం. నాకే ఇంత పెద్ద ఇల్లు ఉంటేనా ఈపాటికి ఎన్ని షాపులు పెట్టే వాడినో" అంటూ గేటు దగ్గర ఘూర్కా కూర్చున్న కుర్చీ చూసి,

"ఆఁ! ఎల్లాగయినా—జమీందార్ల మర్యాదే వేరు. వచ్చినవాళ్లు అలసిపోయి వస్తారని వాకిట్లోనే వేశారు కుర్చీ. హమ్మయ్య!" అంటూ కూర్చొని గొడుగును ముడుస్తాడు.

"కౌన్‌రే తుమ్? మైనేపూఛా—కౌన్ తుమ్?"

"తుమ్మా! నే నెక్కడ తుమ్మానయ్యా?... ఘూర్కాగారా! నమస్కారం! ఏమండి కులాసాగా ఉన్నారా? పిల్లాజెల్లా అంతా?"

"ఉటో? ఉటో?"

"ఏమ్‌టో ఆఁ! ఇక్క డెక్కడుంటుంది. మా షాపుకి రా ఇస్తాను." అంటాడు.

ఘూర్కా సింహాద్రి అప్పన్న చొక్కా పట్టుకుంటాడు.

"క్యారే బోల్తా?"

"బోల్తా! ఏమిటయ్యా? ఇది బండా—బోల్తా కొట్టడానికి!"

"చుప్‌రే చుప్!"

"చెప్పులా! నా కున్నాయ్ ఒక్కో జత! అందులో పాతవి! నే నెక్కడిస్తాను. ఇవ్వను."

"జారే జా!"

"ఏంటయ్యా! అడుక్కోవడంలో కూడా పెద్ద దౌర్జన్యమేనా?

"ఏమిటి? పట్టుకో! పట్టుకో!" అంటూ అప్పన్న గూర్కాకు అరటిపళ్లు, స్వీట్సు ఇచ్చి కోటులోపల జేబులో ఉన్న పరుసును ఆతురతగా తీసి చూసి నెమ్మదిగా

"ఘూర్కా! ఈవేళ ప్రొద్దున్నే లేచినవేళ మంచిది కాదు. చిల్లర పయాపైసా ఒక్కటి కూడా

ందులో లేదు. మా షాపుకిరా ఒక కట్ట బీడీ లిస్తా!"

"పాగల్ హై క్యా తుమ్ ?"

"పగలు కాకపోతే చీకటి పడ్డాక రావయ్యా !"

"జారే జా !"

"ఏమిటయ్యా! నీ భాష నాకు తెలీదు. నాభాష నీకు అర్థంకాదు. ఉండు. ఇంగిలీపీసులో చెబుతా. ఛీ ! ఇంగిలీపీసు పరాయిభాష. ఉండు తమిళంలో చెబుతా! దళయ్యావుం నానుం ఒరు పెణ్. పెణ్ గాదు. ఫ్రెండ్, ఫ్రండు—అంటే స్నేహితులం. ఇప్పుడు కూడా అర్థంకాలా ? ఉండు ఇప్పుడే వస్తా. ఇది పట్టుకో ! పట్టుకో." అంటూ సింహాద్రి గేటు లోపలికి పరుగెత్తుతాడు. ఘూర్కా సింహాద్రిని వెంట తరుముతూ.

"ఠయిరో ! ఠయిరో !" అని అరుస్తాడు.

సింహాద్రిని కుక్క అరుస్తూ కలియబడ బోతుంది. సింహాద్రి వెనుక అడుగు వేస్తాడు. ఘూర్కా సింహాద్రి కోటు కాలర్ పట్టుకుంటాడు.

"విడిచిపెట్టు. ఇది మా చెల్లెలు గారిల్లు దళయ్యా ! దళయ్యా ! దళయ్యా !"

ఘూర్కా సింహాద్రిని తోసుకుంటూ గేటు బయటకు నెట్టాడు. సింహాద్రి దిగువనున్న రాయి తీసి ఘూర్కాకు గురిపెడుతూ .....

"ఉండు ! ఈసారి మా బజారుకి వస్తావుగా చాటునుంచి నీ పుచ్చ ఎగరగొట్టకపోతే నాపేరు సింహాద్రి అప్పన్నే కాదు."

"జావ్ సై" అంటూ గూర్కా తనవద్దనున్న కత్తిని బయటకు తీయబోతాడు. అప్పన్న పరిగెత్తి పారిపోతూ ఒకామెను ఢీ కొడతాడు. ఆమె తిడుతుంది. అప్పన్న లేచి గబగబా పరిగెత్తి పోతాడు.

ఈ సన్నివేశం శ్రీ వాణీ ఫిలింస్‌వారి "నాదీ ఆడజన్మే" చిత్రంలోనిది. ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, హరనాథ్, రమణారెడ్డి, పెరుమాళ్లు, అల్లు రామలింగయ్య, మాష్టర్ బాబు, సావిత్రి, జమున, ఛాయాదేవి, సురభి బాలసరస్వతి, గెస్టు ఆర్టిస్టుగా జగ్గయ్య మొదలగువారు నటిస్తున్నారు.

ఈ చిత్రంలో 4 పాటలను చిత్రీకరించాలి. రెండు పాటలను జమున హరనాథ్ లతోను, మరొకటి జమున, హరనాథ్ కొంతమంది బృందంతోను, మరొకటి ఎన్. టి. రామారావు, సావిత్రితోను చిత్రీకరిస్తారు. చిత్రం ఈ ఔట్‌డోరు షూటింగు షెడ్యూల్‌తో పూర్తి అవుతుంది.

చిత్రానికి రచన : డి. వి. నరసరాజు , పాటలు : దాశరధి, సంగీతం : సుదర్శన్, ఛాయ : ముత్తుస్వామి, కళ : శేఖర్, నృత్యం : చోప్రా, కూర్పు : గోప్ స్టూడియో : ఏ. వి. ఎం., దర్శకుడు : త్రిలోక్ చంద్. ఎం. ఏ., సంయుక్త దర్శకుడు : పి. సత్య నారాయణరావు, నిర్మాత : ఎస్. వి. రంగారావు బి. ఎస్‌సి.

రేఖాఅండ్ మురళీఆర్ట్సు

హాస్య నటుడు పద్మనాభం రేఖా అండ్ మురళీ ఆర్ట్సు బేనర్ క్రింద సాంఘిక చిత్రాన్ని నిర్మించ మన్నారు. ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు, సావిత్రి (ద్విపాత్రాభినయం), పద్మనాభం, గీతాంజలి మొదలగువారు నటిస్తారు. ఈ చిత్రానికి రచన : పీటూరి, ఛాయ : ఎం. జి. సింగ్, ఆర్టు : బి. ఎన్. కృష్ణ, కూర్పు: గోపాలరావు, నిర్మాత : పద్మనాభం, దర్శకుడు : కె. హేమాంబరధరరావు.

యస్. ఆర్. మూవీస్ 'ప్రమీలార్జునీయం'

ఎస్. ఆర్. మూవీస్‌వారు "ప్రమీలార్జునీయం" అనే పౌరాణిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్ర నిర్మాణం విజయా—వాహినీ స్టూడియోలలో జరుగుతుంది. ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు, కాంతారావు, రేలంగి, పద్మనాభం, మిక్కిలినేని, బాలకృష్ణ, శోభన్‌బాబు, బి. సరోజాదేవి, గిరిజ, ఛాయాదేవి, రాజశ్రీ, వాణిశ్రీ మొదలగువారు నటిస్తున్నారు. ఈ చిత్రానికి రచన : పింగళి నాగేంద్రరావు, సంగీతం : పెండ్యాల నాగేశ్వరరావు, కళ : గోఖలే, ఛాయ : రవికాంత్ నిగాయిజ్, నిర్మాతలు : కె. ఆదిబాబు అండ్ కె. నాగమణి, దర్శకుడు: కె. మల్లిఖార్జునరావు.

పీసస్ అండ్ అశోక్‌మూవీస్ "సుమంగళి"

పీసస్ అండ్ అశోక్ మూవీస్‌వారు తమిళంలో బాక్సాఫీసు చిత్రం "శారద" ను తెలుగులో "సుమంగళి" అను పేరుతో హైద్రాబాద్ సారథీ స్టూడియోలో నిర్మిస్తున్నారు. చిత్రనిర్మాణం పూర్తికావచ్చింది. ఈ చిత్రంలో నాగేశ్వరరావు, సావిత్రి, జగ్గయ్య, గుమ్మడి, రేలంగి, జి. వరలక్ష్మి, గిరిజ, వానంతి, నూతన నటి పద్మ మొదలగువారు నటిస్తున్నారు.

ఈ చిత్రానికి మాటలు, పాటలు : ఆచార్య ఆత్రేయ, సంగీతం : కె. వి. మహదేవన్, ఛాయ : పి. ఎల్. రాయ్, కళ : జి. వి. సుబ్బారావు, కూర్పు : టి. కృష్ణ, నిర్మాత : టి. గోవిందరాజన్, అసోసియేట్ ప్రొడ్యూసర్ : టి. వి. ఎస్. శాస్త్రి, దర్శకుడు : ఆదుర్తి సుబ్బారావు.

శ్రీవాణి ఫిలింస్ 'నాదీఆడజన్మే'

శ్రీ వాణి ఫిలింస్‌వారు "నాదీ ఆడజన్మే" అను చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి మూలకథ తమిళంలో హిట్ అయిన "నానుం ఒరు పెణ్". ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, హరనాథ్, రమణారెడ్డి, పెరుమాళ్లు, అల్లు రామలింగయ్య, మాష్టర్ బాబు, సావిత్రి, సురభి బాలసరస్వతి, ఛాయాదేవి మొదలగువారు నటిస్తున్నారు. ఈ చిత్ర నిర్మాణం పూర్తి కావచ్చింది.

ఈ చిత్రానికి మాటలు : డి. వి. నరసరాజు, పాటలు : దాశరధి, సంగీతం : సుదర్శన్ (జీవితం ఫేమ్), ఛాయ : ముత్తుస్వామి, కళ : ఎ. కె. శేఖర్, కూర్పు : గోపి, స్టూడియో : ఏ. వి. ఎం, దర్శకత్వం :



ఇద్దరు మహానటుల సంగమం. జైహింద్ సత్యంగారి కుమార్తె వివాహ సందర్భంలో తీసిన చిత్రం.

త్రిలోక్‌చంద్, ఎం. ఏ., నిర్మాత : ఎస్. వి. రంగారావు, బి. ఎస్‌సి.

సెట్టుమీద-గౌరీప్రొడక్షన్సు

"మహారాజా తొందరపడుతున్నారు ! మహారాజా ఎవరో ఒకరు అన్యాయంచేశారని మీరు మమ్మల్ని, రాజ్యాన్ని ఇలా అన్యాయంగా విడచి అడవులకు వెళ్లిపోతారా? మీ పాదాలంటి ప్రతిమాలుకుంటున్నాను. దయచేసి వెళ్లకండి మహారాజా !"

"కాదు నాయనా ! వెళ్లాలి ! లేకుంటే జరిగిన పరాభవాన్ని తలుచుకుంటూ ప్రేమించిన ప్రపంచాన్నే ద్వేషించవలసివస్తుంది. రాక్షసత్వం విజృంభిస్తుంది. ఆ దుస్థితికి పోనుకాకుండా నా జీవిత

సినిమా వార్తలు

శేషాన్ని ప్రశాంతంగా గడపనీ, విషయ వాంఛలతో వెర్రితలలు వేసిన మా హృదయాన్ని, పశ్చాత్తాపంతో భగవధ్యానంతో ప్రక్షాళనం చేసుకోనీ, మా అభిమతానికి అడ్డురాకు విజయ్."

"అన్నయ్యా !"

"ఆ ! విజయ్ ! మాకు తెలుసు. పరాక్రమవంతుడవైన నీ పాలనలో ప్రజలంతా సుఖిస్తారని, అందుకే విశాలమైన ఈ మణిపుర సామ్రాజ్యాన్ని నీ కప్పగించి వెళ్తున్నాం."

"ఆ ! వద్దు ! అన్నయ్యా ! వద్దు ! మిమ్మల్ని విడచి మేము ఒక్క క్షణంకూడా రాజ్యంలో ఉండలేము. మేము మీతోనే వస్తాం".

"కాదు విజయ్ ! మన అంతరంగిక సమస్యల కోసం రాజ్యాన్ని అరాచకం చెయ్యకూడదు. నువ్వు ఈ దేశానికి రాజువు కావాలి. ఇది మా ఆజ్ఞ తెలిసిందా !"

"కాని నాదొక మనవి. పవిత్రమైన మణిపుర సింహాసనాన్ని అధిష్ఠించే అర్హత నాకులేదు. మీకు మారుగా మీ కరవాలమే పరిపాలిస్తుంది. నేను మీ ప్రతినిధిగా ఉంటాను".

"సరే ! అలాగే కానియ్ !"

"దయచేసి నన్నుకూడా ఈ బాధ్యతలనుండి విముక్తుణ్నిచెయ్యండి మహారాజా !"

"అదేమిటి బావగారూ !"

"ఇక్కడ మాకింక ఏం ఉంది మహారాజా నన్నుకూడా మీతో రానివ్వండి. మీ పాదసేవ చేసుకుంటూ జీవితాన్ని వెళ్లబోసుకుంటాను."

"కాదు బావగారూ ! విజయుడు పరాక్రమంలో పెద్దవాడైనా అనుభవంలో చిన్నవాడే. మీరతనికి అండగా ఉండాలి. మేములేని లోటు లేకుండా చూచుకోవాలి."



'మంచి మనిషి'లో గీతాంజలి

"అయ్యయో ! అంతటి బరువు నా తలమీద పెట్టకండి మహారాజా !"

"కాదనకండి బావగారూ !"

"ప్రభువులు మరీ మొహమాట పెడుతున్నారు. నా వుద్దేశ్యం ఎలావున్నా మీ మాట శిరసావహించక తప్పదుకదా ! సరే !"

"మహారాజా !"

"విజయ్...............!"

ఈ చిత్రంలో కాంతారావు, ప్రభాకరరెడ్డి, రాజనాల, పేకేటి, రాజబాబు, రాజశ్రీ, గీతాంజలి, జయంతి, వాణిశ్రీ మొదలగువారు నటిస్తున్నారు.

ఈ చిత్రానికి రచన— వీటూరి, సంగీతం— కోదండపాణి, ఛాయ— వేణు, దర్శకత్వం— విశ్వనాథం.

—పి. ధర్మారావు. ★

అవీ - ఇవీ - అన్నీ

నల్లధనం ఎవరు పట్టుకోనాలి?

భారత ప్రభుత్వ ఆర్థికశాఖ విభాగమైన "ఎన్ ఫోర్సుమెంటు డైరెక్టరేట్" గత వారం బొంబాయిలో సినిమా తారల ఇళ్లపై దాడి జరిపి భారీ ఎత్తున "ఇండియా కరెన్సీ'ని స్వాధీన పరచు కోవటంలో గల ఔచిత్యాన్ని ప్రశ్నిస్తూ బొంబాయి నుంచి వెలువడే ఆంగ్ల వారపత్రిక 'కరెంట్' ఇటీవలి సంచికలో పెద్ద వ్యాసాన్ని ప్రకటించింది.

ఇండియా ప్రజలవద్ద ఉండే "స్వదేశీ కరెన్సీ'ని ఈ విధంగా స్వాధీనం చేసుకోటానికి ప్రభుత్వ ఆర్థిక శాఖ విభాగానికి హక్కు లేదని ఆ పత్రిక 'విలేఖరి' వ్రాస్తున్నాడు : "విదేశీ మారకద్రవ్య సంబంధమైన అవక తవకలను నివారించే వరకే ఈ శాఖకు హక్కులున్నట్లు తెలుస్తున్నది. విదేశీ మారక ద్రవ్యాన్నీ, విదేశీ మారకద్రవ్యంతో చట్ట వ్యతిరేకమైన సంబంధం కలిగిన భారతీయ కరెన్సీని మాత్రమే స్వాధీనం చేసుకోటానికి చట్టం అంగీకరిస్తుంది." అని కూడా ఆ వారపత్రిక పేర్కొన్నది.

మొదటి పేజీలో ప్రముఖంగా ప్రచురించిన వ్యాసంలో 'కరెంట్' ఇంకా ఇలా ప్రస్తావించింది :

"ఒక వేళ 'డైరెక్టరేటు' దాడి జరిపి, ఇండియన్ కరెన్సీ పెద్ద మొత్తాలను స్వాధీనం చేసికొన్నప్పటికీ, ఆ వివరాలను 'పంచనామా'లో మాత్రమే పొందు పరచటానికి ఆ శాఖకు హక్కు ఉన్నది. ఆ తరువాత, అవసరమైన చర్యలు తీసికొనేందుకు ఈ వర్తమానాన్ని 'ఇన్‌కం టాక్సు' శాఖకు పంపవచ్చును. కాని, మాకు అందిన సమాచారం ప్రకారం ఇండియన్ కరెన్సీని భారతీయుల చేతిల్లో నుంచి స్వాధీనం చేసికోకూడదు."

"కాగా, ట్రాన్సిస్టర్లను, టేప్‌రికార్డర్లను, బంగారు నాణాలు, వెండి బంగారు వస్తువులతోను, మద్యపు సీసాలతోను, ఈ 'డైరెక్టరేట్'కు సంబంధం ఏమిటి ? ఈ వస్తువులన్నీ, నిశ్చయంగా, ఈ ప్రభుత్వ శాఖ పరిధిలోకి రావు."

"కేవలం 'పబ్లిసిటీ' నిమిత్తం, డైరెక్టరేటు వారు— నల్లధనపు శిఖరాల వంటి ధనికులను వదలి, కొందరు సినిమాతారల మీదనే దాడి జరపటానికి ప్రాధాన్యత ఇచ్చారు !" అని కూడా ఈ పత్రిక మరో చోట వ్యాఖ్యానించింది.

దాదాపు 15 రోజుల నాడు బొంబాయిలో కొందరు సినిమా తారల ఇళ్లపై ప్రభుత్వ శాఖ దాడుల జరిపి దాదాపు 38 లక్షల రూపాయిలను స్వాధీనం పరచుకొన్నట్లు మాకు అందిన వార్తను పోయిన సంచికలోనే ప్రచురించాం ! ★

ఊహించని నిజాలు

51 వ పేజీ తరువాయి

దానికి అతనెంత వుత్సాహ పడుతున్నాడో తెలుస్తుంది. దానితో నేను చేసిన పొరపాటు ఏమిటో గ్రహించాను. 'సుధారాణి' పేరుతో అతన్ని పూరించి, ఆశలు కల్పించినందుకు నిజంగా ఈనాడు చాలా బాధపడుతున్నాను. యదార్థం వివరించి, అతడిని క్షమాపణ కోరుకొందామని వచ్చాను. కాని నాకా అవకాశం లేకపోయింది. . . . . "

"ఓహో! సుధారాణిగారు మీరేనన్నమాట! మిస్టర్! . . . . మీరు చేసిన పని అవతల వ్యక్తి హృదయంతో ఆటలాడు తుందన్న విషయం మీరు గుర్తించలేదు. స్త్రీల పేరుతో కలం స్నేహం చేయడం ఈ రోజుల్లో చాలామంది యువకులకు సరదా అయింది. కాని అదెలాంటి విపరీత పరిణామాలకు దారి తీస్తుందోనన్న ఆలోచన కొంచెం కూడా వుండదు. . . . . పాపం! సుధారాణి అన్న వ్యక్తికి తన హృదయంలో శాశ్వత స్థానమిచ్చాడు మా అన్నయ్య. ఆ మనిషిని చూడక పోయినా చూచినట్లే భావించి కలలు కంటున్నాడు. తన భగ్న జీవితంలో తిరిగి ఆశలు ఆశలు రేకెత్తించిన సుధారాణిని తన హృదయరాణిగా చేసుకో దలచి ఆ విషయం చెప్పేందుకే అతను రా ద లి చా డు. .... కా ని ఇ ప్పు డీ వి ష యం తెలిస్తే . . . . ? "

"నేను చేసింది తప్పని ఒప్పుకొంటున్నాను ... మిస్ —."

"మిస్. రాధాదేవి."

"రాధాదేవి గారూ! . . . . నా తప్పు మన్నించి, నన్ను క్షమించమని మీ అన్నయ్యకు చెప్పండి. జీవితంలో ఇక మీద ఎప్పుడూ ఇలాంటివి చేయనని మీకు మాట ఇస్తున్నాను..... ప్లీజ్ కన్వే దిస్ టు యువర్ బ్రదర్!"

"..............................."

"వస్తానండి . . . . నమస్తే!" అని ఆవిడ జవాబుకైనా ఎదురు చూడక, వెనుకకు మరలాడు.

"మిస్టర్! కృష్ణమోహన్!!"

పోబోతూవున్నవాడు ఆగి, మరలా ఆవిడ దగ్గరగా వచ్చాడు.

"అయామ్ ఆల్సో వెరీ సారీ! . . . . 'మధుమూర్తి' అన్న వ్యక్తిని నేనే"

"ఆ! . . . . . !!" అని ఆశ్చర్యపోయి చూడడం ఈసారి అతని వంతయింది. తదేకంగా ఆవిడ వైపు చూచాడు.

"అవునండీ! నేనూ ఏదో సరదాగా మధుమూర్తి, అన్న పేరుతో వుత్తరాలు వ్రాస్తూ వచ్చాను. ఈ రోజు ఇక్కడ నన్ను కలుసుకోబోయే వ్యక్తి సుధారాణి అన్న స్త్రీయే కాబోలునని నేను చేసిన తప్పిదానికి, ఆవిడను క్షమాపణ కోరాలని అనుకొన్నాను. ఆవిడకై ఎదురు చూచాను. కాని ... ఇలా ..... జరుగుతుందని అనుకోలేదు..... మీరూ నన్ను క్షమించాలి..... ప్లీజ్!"

(అందమైన అమ్మాయి, కోనకంటి నీరుతో, "ప్లీజ్! క్షమించండి!" అని అర్థిస్తే, కరిగి పోని అబ్బాయి వుండడు కదా!)

"అరె! చాలా విచిత్రంగా వుందే! ఇన్నాళ్లూ నేను సరదాగా చేసిన పని ఎలా పరిణమిస్తుందోనని ఆందోళన పడ్డాను......... లెటస్ థ్యాంక్ గాడ్!".

అని కాలరు సర్దుకొంటూ జవాబిచ్చాడు కృష్ణ.

'క్షమించాననలే' అన్నట్లు మవునంగా, అందమైన ఆ అమ్మాయి నీటుగా ముస్తాబయిన అబ్బాయిని ఓరచూపుతో క్రీగంట చూచింది. తానూ, ఆవిడ చూపులో చూపు కలిపి, చూస్తున్న కృష్ణమోహన్‌కు గార్డు విజిల్ వూడడం గాని, ట్రెయిన్ మెల్లిగా కదలడం గాని తెలియలేదు. 'రాధా కృష్ణులు' (రాధాదేవి, కృష్ణమోహన్‌లు) తేరుకుని, చూచేసరికి జి. టి. ఎక్స్‌ప్రెస్. ప్లాటుఫారమ్ వదిలి చాలా ముందుకు పోయింది..... ★

పంజాబీ వంటలు

14 వ పేజీ తరువాయి

సైజువి నాలుగు ఉడుకబెట్టి, చెక్కుతీసి, ఒకటి నాలుగు ముక్కలు చేసి, మసాలా వేగేటప్పుడు వేయాలి. ఎండు బఠానీలు (మటర్) కూడా, ఇదే మాదిరిగా చేసుకోవచ్చు.

ఆ లు ద ం

1. సుమారు సైజు బంగాళా దుంపలు అర కిలో
2. పావు కిలో పెద్ద ఉల్లిపాయలు.
3. వెల్లుల్లిపాయ చిన్నది ఒకటి.
4. పచ్చి మిరపకాయలు పది.
5. అల్లం చిన్న ముక్క.
6. రెండు టీస్పూనులు ధనియాలు.
7. ఒక టీస్పూను జీలకర్ర.
8. టీస్పూను మసాలాపొడి.
9. పెద్ద ఉసిరి కాయంత చింతపండు.
10. కొత్తిమీరు కొద్దిగా.
11. కొద్ది పుదీనా.

బంగాళాదుంపలు శుభ్రంగా కడిగి, నీళ్ళుపోసి ఉడుకనివ్వాలి. బాగా మెత్తబడి చితకక మునుపే, అనగా మూడొంతులు ఉడుకనిచ్చి, దంచి, చెక్కుతీసి, దుంపలనాపళంగానే ఒక పళ్లెంలో ఉంచాలి. కలాయి బాగా కాగిన తరువాత, మామూలుగా మనం ఇళ్ళలో వాడుకునే, సుమారు సైజు నూనె గిన్నెడు నూనెవేసి, చెక్కుతీసి ఉంచిన బంగాళా దుంపలు కొన్నివేసి, సన్నటి సెగమీద ఎర్రగా వేయించాలి. అన్నీ ఒక స్టీలు గిన్నెలో ఉంచాలి.

పైన చెప్పిన దినుసులన్నీ, తగినంత ఉప్పు, పసుపువేసి, మెత్తగా రుబ్బి— చోలా మసాల మాదిరి గానే, కమ్మటి వాసన వచ్చేవరకూ, వేయించి; ఇప్పుడు ఇందాక వేయించి ఉంచుకున్న బంగాళా దుంపలు ఇందులోవేసి, అవి చిమడకుండా, నెమ్మదిగా కలపాలి.

చింతపండు పిప్పితీసి, పులుసు వేయాలి. పది నిమిషాలు సన్నటి సెగమీద ఉంచి, గరం మసాలా పొడి వేసి, కలిపి దించాలి. ఇది కూడా పూరీల్లోకి చేసుకునే సాగులా పల్చగా చేయాలి. అంటే మనం చింతపండు పులుసు వేసే దానిని బట్టి పల్చన వస్తుంది.

కావలసినవారు 'తేజ్‌పత్తా' (ఫూల్‌పత్తి మసాల) రెండు మూడు ఆకులు మసాల వేగేటప్పుడు వేయవచ్చును.

ఖటలేసబ్జి (పనసకాయకూర)

ఈ కూర పూర్తిగా తయారయినాక, రుచికి 'మటన్' కూరలా ఉంటుంది. పనసకాయ అర కిలో తీసుకుని (మాకిక్కడ అన్నీ తూచి ఇస్తారు గదా), ఉప్పు, పసుపు, నూనెరాసి, చెక్కుతీసి, పనస కాయను పెద్ద ఉసిరికాయంత ముక్కలుగా తరిగి ఉంచుకోవాలి. పనసకాయ గింజలు— తరుగుతుంటే అడ్డం వచ్చిన వాటి చెక్కు తీసివేయాలి. గింజల లోనే, పనస కాయను వండాలి.

ఆలుదం యొక్క మసాల కొలతలే దీనికి పనికి వస్తాయి. వెల్లుల్లిఘాటు ఇష్టములేని వారు మానవచ్చును. మసాల అంతా చిటికెడు, ఉప్పు పసుపు వేసి, మెత్తగా రుబ్బి ఉంచుకోవాలి.

తరిగి ఉంచుకున్న పనసకాయ ముక్కలను బంగాళా దుంపలు (ఆలుదంవి) వేయించి నట్టుగా, ఎర్రగా వేయించి, (ఇరువది నిమిషాలు వేయించవచ్చును) దించి, ఒక స్టీలు గిన్నెలో ఉంచాలి.

పనస ముక్కలు వేయించగానే, అందులో మిగిలిన నూనెలో మరి కాస్త నూనె వేసి, రుబ్బి ఉంచిన మసాల ముద్దను వేసి, బాగా వేగి సువాసన వస్తున్న సమయంలో, వేయించుకున్న పనస ముక్కలను వేసి, పది నిమిషాలు కలుపుతూ ఉండాలి. ఆ తరువాత పావుశేరు గ్లాసుతో రెండుగ్లాసుల నీళ్లు పోసి, తగినంత ఉప్పు, పసుపువేసి, బాగా ఉడుకనివ్వాలి. ముక్కలు చితక కూడదు. లేతకాయ అయితే త్వరగా ఉడుకుతుంది. బాగా ఉడికిన తరువాత, చింతపండు పులుపు కొద్దిగా వేయాలి. ఇది కూడా, 'ఆలుదం' మాదిరి గరిటజారు పల్చగానే ఉంటుంది. కూర చాలా రుచిగా ఉంటుంది.

అయితే పంజాబీవాళ్ళు, ఉత్తర హిందూస్తానీ వాళ్ళు చింతపండు బదులు 'ఆంచూరు' పొడిగాని, 'అనార్‌దానా' గాని వాడుతారు. ఒక వేళ పులుపు వేయకపోతే, చింతపండు పచ్చడి విడిగా చేస్తారు. ఈ కూర అన్నంలోకి కూడా చాలా బాగుంటుంది.

కె. సుశీలాశర్మ

భోలానాధుని కాశీ

9 వ పేజీ తరువాయి

అధిపతులు. తమ ప్రాచీన సంప్రదాయాంలో ఆయనకు నమ్మకం ఉన్నదట. ప్రతి ఏడాదీ జూలై నెలలో 'లోర్కాఛాట్' అనే రోజున నగరంలో ఉన్న డాన్సుచేసే అమ్మాయిలు, ఈ ఆశ్రమానికి వెళ్లి, పాటలుపాడి, ఆశీస్సులు పొందివస్తారట. శ్మశాన వాటికలనుంచి, శిష్యులవద్దనుంచి ఈయన ఆహారం తెప్పించుకుని తింటూ ఉంటారు. త్రిశూలమూ, అఖండ అగ్నివున్న ఆశ్రమంలోని చిన్న గదిలోనే ఈయన నివసిస్తుంటారు. సాదాగా ఉంటూ, చిన్న ధోవతిని ధరిస్తారు. ఏ ప్రశ్న అడిగినా 'రామ్ రామ్' అంటూ ఉంటారు.

ఎలాంటి హంగామా లేకుండా ఉంటారు వీళ్ళు, చాలావరకు నాలుగు గోడల మధ్యనే జీవితాన్ని గడుపుతుంటారు.

ఆంధ్రపత్రిక విలేఖరి. ★

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 &7 Thambuchetty Street Madras-1. Phone: 22244 & 23713. Chief Editor S. Sambhu Prasad.



ఇరవై సంవత్సరముల కుమారి పీట్రా క్రూసే (పశ్చిమ జర్మనీ)

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

